ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 100 పేజీలు : 10+4 వెల : 6.50


లైంగిక వేధింపుల కేసులో దోషిగా ట్రంప్

మణిపూర్‌లో మెరుగు పడుతున్న పరిస్థితి

5లో

## కాంగ్రెస్‌కే కన్నడిగుల మొగ్గు?



### ఎగ్జిట్‌పోల్ సర్వేల్లో హస్తానికే మెజార్టీ స్థానాలు



**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీకి ఒకేవిడతగా బుధవారం పోలింగ్ ముగిసన తర్వాత ఏపార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయన్న సర్వేలు మిన్నంటాయి. అత్యధిక శాతం సర్వేల్లో కాంగ్రెస్ పార్టీకే మెజార్టీ కనిపిస్తోంది. జెడిఎస్ మూడోస్థానంలో నిలిస్తే బిజెపి ≫2

| సర్వే సంస్థ పేరు | బిజెపి | కాంగ్రెస్ | జెడిఎస్ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | 83:95 | 100:112 | 21:29 |
| న్యూస్ నేషన్: సిజిఎస్ | 114 | 86 | 21 |
| రిపబ్లిక్ టివి, పిమార్క్యూ | 85:100 | 94:108 | 24:32 |
| సువర్ణ న్యూస్ జన్‌కీబాత్ | 94:117 | 91:106 | 14:24 |
| టివి9, భారత్ వర్ష్ పోల్‌స్ట్రాట్ | 88:98 | 99:109 | 21:26 |
| జీన్యూస్, మాట్రిజ్ | 79:94 | 103:118 | 25:33 |
| టైమ్స్‌నౌ | 78:92 | 106:120 | 20:26 |
| పీపుల్స్ పల్స్ | 70:90 | 107:119 | 23:29 |
| టివి9 కన్నడ సిఓటర్స్ | 83:94 | 100:112 | 21:29 |

## పోలింగ్ ప్రశాంతం

### విజయపుర జిల్లాలో పోలింగ్ వాహనంపై దాడి

### ఇవిఎంలు, వివిపాట్‌లు ధ్వంసం

### 23 మందిపై కేసులు నమోదు

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీఎన్నికలకు బుధవారం జరిగిన పోలింగ్ చెదురు మదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. బిజెపి, కాంగ్రెస్, జనతా దళ్ సెక్యరల్, ఆమ్ ఆద్మీపార్టీలు తమతమ మేనిఫెస్టోలతో వరాలుకురిపించినా ఎగ్జిట్ పోల్ సర్వేల్లో మాత్రం అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకే ఓటర్లుమొగ్గచూపించినట్లు తెలుస్తోంది సాయంత్రం ఐదు గంటల సమయానికి 65.69 శాతం పోలింగ్ నమోదయింది. అదే 2018లో జరిగిన పోలింగ్‌లో 72.36శాతం సగటున పోలింగ్ నమోదయింది. మొత్తం 3632 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేసారు. మొత్తం 5,31,33,054 మంది ఓటర్లుఉంటే 58,545 పోలింగ్‌స్టేషన్లలో ≫2



బుధవారం హైదరాబాద్‌లో ఓ పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

## మొదలైన ఎంసెట్..

### అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష

### 91.5 శాతం హాజరు

### 12 నుంచి 14 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ఆతెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023 పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి. బుధవారం అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షను కొనసాగించారు. నేడు(గురువారం) కూడా పరీక్ష కొనసాగనుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో 1,15,292 మందిదరఖాస్తు చేసుకున్నారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షను నిర్వహించారు. ఉదయం సెషన్‌లో 91.33శాతం మంది విద్యార్థులు హాజరు కాగా.. మధ్యాహ్నం సెషన్‌లో 92.26 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో 95 పరీక్షా కేంద్రాల్లో.. ఆంధ్రప్రదేశ్‌లో 18 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. పరీక్షను ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు ≫2

## 88.53%

## టెన్త్‌లో బాలికలే టాప్

### బాలురు 84.68%.. మొత్తం 86.6% ఉత్తీర్ణత

### జూన్ 14 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

### ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు

### ఫలితాలు విడుదల చేసిన మంత్రి సబిత




బుధవారం హైదరాబాద్‌లో టెన్త్ ఫలితాలు విడుదల చేస్తున్న విద్యా మంత్రి సబిత

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 86.60 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లోనూ బాలికలే టాప్‌లో నిలిచారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్‌సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ ఫలితాలను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎస్‌సీఈఆర్‌టీలో బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు నిర్వహించిన ఎస్ఎస్‌సీ పరీక్షలకు 4,84,370 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2621 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 30వేల మంది ఇన్విజిలేటర్లు పరీక్షల విధుల్లో పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని 18 కేంద్రాల్లో 25వేల మందితో నిర్వహించినట్టు తెలిపారు. పరీక్షల ప్రారంభంలో రెండు సంఘటనలు జరిగినప్పటికీ విద్యార్థులు ఏకాగ్రత కోల్పోకుండా పరీక్షలను పూర్తి చేశారని తెలిపారు. కరోనా నేపథ్యంలో రాష్ట్రంలో నిర్వహించిన టెన్త్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. రాష్ట్రంలో 86.60 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. బాలికలు 88.53 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 84.68 శాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు. రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థులకు ≫2

13 ప్రైవేటు స్కూళ్లలో జీరో ఉత్తీర్ణత 2లో



బుధవారం హైదరాబాద్ జలసౌధలో జరిగిన సమావేశానికి హాజరైన అధికారులు

## ఇక కేంద్రం వంతు!

### తెలంగాణ, ఎపి నీటి వాటా సమస్య కేంద్రానికి నివేదిస్తామన్న కెఆర్ఎంబి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే10:** కృష్ణా జలాలలో రెండు రాష్ట్రాలకు నీటి వాటా తేల్చే అంశాన్ని కేంద్ర జలశక్తి శాఖకు నివేదించాలని నదీ యాజమాన్య బోర్డు నిర్ణయించింది. జల విద్యుత్ ఉత్పత్తి, రూల్ కర్వ్,వరద సమయంలో నీటి లెక్కలకు సంబంధించి జలాశయాల నిర్వహణ కమిటీని మరోమారు సమావేశ పర్చాలని నిర్ణయించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 17వ సమావేశం బుధవారంనాడు హైదరాబాద్ జలసౌధలో జరిగింది. చైర్మన్ శివనందన్ కుమార్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఈఎన్సీ మురళీధర్, ఏపీ జలవ నరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశి భూషణ్ కుమార్, ఈఎన్సీ నారాయణరెడ్డి ఇతర సభ్యులు,ఇంజనీర్లు పాల్గొన్నారు. బోర్డుకు సంబంధించిన బడ్జెట్,ఉద్యోగులు,సిబ్బందికి భత్యాలు,ఆడిటింగ్ సంబంధిత అంశాలపై సమావేశంలో చర్చించారు. తాగునీటి వినియోగాన్ని 20శాతంగానే పరిగణనలోకి తీసుకోవాలన్న తెలంగాణ వాదనపై సాంకేతికంగా అధ్యయనం చేయాలని బోర్డు నిర్ణయించింది. ఆర్డీఎస్ ఆధునీకరణపై సిడబ్ల్యూపీఆర్ఎస్ ద్వారా అధ్యయనాన్ని 3 నెలలలోపు పూర్తి చేసి,వచ్చే సీజన్‌లో మరమ్మత్తులు చేయాలని నిర్ణయించారు. అత్యవసర మరమ్మతులు ఏవైనా ఉంటే గుర్తించి తక్షణమే చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాలకు వాటా అంశంపై భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత ≫2

## 'ఉగ్ర' అడ్డాగా హైదరాబాద్!

### అరెస్టయిన వారికి షెల్టర్ ఇచ్చింది ఒవైసియే!

### కెసిఆర్‌కు దమ్ముంటే ఒఆర్ఆర్ లీజుపై సిబిఐ విచారణ జరిపించాలి:

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్



**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరం ఉగ్రవాదులకు షెల్టర్ జోన్‌గా మారిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బాంబులపైనే హైదరాబాద్ ప్రజలు నివసిస్తున్నారని, ఎప్పుడు ఏం జరుగుతందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఎంఐఎం పార్టీ ఉగ్రవాదలుకు ఆశ్రయం ఇస్తుందన్నారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యాదర్శి ఎస్.ప్రకాష్‌రెడ్డి, అధికార ప్రతినిధులు ఎన్‌వి సుభాష్, సిహెచ్ విఠల్, పోరెడ్డి కిశోర్‌రెడ్డి, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి కృష్ణ ప్రసాద్‌లతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. మంగళవారం అరెస్టు అయిన హిజ్బు ఉత్ తహరీర్ సంస్థ ఉగ్రవాదులు దొరికారని, ఈ సంస్థ ఐసిఎస్ కన్నా ప్రమాదకరంగా మారిందన్నారు. రసాయన, జీవ ఆయుధాలతో దాడులు చేస్తూ భయోత్పాతం సృష్టిస్తున్న సంస్థ అన్నారు. ఒంటరిగానే ఎవరిపైనే దాడులు చేసి కలకసం సృష్టిస్తున్న సంస్థ ఇది. ఇలాంటి ప్రమాదకరమైన సంస్థకు హైదరాబాద్ షెల్టర్ జోన్‌గా మారడం ఆందోళన కలిగిస్తుందన్నారు. తాము అనేక సందర్భాలలో పాతబస్తీలో రోహింగ్యాలకు షెల్టర్ జోన్‌గా మారిందని, మేం అనేక సందర్భాల్లో చెబుతూనే ఉన్నామన్నారు. అది ఈ రోజు నిజమైందన్నారు.

2016 జూలైలో ఐసిఎస్ ఉగ్రవాదులను అరెస్టు చేసిన సమయంలో ఓవైసి మాట్లాడుతూ వాళ్లకు బెయిల్ ఇప్పిస్తా, వాళ్ల తరుపున న్యాయ పోరాటం చేస్తానని అధికారికంగా ప్రకటించారన్నారు. ఆ రోజు బెయిల్ ఇప్పిస్తానన్న వ్యక్తే ఈ రోజు మెడికల్ కళాశాలలో ఉద్యోగమించి పెంచి పోషిస్తున్నాడన్నారు. జిహెచ్ఎంసిఎన్నికల సమయంలో తాను రోహింగ్యాలపై సర్జికల్ స్ట్రయిక్ చేస్తామంటే చాలా మంది మొరిగారన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి, ఓట్లు పొందడానికి జిమ్మిక్కు చేస్తున్నారే తప్ప అలాంటిదేమి లేదని ట్విట్టర్ టిల్లు, ఓవైసి సోదరులు ఆనాడు మాట్లాడారు. ఐసిస్ ఉగ్రవాదులకు బెయిల్ ఇప్పిస్తానన్న ఓవైసి ఎట్లాండి వాడో ఆలోచించాలన్నారు. గతంలో ఐబి అధికారి అంకిత్ శర్మను 52 సార్లు పొడిచిన ఉగ్రవాదికి హైదరాబాద్‌లో షెల్టర్ ఇచ్చారన్నారు. పిఎస్ఐకి షెల్టర్ జోన్ ఎంఐఎం పార్టీ అన్నారు. రాజకీయాల కోసం ఎంఐఎం పార్టీ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుంటే ఓట్ల కోసం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎంకు మద్దతు ఇస్తున్నాయన్నారు. ఇప్పటికే పాకిస్తాన్, బంగ్లాదేశ్‌కు చెందిన పౌరులు వీసా గడువు ముగిసినా హైదరాబాద్‌లోనే మకాం వేసి ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే అనుమానం ఉందన్నారు. నాడు డిప్యూటీ సిఎంగా, నేడు హోంమంత్రిగా ఉన్న వ్యక్తే రోహింగ్యాల కార్యక్రమాల వెళ్లారన్నారు. వాళ్లకు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఇపిస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో దాదాపు 500 మందికిపైగా రిటైర్డ్ అయిన వాళ్లకు సలహాదారులుగా నియమించి వెయ్యికోట్ల ప్రజల సొమ్మును పంచిపెడుతున్నారన్నారు. ఇక్కడి ఉద్యోగాలను తీసుకుపోయి మహారాష్ట్రకు అప్పగిస్తున్నాడని, ఇక్కడి పైసలు తీసుకెళ్లి పంజాబ్ రైతులకు ఇస్తున్నాడన్నారు. ఇక పంచాయతీ సెక్రటరీల సమ్మెకు తాము పూర్తిగా మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. వాళ్లది న్యాయబద్ధమైన డిమాండ్ అన్నారు. ప్రభుత్వం బెదిరించినా అదరకుండా ఉద్యమం చేస్తున్న వాళ్లకు హాట్సాఫ్ అన్నారు. మీకు ఏ ఆపదొచ్చినా బిజెపిగా అండగా ఉంటుందన్నారు.జూనియర్ పంచయతీ ≫2

## మరో ఉగ్రవాది అరెస్టు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ఇస్లామిక్ స్టేట్స్ ఉగ్రవాద సంస్థ తరహాలో భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడేందుకు కుట్రలు పన్నిన హిజ్బ్ ఉత్ తహ రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన సలాం అలియాస్ సల్మాన్ (27) అనే మరో ఉగ్రవాదిని మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిస్టు వింగ్ (ఎటిఎస్), తెలంగాణ కౌ ంటర్ ఇంటెలిజెన్స్ సెల్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. దీంతో హైదరాబాద్‌లో రెండు రోజుల వ్యవధిలో ఆరుగురు ఉగ్రవాదులు పట్టుబడ్డారు. మంగళవారం నా డు ఇదే హెచ్‌యుటి సంస్థకు చెందిన ఐదుగురు ఉగ్రవాదులు అరెస్టవడం తెలిసిందే. ఇందులో నగరంలోని ఓ బడా రాజకీయ నేతకు చెందిన వైద్య కళాశాలలో హెచ్ఓడి గా వున్న మహమ్మద్ సలీంతో పాటు దక్షిణ మండల పరిధిలో డెంటిస్ట్‌గా వున్న షేక్ జునైద్, మరో బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్న అబ్దుల్ రహమాన్, రోజువారి కూలీలుగా వున్న మహమ్మద్ అబ్బాస్, హమీద్‌లు వుండడం విదితమే. వీరి వద్ద నుంచి ఎయిర్ పిస్టళ్లతో పాటు పిల్లెట్లు, జిహాది సాహిత్యం, మరికొంత పేలుడు సామాగ్రి జప్తు చేయగా, అనంతరం వీరిని మధ్యప్రదేశ్ పోలీసులు విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా మంగళవారం నాడు తప్పించుకున్న సల్మాన్‌ను బుధవారం నాడు శివార్లలోని జవహర్‌నగర్‌లో పట్టుకున్నారు. ఇతని వద్ద కూడా జీహాది సాహిత్యంతో పాటు మరికొన్ని వస్తువులను జప్తు చేశారు. ఇతడిని కూడా వెటనే భోపాల్‌కు తరలించారు. కాగా పోలీసులు అరెస్టు చేసిన సల్మాన్ ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వాడుగా తేలింది. కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు కుటుంబంతో వలసవచ్చిన ఇతను జ వహర్‌నగర్‌లో వుండసాగాడు. మరోవైపు పోలీసులు అరెస్టు చేసిన తన భర్త సల్మాన్ అమాయకుడని అతని భార్య మీడియాతో వాపోయింది. తన భర్తకు ఎలాంటి ఉగ్ర వాద సంస్థతో సంబంధాలు లేవని ఆమె వెల్లడించింది.

## సెప్టెంబరు 17న కాంగ్రెస్ మేనిఫెస్టో

### ఉపాధి అవకాశాలు పెంచుతాం: రేవంత్



**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ సభ విజయవంతం అయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగాలను ఖాళీ చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి అసెంబ్లీకి ఒక ఐటిఐ కాలేజీ, ప్రతి పార్లమెంటుకు ఒక పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఉపాధి అవకాశాలను పెంచుతామన్నారు. ప్రతి జిల్లాకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో సిపిఎస్‌లను అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఓబిసి, మహిళలు, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు డిక్లరేషన్ ఉంటుందన్నారు. సెప్టెంబరు 17వ తేదిన కాంగ్రెస్ మ్యానిఫెస్టోను విడుదల చేస్తామని, అధికారంలోకి రాగానే సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ఓబిసి జనగణన నిర్వహిస్తామన్నారు. రాజకీయ స్వార్థం కోసమే సమగ్ర సర్వేను కెసిఆర్ బయటపెట్టలేదన్నారు. సమగ్ర సర్వేను కెసిఆర్ ఎన్నికల కోసం ఉపయోగించుకున్నారన్నారు. కెసిఆర్ బిజెపి కోసం కర్నాటక ఎన్నికలలో పనిచేసారన్నారు. జెడిఎస్ కోసం కర్నాటకలో ఎంఐఎంను కెసిఆర్ నియంత్రన చేశారని, అక్కడ అసదుద్దిన్ ఓవైసి ఎందుకు ప్రచారం చేయలేదని ప్రశ్నించారు. కర్నాటకలో హంగ్ వస్తే బిజెపికి జెడిఎస్ మద్దతు ఇచ్చే విధంగా కెసిఆర్ వ్యూహ రచణ చేశారని, ఎంఐఎం ఓట్లు చీలిస్తే జెడిఎస్‌కు నష్టం జరుగుతుందని కెసిఆర్ భావించారన్నారు. కర్నాటక ఎన్నికలలో కెసిఆర్ వ్యూహాత్మక మౌనం పాటించారన్నారు. జెడిఎస్ కోసం డబ్బులు ఖర్చు చేశారన్నారు. కాంగ్రెస్ ఇచ్చే హామీలనిన సాధ్యమవుతాయన్నారు. బడ్జెట్ అమలులో కెసిఆర్ ప్రాధాన్యత వేరు, కాంగ్రెస్ ప్రాధాన్యత వేరు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమానికి ప్రాధన్యత ఇస్తుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ≫2

## ఆగని 'పంచాయతి' సమ్మె

### ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చినా పట్టించుకోని వైనం

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శులసమ్మె యధావిధిగా బుధవారం సైతం కొనసాగింది. మంగళవారం సాయంత్రం వరకు విధుల్లో చేరాలని ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది, సాయంత్రం 5గంటలలోపు డ్యూటీలో చేరకుంటే వారిని విధుల నుంచి తొలగిస్తామంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ ఆదేశాలను, అల్టిమేటాన్ని వారు పట్టించుకోలేదు. యధావిధంగా సమ్మెను కొనసాగిస్తూనే ఉన్నారు. తమ డిమాండ్‌లను పరిష్కరించే వరకు తగ్గేది లేదంటూ సమ్మెలోనే ఉన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేయడం నిబంధనలను ఉల్లంఘించడమే అంటే కాదు సబబమే అంటున్నారు. చట్టవిరుద్ధంగా ఏప్రిల్ 28, 2023 నుంచి సమ్మెకు వెళ్లారని, నిబంధనలను అతిక్రమించి సమ్మెకు దిగడం వల్ల జెపిఎస్‌లు తమ ఉద్యోగాలలో కొనసాగే హక్కును కోల్పోయారంటూ ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. మంగళవారం సాయంత్రం 5గంటలలోపు విధుల్లో చేరాలంటూ ఆదేశాలు జారీ చేసిప్పటికీ కార్యదర్శులు మాత్రం ససేమిరాఅంటున్నారు. పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని కార్యదర్శులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తాము ఎంతో కష్టపడి పనిచేసినప్పటికీ ప్రభుత్వం తమను గుర్తించడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. క్రమబద్ధీకరణకు సంబందించి 13 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపిస్తున్నారు. మరోవైపు మరొక సంవత్సరం తరువాతే క్రమబద్ధీకరణ అంటూ ≫2



కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న సిఎం బొమ్మై, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జోషి, మాజీ సిఎంలు యెడ్యూరప్ప, షెట్టర్, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు, శివకుమార్

# పోలింగ్ ప్రశాంతం

≫ వారంతా ఓటు హక్కువినియోగించుకున్నారు. చివరకు బరిలో 2615 మంది అభ్యర్థులునిలిచారు. ఓటర్లలో 2,67,28,053 మందిపురుషులు, 2,64,00,074 మంది మహిళలున్నారు. 4927 మంది ఇతరులున్నారు.పోటీచేస్తున్న అభ్యర్థుల్లో 2430 మంది పురుషులు, 184 మంది మహిళలు ఉన్నారు. మరొకరు హిజ్రాకూడా పోటీలో నిలిచారు. మొత్తం 11,71,558 మంది యువ ఓటర్లు ఉంటే 5,71,281 మంది దివ్యాంగులున్నారు. 12,15,920 మంది 80ఏళ్లకుపైబడిన వారు కూడా ఉన్నారు. కెపిసిసి చీఫ్ డికె శివకుమార్, కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర మంత్రులు ప్రహ్లాద్‌జోషి,మాజీ సిఎం బిఎస్ యెడియూరప్ప, డివ ఇసదానంద గౌడ, కాంగ్రెస్ వైపునుంచి మాజీ సిఎం సిద్ధరామయ్య, జగదీష్ షెట్టార్, ఐటి రంగ నిపుణులు ఎన్ఆర్ నారాయణమూర్తి, ఆయన భార్య సుధామూర్తిలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా పోలింగ్‌కు సంబంధించి అనేకచోట్ల అర్ధరాత్రివేళల్లో బిజెపి కార్యకర్తలు ఓటర్లకు డబ్బులు పంచుతుండగా విడియోచిత్రీకరించి మరీ అరెస్టుచేసారు. గంగావతి, బళ్లారి రూరల్ నియోజకవర్గాల్లో అధికార విపక్షాలమధ్య తీవ్ర వాగ్యుద్ధానికి దారితీసి ఉద్రిక్తతలకు తావిచ్చిఇంది. చిట్టాపూర్‌నియోజకవర్గంలో ఒక మహిళ ఓటును బోగస్ ఓటరు ప్రత్యర్థికి ఓటుచేసాడన్న ఫిర్యాదులపై విచారణజరిపి పోలింగ్ అధికారిని మార్చివేసారు. ప్రధాని మోడీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని, కర్ణాటక ఓటర్లకు సందేశం ఇస్తూ విడియో విడుదలచేసారని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులుచేసింది. కాగా పోలింగ్ మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 50శాతానికి చేరింది. రామనగర నియోజకవర్గంలోనే 63.36శాతం పోలింగ్ అత్యధికంగా నమోదయింది. బెంగళూరు నగరంలో మాత్రం 40.28శాతంగా ఉందని ఎన్నికల అధికారులు చెప్పారు. కొన్ని చోట్ల మధ్యాహ్నం మూడు గంటలు దాటేసరికి 52.03శాతం పోలింగ్‌నమోదయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

**ఎన్నికల అధికారిపై దాడి 23 మంది అరెస్టు**

ఇదిలా ఉంటే విజయపుర జిల్లాలోని మాసాబినాలా గ్రామంలో ఎన్నికల విధులకు వెళుతున్న వాహనాన్ని అడ్డగించి దౌర్జన్యానికి దిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈవిఎంలను తీసుకువెళుతున్న వాహనాన్ని అడ్డగించి పోలింగ్ అధికారిపై చేయిచేసుకున్నారని బ్యాలట్ యూనిట్లను ధ్వంసంచేసారని పోలీసులకు ఫిర్యాదుచేయడంతో హుటాహుటిన వెళ్లిన పోలీస్ బృందాలు 23 మందిని అరెస్టుచేసారు. ఈమేరకు నివేదికను ఎన్నికల కమిషన్‌కుకూడా పంపించారు. గ్రామస్తులు ఇవిఎంలు తీసుకువెళుతున్న సెక్షన్ ఆఫీసర్ వాహనాన్ని అడ్డగించి రెండు బ్యాలట్ యూనిట్లను ధ్వంసంచేసారని, మరో మూడు వివిపాట్‌లు కూడా ఉన్నాయని ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే పద్మనాభనగర్ నియోజకవర్గంలో కొందరు యువకులు కర్రలు, రాడ్లతో వారి రాజకీయ ప్రత్యర్థులపై దాడికి దిగారు. పాపయ్య గార్డెన్‌లోని పోలింగ్‌బూత్‌లో ప్రత్యర్థులపై దాడిచేసారు. యువకులు వీరంగంచేయడంతో ఓటువేసేందుకు క్యూలో నిలుచున్న కొందరు మహిళలు కూడా గాయపడ్డారు. బళ్లారి జిల్లాలోని సంజీవరాయనకోటే వద్ద కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు తీవ్రస్థాయి ఘర్షణకు దిగితే పోలీసులు చెల్లాచెదురుచేసారు.

# ఎపిలో ఇంటి అద్దె అలవెన్స్ పెంపు

**విజయవాడ, మే10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం జగన్ మంచి కబురు తెలిపారు.సుదీర్ఘకాలం నుంచి వారు డిమాండ్ చేస్తున్నట్లు్లగానే జిల్లా హెడ్ క్వార్టర్‌లో పనిచేసే ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సు (హెచ్ఆర్ఏ)ను పెంచారు.ఆ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లు పార్వతీపురం, పాడేరు, అమలాపురం, బాపట్ల, రాజమండ్రి, భీమవరం, నరసరావుపేట, పుట్టపర్తి, రాయచోటిల్లో ఉద్యోగులకు కుడా పెంచిన హెచ్ఆర్ఏ వర్తింపచేయనున్నారు. పెంచి హెచ్ఆర్ఏ ఇకపై 16శాతం ఉంటుంది. ఇప్పటి వరకు 12శాతం మాత్రమే హెచ్ఆర్ఏ ఇస్తున్నారు.గత కొంత కాలం నుంచి ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతున్నారు.అయితే ఈనెల 1 నుంచి డిమాండ్లన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని మంత్రి వర్గ ఉపసంఘం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2020 జనవరి నుంచి ఇవ్వాల్సిన డీఏను 2.73శాతం మంజూరు చేసింది.ఇందుకు సంబంధించిన జీవోను జారీ చేసింది.ఇదే రీతిలో పలు సమస్యలను పరిష్కరిస్త వస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరిస్తున్న విషయంలో కొన్ని ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తుంటే, మరి కొన్ని ఉద్యోగ సంఘాలు దశల వారిగా ఆందోళన చేస్తున్నాయి.తమ సమస్యలన్నింటిని పరిష్కరిస్తూ, ఉత్తర్వులు జారీ అయినప్పుడే ఆందోళన విరమిస్తాయని ప్రకటించాయి.

# కాంగ్రెస్‌కే కన్నడిగుల మొగ్గు?

≫ రెండోస్థానంలో నిలిచింది. ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువ ఉన్నట్లు ఈ పోలింగ్ సరళి స్పష్టంచేస్తోంది. 40 రోజులుగా కొనసాగిన హోరా హోరీప్రచారంలో రెండు జాతీయ పార్టీలు ఓ ప్రాంతీయ పార్టీ అగ్రనేతలు సుడిగాలిపర్యటనలు రోడ్‌షోలునిర్వహించారు. మొత్తం 224 నియోజకవర్గాల్లో 2615 మంది అభ్యర్థులు బరిలోనిలిచారు. వివిధ సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్ సర్వేలో కాంగ్రెస్‌పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి. అధికారంలోకి రావాలంటే మ్యాజిక్‌ఫిగర్ ఏపార్టీకయినా 113 స్థానాలు అవసరం అవుతాయి. వివిధ సంస్థలునిర్వహించిన సర్వేలు అన్నింటిలోనూ కూడా కాంగ్రెస్ పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి.

# 13 ప్రైవేటు స్కూళ్లలో జీరో ఉత్తీర్ణత

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** 10వ తరగతి వార్షిక పరీక్షల్లో జీరో ఫలితాలతోపాటు.. 100శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఉన్నాయి.రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో జీరో ఫలితాలతోపాటు.. 100శాతం ఫలితాలు కూడా వచ్చాయి. అయితే జీరో ఉత్తీర్ణత పాఠశాలలు ఇటు ప్రభుత్వంతోపాటు.. అటు ప్రైవేటులోనూ ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జీరో ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు మొత్తం 25 ఉన్నాయి. వాటిలో 13 ప్రైవేటు పాఠశాలలు ఉండగా.. 3ఎయిడెడ్ స్కూల్స్.. 13ప్రైవేటు పాఠశాలలు ఉండగా.. 9 జిల్లా పరిషత్ స్కూల్స్ ఉన్నాయి. ఇక 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు రాష్ట్రంలో 2793 ఉన్నాయి. వాటిలో ఎయిడెడ్ స్కూల్స్ 16, ఆశ్రమ పాఠశాలలు 38, బీసీ గురుకులాల్లో 89, కేజీబీవీల్లో 91, మోడల్ స్కూల్స్‌లో 38, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 21, మైనారిటీ గురుకులాల్లో 55, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 73, గిరిజన గురుకులాల్లో 24, ప్రైవేటు స్కూల్స్‌లో 1410, ప్రభుత్వ పాఠశాలలు 23, జిల్లా పరిషత్ పాఠశాలలు 915 ఉన్నాయి.

**మీడియంల వారీగా ఉత్తీర్ణత:** మీడియం వారిగా చూస్తే తెలుగు– 72.58 శాతం, ఇంగ్లీష్ – 90.50 శాతం, ఉర్దూ – 73.45 శాతం, ఇతర మీడియాల వారు 94.39 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.
**సబ్జెక్టుల వారీగా:** సబ్జెక్టుల వారీగా చూస్తే ఫస్ట్‌లాంగ్వేజ్ –98.17 శాతం, సెకండ్‌లాంగ్వేజ్ –99.70 శాతం, థర్డ్‌లాంగ్వేజ్ – 98.45 శాతం, గణితం – 91.65 శాతం, జనరల్ సైన్స్– 93.91 శాతం, సోషల్ స్టడీస్ – 98.83 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# బాలికలే టాప్

≫ ఏప్రిల్ 3 నుంచి 13 వరకు వార్షిక పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 11,458 పాఠశాలల నుంచి 5,04,398 మంది దరఖాస్తు చేసుకున్నారని.. వారిలో 4,91,862 మంది హాజరయ్యారని మంత్రి తెలిపారు. పరీక్షలకు హాజరైన వారిలో రెగ్యులర్ విద్యార్థులు 4,84,370 మంది ఉండగా.. వారిలో 4,19,460 మంది పాసయ్యారని చెప్పారు. రెగ్యులర్ విద్యార్థుల్లో బాలికలు 88.53 శాతం మంది.. బాలురు 84.68 శాతం మంది పాసైనట్లు తెలిపారు.

ప్రైవేటు విద్యార్థులు 7492 మంది హాజరు కాగా వారిలో 3335 మంది ఉత్తీర్ణత సాధించారని.. వీరిలో బాలికలు 47.73 శాతం కాగా.. బాలురు 43.06 శాతం ఉన్నారని చెప్పారు. జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

ఫెయిలైన విద్యార్థులు రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 2793 స్కూల్స్ 100 శాతం ఉత్తీర్ణత సాధించారని.. 25 స్కూల్స్‌లో జీరో పాస్ పర్సంటేజ్ వచ్చినట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలవగా.. సిద్ధిపేట జిల్లా రెండో స్థానంలో ఉంది. వికారాబాద్ చివరి స్థానంలో ఉందన్నారు.

**ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలు కలచి వేస్తున్నాయి: మంత్రి సబిత**

ఇంటర్‌లో ఫెయిలైన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వార్తలను చూస్తుంటే మనసు కలచి వేస్తోందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి గద్గద స్వరంతో చెప్పారు. తొందరపడి అటువంటి నిర్ణయం తీసుకోవద్దని పిల్లలకు సూచించారు. భవిష్యత్ చాలా ఉందని.. ఇటువంటి నిర్ణయాలు తీసుకునే ముందు మిమ్మల్ని కని, పెంచి, ఇంత పెద్దచేసిన మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించుకోవాలని మంత్రి సూచించారు. టెన్త్‌లో ఫెయిలైన విద్యార్థులను గుర్తించి వెంటనే వారిని అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయాలని ప్రభుత్వ, జడ్‌పీ పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకుతోడుగా ఉండి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీపరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా వారిని తయారు చేయాలని మంత్రి సబిత సూచించారు. ప్రభుత్వ, జడ్‌పీ పాఠశాలల్లోని విద్యార్థులు కూడా గురుకుల స్థాయికి తీసుకుని వెళ్లేలా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని మంత్రి సబిత సూచించారు.

# ఇక కేంద్రం వంతు!

≫ తొమ్మిదేళ్లుగా ఉన్న 66:34 నిష్పత్తిని కొనసాగించాలని ఏపీ కోరింది. ఆ నిష్పత్తికి ప్రాతిపదిక ఉందని వాదించింది. ట్రిబ్యునల్ తప్ప కేటాయింపులు మార్చే అధికారం ఎవరికీ లేదని పేర్కొంది. తమకు ఈ నిష్పత్తి ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని తెలంగాణ ప్రతివాదన చేసింది. తాత్కాలిక కేటాయింపును గత ఏడాది కూడా తాము వ్యతిరేకించినట్లు తెలిపింది. కల్వకుర్తి,నెట్టెంపాడు,ఎస్ఎల్‌బీసీ కలిపితే 105 టిఎంసీలు వస్తుందని... మొత్తంగా తమకు 811 టిఎంసీల్లో సగం వాటా కావాల్సిందేనని తెలిపింది. అయితే ఎప్పటికప్పుడు అవసరాల ఆధారంగా త్రిసభ్య కమిటీ ద్వారా నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేస్తూ వాటా తేల్చే అంశాన్ని కేంద్రల జలశక్తిశాఖకు నివేదించాలని బోర్డు నిర్ణయించింది. సుంకిశాల ఇన్‌టేక్ వెల్‌కు తమ కేటాయింపుల్లో నుంచే నీటిని తీసుకుంటామని,దీనిపై ఏపీ అభ్యంతరాలు తగవని తెలంగాణ పేర్కొంది. అందుకు సంబంధించిన డిపిఆర్, తదితరాలు ఇవ్వాలని కెఆర్ఎంబీ సూచించింది. కల్వకుర్తి ఎత్తిపోతలకు అదనంగా కేటాయించిన 15 టిఎంసీలపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. బోర్డు గతంలో ఇచ్చిన తప్పుడు నివేదిక కారణంగానే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారని వివరించింది. అభ్యంతరాలను కేంద్ర జలశక్తి శాఖ దృష్టికి తీసుకెళ్లాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు... ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది.

జల విద్యుత్ ఉత్పత్తి,పోలవరం నుంచి గోదావరి జలాల మళ్లింపుతో ఎగువన ఇవ్వాల్సిన 45టిఎంసీల కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాలు భిన్నమైన వాదనలు వినిపించాయి. విభజన చట్టం ప్రకారం బోర్డును తరలించాల్సి ఉందని, విశాఖలో ఉచితంగా కార్యాలయం వసతి కోసం ఓ ప్రభుత్వ భవనాన్ని గుర్తించినట్లు ఏపీ అధికారులు తెలిపారు.

బోర్డు తరఫున వచ్చి పరిశీలిస్తే త్వరలోనే తరలింపు సాధ్యమవుతుందన్నారు. ఇదిలా ఉండగా, కృష్ణా జలాలలో నీటి కేటాయింపులు 66:34 శాతం వాటాకు ఒప్పుకునేది లేదని తెలంగాణ నీటిపారుదల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ మరోసారి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు ఉండాలని, కేంద్ర విభజన చట్టం ప్రకారం నడుచుకోవాలని కేంద్ర జల్‌శక్తి శాఖ చెబోతుందని, కచ్చితంగా ప్రత్యేక ట్రిబ్యునల్ ఉండాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# సెప్టెంబరు 17న కాంగ్రెస్ మేనిఫెస్టో

≫ అవినీతిపై దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఫర్ ఇంటర్నేషనల్ పాలసీ తీసుకుని వస్తామన్నారు. ప్రభుత్వ కాలం ఉన్నది ఆరు నెలలు, సోమేష్‌కుమార్‌ను కెసిఆర్ మూడు సంవత్సరాలు ఎలా నియమిస్తారనిన ప్రశ్నించారు. సలహాదారుకు కేబినెట్ హోదా ఇవ్వడానికి అవకాశం లేదన్నారు. 15శాతం మించి కేబినెట్ హోదా ఇవ్వడానికి అవకాశం లేదన్నారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:10/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 138682
2nd Prize Rs.7000/- 94839
3rd Prize Rs.3500/-
02124 06627 23604 46382 52556
58590 68373 83189 88684 93902
4th Prize Rs.200/-
1347 1527 2142 3057 3745 3819 5017
5307 7302 9097
5th Prize Rs.100/-
0248 0848 3028 4689 5136 6241 6467
8547 8914 9994
6th Prize Rs.50/-
0010 1621 3797 4751 5914 7784 8891
0199 1637 3857 4826 5952 7790 9019
0251 1698 3880 4914 6011 7795 9100
0315 1782 3956 5031 6099 7802 9287
0359 1804 3991 5078 6379 7961 9355
0635 1810 4085 5103 6447 8027 9584
0805 2156 4086 5179 6454 8091 9611
0946 2158 4110 5189 6529 8213 9727
1106 2270 4288 5191 6531 8242 9866
1248 2466 4435 5250 6708 8249 9937
1336 2529 4581 5551 6791 8352
1349 2670 4582 5567 6843 8357
1400 2989 4636 5572 7145 8553
1429 3212 4665 5716 7239 8671
1511 3242 4704 5813 7377 8872

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 494268
2nd Prize Rs.7000/- 12537
3rd Prize Rs.3500/-
06959 17196 27433 36844 40135
40611 64806 75189 83654 95954
4th Prize Rs.200/-
0658 1503 1692 2580 2793 3669 4392
5472 5787 8741
5th Prize Rs.100/-
0999 1306 2449 3836 4344 5385 6339
6791 6977 7519
6th Prize Rs.50/-
0087 1795 3472 4730 6246 7744 9360
0432 1824 3502 5026 6418 7916 9394
0464 1961 3574 5039 6616 8214 9419
0492 2064 3695 5145 6626 8409 9435
0531 2117 3839 5149 6720 8435 9527
0655 2250 3854 5168 6980 8522 9562
0797 2453 4028 5255 7152 8659 9699
0889 2639 4282 5398 7239 8797 9874
1077 2689 4284 5446 7250 8923 9890
1285 2811 4312 5718 7256 9014 9914
1392 2838 4436 5726 7335 9018
1510 2888 4446 5881 7349 9045
1534 2890 4559 5951 7547 9295
1594 3183 4692 5964 7631 9324
1712 3413 4716 6159 7691 9353

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:10/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 685326
2nd Prize Rs.7000/- 23788
3rd Prize Rs.3500/-
10340 17260 20125 26550 46136
55988 56269 56409 75719 97236
4th Prize Rs.200/-
1575 1651 4184 5076 6264 6648 7920
8954 9432 9893
5th Prize Rs.100/-
0072 0629 0828 0830 1329 1376 1664
1809 2445 6767
6th Prize Rs.50/-
0080 1752 3989 4850 6321 7775 8905
0260 1821 4047 4971 6463 7843 8914
0298 2069 4050 5019 6526 7846 8981
0458 2076 4213 5278 6675 7887 9051
0501 2270 4224 5319 6827 8015 9384
0513 2518 4227 5334 6887 8017 9587
0536 2553 4252 5383 6978 8142 9836
0696 2662 4360 5781 6993 8185 9849
0819 2733 4438 5784 7323 8271 9944
0893 3048 4497 5928 7324 8309 9963
0971 3094 4501 5976 7366 8315
1140 3162 4554 6071 7451 8485
1701 3255 4577 6082 7524 8568
1728 3542 4713 6135 7597 8593
1739 3889 4784 6315 7673 8881

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 353295
2nd Prize Rs.7000/- 17232
3rd Prize Rs.3500/-
01057 01723 13039 42385 44084
49561 56817 56859 61008 76609
4th Prize Rs.200/-
0978 1224 1609 2389 3086 3314 5580
5763 6795 9220
5th Prize Rs.100/-
1758 3160 3822 5245 5524 5546 6478
7205 7568 9159
6th Prize Rs.50/-
0064 2234 3389 4575 5866 7375 8918
0181 2307 3418 4613 5984 7540 9125
0696 2343 3457 4641 6143 7576 9217
0704 2430 3531 4784 6377 8242 9278
0781 2488 3634 4791 6555 8293 9475
0921 2711 3953 4871 6577 8402 9529
1236 2755 4027 4873 6796 8421 9669
1482 2807 4110 4975 6868 8482 9760
1570 2996 4176 5113 6982 8494 9773
1619 3017 4191 5161 7061 8547 9972
1725 3136 4200 5251 7197 8563
1776 3138 4281 5350 7226 8662
1818 3158 4320 5593 7286 8689
1839 3237 4508 5603 7314 8771
1875 3250 4562 5731 7368 8837

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:10/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 589174
2nd Prize Rs.7000/- 86415
3rd Prize Rs.3500/-
06270 12816 36604 39924 55620
59326 74423 78383 82884 92719
4th Prize Rs.200/-
0014 1789 3055 3507 3610 5306 5857
6069 7855 8704
5th Prize Rs.100/-
1162 2360 2821 3442 3718 3939 6856
7024 7715 7993
6th Prize Rs.50/-
0108 1598 2515 4370 5684 7169 8549
0162 1611 2552 4593 5753 7349 8709
0473 1704 2696 4598 5881 7560 8749
0519 1713 2882 4618 5965 7719 8840
0553 1770 2892 4850 6103 7814 9164
0569 1916 3032 4955 6117 8105 9489
0582 1936 3079 5057 6135 8119 9504
0628 1957 3138 5096 6143 8187 9684
0765 1980 3412 5239 6202 8276 9804
0898 2156 3558 5274 6278 8312 9992
1072 2194 3642 5297 6342 8314
1201 2309 3886 5449 6893 8317
1224 2341 4070 5502 7099 8344
1289 2395 4175 5573 7116 8356
1534 2407 4242 5645 7144 8390

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 864649
2nd Prize Rs.7000/- 49771
3rd Prize Rs.3500/-
05593 27653 30528 32691 35492
46273 60277 60318 61151 91404
4th Prize Rs.200/-
0333 1678 2335 5670 6016 6509 7969
8856 9287 9930
5th Prize Rs.100/-
0713 2887 4847 5434 5604 5972 6267
6295 7286 9604
6th Prize Rs.50/-
0001 2209 3520 4771 6093 7853 9013
0095 2407 3521 4867 6106 7860 9101
0136 2470 3668 4886 6374 8178 9235
0823 2534 3687 4995 6483 8432 9392
0993 2683 3691 4998 6522 8454 9447
1209 2891 3783 5013 6613 8478 9495
1213 2964 3966 5124 7081 8496 9514
1355 2975 4150 5206 7098 8634 9596
1393 3040 4184 5284 7196 8649 9694
1460 3043 4478 5369 7222 8655 9816
1629 3097 4518 5464 7318 8662
1641 3155 4523 5502 7457 8770
1776 3169 4538 5582 7475 8965
1972 3425 4610 5854 7553 8970
2083 3432 4662 5983 7804 9012

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:10/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 166148
2nd Prize Rs.7000/- 99311
3rd Prize Rs.3500/-
08566 12157 39190 55005 60958
70740 76957 79273 91445 96512
4th Prize Rs.200/-
0150 1832 2749 3890 4570 6023 6579
7389 7542 9352
5th Prize Rs.100/-
0704 1541 2184 4192 5142 5290 5615
8440 8780 9983
6th Prize Rs.50/-
0162 1667 2490 4402 5502 6847 9008
0207 1669 2761 4445 5799 6969 9115
0363 1674 2811 4461 5810 7049 9136
0488 1770 2920 4500 5856 7095 9204
0565 1906 2993 4507 5862 7300 9246
0833 1919 3356 4551 6012 7490 9296
0840 1936 3401 4599 6053 7769 9331
0906 1951 3821 4888 6265 7808 9456
0917 2023 3837 4903 6285 8031 9745
1084 2024 3992 5100 6375 8120 9777
1140 2107 4011 5182 6384 8377
1170 2229 4049 5282 6457 8379
1339 2248 4135 5356 6559 8416
1409 2355 4205 5378 6619 8737
1493 2382 4309 5488 6828 8738

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 499838
2nd Prize Rs.7000/- 51103
3rd Prize Rs.3500/-
08829 11335 22841 32549 54146
64024 64045 73746 82097 89280
4th Prize Rs.200/-
1809 1889 2075 3697 4743 5839 6434
6621 7077 7210
5th Prize Rs.100/-
0045 1067 1888 2744 5066 5109 5616
6042 8993 9353
6th Prize Rs.50/-
0017 1317 3236 5037 7081 7695 9020
0121 1605 3351 5266 7344 7699 9038
0214 1685 3425 5369 7352 7744 9098
0227 2073 3449 5739 7374 7950 9204
0259 2236 3565 5752 7376 8083 9267
0661 2284 3749 5831 7398 8157 9269
0663 2445 3758 5876 7436 8198 9324
0743 2460 3787 6032 7440 8318 9725
0770 2671 3831 6301 7535 8376 9760
0797 2698 3949 6312 7543 8541 9777
1101 2731 3968 6576 7580 8585
1187 2753 4264 6642 7605 8828
1204 2811 4521 6728 7612 8963
1206 3216 4663 7048 7630 8999
1217 3220 4770 7073 7646 9011

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:10/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 165838
2nd Prize Rs.7000/- 62524
3rd Prize Rs.3500/-
03394 09022 11691 15258 18405
19029 45913 61535 87303 97085
4th Prize Rs.200/-
3422 5470 6563 7144 8402 8578 8742
9303 9436 9760
5th Prize Rs.100/-
1799 3024 3721 4911 5651 6215 8123
8305 8429 9922
6th Prize Rs.50/-
0214 2010 3358 4981 6534 7873 9406
0224 2025 3410 5012 6623 7919 9423
0523 2105 3432 5171 6697 7979 9473
0564 2264 3534 5301 6700 8238 9573
0791 2305 3802 5348 6871 8277 9641
0991 2357 4062 5387 6999 8290 9851
1181 2401 4071 5468 7095 8359 9868
1207 2410 4263 5613 7183 8503 9932
1264 2466 4293 5848 7408 8712 9941
1480 2545 4363 5995 7429 8733 9950
1533 2706 4367 6113 7435 8793
1565 2833 4594 6250 7481 8841
1627 2878 4851 6389 7638 9203
1769 2887 4872 6407 7649 9223
1879 3072 4953 6514 7709 9224

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 246619
2nd Prize Rs.7000/- 65406
3rd Prize Rs.3500/-
13227 24318 24345 25312 50474
73652 75246 80789 84192 97460
4th Prize Rs.200/-
0183 1296 3061 5758 5986 6775 6887
7409 8572 9159
5th Prize Rs.100/-
0034 0111 0823 1003 1036 4189 4733
6857 7012 7275
6th Prize Rs.50/-
0018 1743 3150 4246 5597 6839 9398
0187 1950 3202 4417 5732 7018 9428
0273 1959 3239 4436 5757 7249 9458
0303 1995 3330 4486 5788 7483 9529
0689 2082 3364 4541 5838 7765 9552
0713 2231 3408 4564 5848 8000 9601
0732 2410 3443 4662 5949 8111 9646
0756 2476 3572 4705 6093 8115 9681
1002 2480 3725 4732 6095 8121 9735
1050 2656 3739 4750 6199 8199 9942
1181 2757 3774 4786 6440 8474
1594 2787 3848 4868 6441 8557
1664 2803 4062 4887 6574 8562
1700 2955 4108 5233 6683 8570
1737 3058 4156 5423 6826 9294

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:10/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 514238
2nd Prize Rs.7000/- 47632
3rd Prize Rs.3500/-
14745 25619 36473 36930 58132
69226 71373 82134 82605 93547
4th Prize Rs.200/-
0343 1721 1828 1961 2612 2667 5475
5951 6515 9068
5th Prize Rs.100/-
0217 0332 1100 1660 2755 2775 5076
7108 8298 8954
6th Prize Rs.50/-
0004 1612 3715 4632 6041 7304 9166
0145 1987 3818 4683 6205 7465 9307
0233 2172 3829 4826 6238 7773 9332
0297 2178 3831 4972 6301 7811 9432
0509 2510 3869 4973 6328 7815 9499
0548 2512 4100 4998 6364 7825 9563
0662 2525 4173 5145 6403 7922 9628
0696 2736 4204 5395 6416 7969 9761
0749 2749 4261 5555 6448 8016 9828
1226 2930 4289 5679 6828 8024 9852
1255 2976 4353 5824 6962 8308
1352 3061 4436 5890 7019 8415
1371 3184 4459 5922 7180 8806
1512 3214 4505 6007 7206 8821
1550 3692 4580 6027 7253 8864

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 681460
2nd Prize Rs.7000/- 46106
3rd Prize Rs.3500/-
13748 24324 35119 46419 46662
57549 68641 79306 81291 92231
4th Prize Rs.200/-
1217 1989 2074 4163 4407 5993 6948
9512 9835 9855
5th Prize Rs.100/-
0628 1996 3034 3599 4305 5878 7074
8926 8940 9832
6th Prize Rs.50/-
0029 1461 2570 4702 6166 7761 9080
0089 1535 2591 4764 6787 7764 9184
0091 1647 2648 4796 6806 7903 9187
0235 1697 2743 4925 6867 7946 9327
0313 1824 2809 4940 6898 8089 9546
0435 1836 2841 5248 7030 8093 9599
0479 1899 3357 5341 7075 8167 9859
0750 2043 3594 5415 7196 8235 9870
0856 2069 3657 5552 7270 8463 9996
0896 2185 3943 5686 7336 8621 9997
0954 2207 4171 5755 7377 8645
1213 2219 4427 5842 7401 8897
1248 2509 4458 5914 7643 8935
1391 2512 4646 5964 7738 9024
1395 2528 4686 6124 7741 9036

## వారం - వర్జ్యం

**11-5-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
షష్ఠి మ.12-58; ఉత్తరాషాఢ సా.04-15
వర్జ్యం రా.07-58 ల 09-27
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** రుణాలు లభిస్తాయి. సంతాన సమస్యలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కన్య:** ధన లాభం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**కుంభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. సమస్యలు పరిష్కారం.

**మీనం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

– పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మొదలైన ఎంసెట్..

≫ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన పరీక్షలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఒక కేంద్రంలో పరిశీలించారు. ఎంసెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరును తీసుకున్నారు. కొన్ని చోట్ల నిమిషం ఆలస్యంతో విద్యార్థులు రావడంతో అధికారులు వారిని పరీక్షకు అనుమతించక పోవడంతో.. ఏడ్చుకుంటూ వెనుతిరిగారు. అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షను నేడు కూడా కొనసాగించనున్నట్లు ఎంసెట్–2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12 నుంచి 14 వరకు ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించనున్నారు. విద్యార్థులు ఆలస్యం కాకుండా త్వరగా పరీక్ష కేంద్రాలకు వచ్చేలా చూసుకోవాలన్నారు.

# ‘పంచాయతి’ సమ్మె

≫ ప్రకటిస్తుంది. తెలంగాణ నూతన పంచాయతీరాజ్ చట్టం గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీ కార్యదర్శులు నియమించింది. 2019 సఏప్రిల్ 12న 9355 మందిని నియమించారు. మొదట 3సంవత్సరాల ప్రొబేషనరీ పిరియడ్‌గా టైమ్ విధించారు. ఆ తరువాత మరోక యేడాది పెంచుతున్నట్లు, ఆ తరువాత క్రమబద్దీకరణ చేస్తామని సిఎం అసెంబ్లీలో ప్రకటించారు. ఈ యేడాది ఆ సమయం కూడా పూర్తికావడంతో తమను క్రమబద్దీకరణ చేయాలని సమ్మెకు దిగారు. అయితే తమను క్రమబద్దీకరణ చేసే వరకు విధుల్లోకి చేరేది లేదని స్పష్టం చేస్తూ సమ్మెను కొనసాగిస్తున్నారు.

# ‘ఉగ్ర’ అడ్డాగా హైదరాబాద్!

≫ కార్యదర్శులంతా కష్టపడి పరీక్ష రాసి ఉద్యోగం తెచ్చుకున్నారన్నారు. న్యాయబద్దమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. కరీంగనర్ పోలీసు కమిషనర్ సమ్మె చేస్తుంటే పోలీసులు బెదిరిస్తున్నారన్నారు. టెంట్ వేయనీయకుండా అరెస్టు చేస్తాం, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని, సిపి సంగతి చూస్తామన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు చేసి పోరాటాలను మరవద్దన్నారు.

ఓఆర్ఆర్ 30 సంవత్సరాల లీజుపై అవినీతి లేదు, సిబిఐ విచారణకు సిద్దమన్న సుధీర్‌రెడ్డి వాఖ్యలపై మాట్లాడారు. దమ్ముంటే సిబిఐ విచారణ జరపాలని ప్రభుత్వానిక ఇలేఖ రాయాలన్నారు. చిత్తశుద్ధి ఉంటే నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దని, ఈ సారి ఫెయిల్ అయితే వచ్చేసారి ఎందుకు పాస్ కాకూడదనే పట్టుదలతో ముందుకు పోవాలని సూచించారు.

# వివేకా హత్య కేసు... గంగిరెడ్డి బెయిల్ రద్దును సుప్రీం కోర్టులో సవాల్ చేసిన సునీతా రెడ్డి

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆయన తనయ డాక్టర్ సునీతా రెడ్డి మరోసారి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఏ1గా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు షరతులను ఆమె సుప్రీంకోర్టులో బుధవారం సవాల్ చేశారు. గంగిరెడ్డి గతంలో బెయిల్‌ను దుర్వినియోగం చేశాడని, సాక్షులను బెదిరించాడని ఆమె తెలిపారు. ఈ క్రమంలో గంగిరెడ్డి బెయిలును రద్దు చేసిన హైకోర్టు ఇదేసమయంలో కొన్ని షరతులు విధించడాన్ని ఆమె తప్పుపట్టారు. గంగిరెడ్డి బెయిల్ రద్దు కావడంతో అతను సిబిఐ కోర్టులో లొంగిపోవడంతో న్యాయ స్థానం చంచల్‌గూడ జైలుకు తరలించడం తెలిసిందే. అయితే బెయిల్ రద్దు సందర్భంగా షరతులను వెంటనే రద్దు చేయాలని సునీతా రెడ్డి సుప్రీం కోర్టును కోరారు.

# జూన్ 14 నుంచి 22 వరకు టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

### 26 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం
### ఉదయం 9.30 గంటల నుంచి 12.45 వరకు పరీక్షలు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బుధవారం ప్రకటించిన ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 86.60 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ ఏడాది నుంచి టెన్త్ విద్యార్థులకు 11 పేపర్లను కాకుండా 6 పేపర్లతో పరీక్షలను నిర్వహించారు. ఇకపై ప్రతి ఏడాది 6 పేపర్లతో పరీక్షలను నిర్వహించనున్నారు. అలాగే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను కూడా 6 పేపర్లతో నిర్వహించనున్నారు. జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల సంచాలకులు బుధవారం ప్రకటించారు. పరీక్ష ఫీజును విద్యార్థులు స్కూల్స్‌లో ఈ నెల 26 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 12.45 వరకు నిర్వహిస్తారు.

**అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్**

**జూన్ 14(బుధవారం), .... ఫస్ట్ లాంగ్వేజ్**
**జూన్ 15(గురువారం) .... సెకండ్ లాంగ్వేజ్**
**జూన్ 16(శుక్రవారం) .... థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్)**
**జూన్ 17(శనివారం) .... గణితం**
**జూన్ 19(సోమవారం)....జనరల్ సైన్స్(భౌతిక శాస్త్రం, బయాలజీ)**
**జూన్ 20(మంగళవారం) .... సోషల్ స్టడీస్**
**జూన్ 21(బుధవారం) .... ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1**
**జూన్22(గురువారం) .... ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2**

# తెలంగాణ రైతుల శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 10 ప్రభాతవార్త:** తెలంగాణ రైతుల శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 2021-22 పంట కాలానికి సంబంధించి 15లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ రైస్‌ను తెలంగాణ రైతుల నుంచి సేకరించేలా అనుమతులు మంజూరు చేయాలని గత నెలలో కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి పీయూష్‌గోయల్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. ఈ లేఖపై కేంద్ర మంత్రి స్పందిస్తూ 2021-22 రబీ/2022-23 ఖరీఫ్ పంటకాలానికి సంబంధించి మొత్తం 13.73లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ రైస్ సేకరణకు, లక్ష్యానికి తగ్గినట్లుగా మిగిలిన బియ్యాన్ని రా రైస్ రూపంలో నిర్దేశించిన గడువులోపు ఎఫ్‌సిఐకి అందజేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రైతులను దృష్టిలో ఉంచుకుని 2021-22 రబీ పంటకాలానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐకి బియ్యాన్ని అందించడానికి ఉన్న గడువును ఇప్పటికే పలుమార్లు పెంచినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బియ్యాన్ని పూర్తిస్థాయి లో ఎఫ్‌సిఐకు అందించని కారణంగా చివరగా మరో అవకాశం ఇవ్వమని తన విజ్ఞప్తి మేరకు మే 31వ తేది వరకు గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. కనీస మద్దతు ధరను చెల్లించి తెలంగాణ నుంచి కేంద్ర ప్రభుత్వం అత్యధిక మొత్తంలో బియ్యాన్ని సేకరిస్తుందన్నారు. పెరుగు తున్న సేకరణకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవాలని పదేపదే తెలియజేస్తున్నప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతూ వస్తున్నదన్నారు. కనీసం ఇకనైనా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, సమయానికి ధాన్యాన్ని సేకరించి, పెరుగుతున్న సేకరణకు అనుగుణంగా మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచుకుని, రీ సైకిల్డ్ బియ్యం సరఫరాను అరికట్టి ఒప్పందం మేరకు ఎఫ్‌సిఐకి సకాలంలో బియ్యాన్ని అందించడంలో ఒక నిర్దిష్ట ప్రణాళికలను రూపొందించుకుని రైతులశ్రేయస్సుకు కృషి చేయాలని కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

నిట్ నెం.06/2023-24/ABD/DB/NIT/113, తేది: 10.05.2023. 02.06.2023న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబంధించి హైదరాబాద్, నాంపల్లి, పబ్లిక్ గార్డెన్స్ వద్ద సెర్మినియల్ పెరేడ్ మరియు వేడుకల ఏర్పాట్లు మరియు వాటర్ ప్రూఫ్ సభావేదిక షైప్ పెండాల్, సీటింగ్, స్టేజిలు మరియు ఇతర ఏర్పాట్లు ECV: రూ.19,75,883/- అదే వేడుక సందర్భానికి హైదరాబాద్ నాంపల్లి, గన్‌పార్క్ వద్ద సెక్యూరిటీ గ్రిల్‌తో బ్యారికేడింగ్ మరియు ఇతర భద్రతా ఏర్పాట్లు ECV: రూ.7,27,395/-, డౌన్‌లోడ్ చివరి తేది: 20.05.2023 మ.02.00 గం., బిడ్ తెరుచు తేది: 20.05.2023 మ.2.30 గం. నుండి. ఇ-మెయిల్: ee.abd@yahoo.com, ఫోన్ నెం.040-29700814/సెల్ నెం.9440618113. తదుపరి వివరాలు: https://www.tender.telangana.gov.in/ వద్ద.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) తరపున అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్

DIPR.No.1496-PP/CL/Advt/1/2023-24, తేది: 10.05.2023



**తెలంగాణ ప్రభుత్వం**
**అటవీ శాఖ**

"ప్రతిపాదన కొరకు అభ్యర్థన (RFP)"
RC No.: 05/2023/D4/RFP,
తేది: 09.05.2023

"PPP పద్ధతిపై వివిధ ఎకో-టూరిజం ప్రాజెక్టులు/ సౌకర్యాలు యొక్క అభివృద్ధికి కన్సల్టెంట్ ఎంపిక కొరకు ప్రతిపాదనకు" అభ్యర్థన (RFP). బిడ్ ముగింపు తేది: 16.05.2023 మ.3.00గం. వరకు. తదుపరి వివరాలు http://forests.telangana.gov.in వద్ద.

సం/-. డైరెక్టర్, జూ పార్క్‌లు (FAC), తెలంగాణ, హైదరాబాద్ కం మెంబర్ సెక్రటరీ, ZAPAT.

DIPR.No.326-DP/CL/Advt/1/2023-24
తేది: 10.05.2023


# విత్ హెల్డ్‌లో హరీష్ ఫలితాలు

### కోర్టు తీర్పు నేపథ్యంలో ఫలితాలను ప్రకటించాలని మంత్రికి ఎన్ఎస్‌యుఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** 10వ తరగతి పరీక్షల్లో హన్మకొండ జిల్లాలో హిందీ ప్రశ్నాపత్రం బయటకు వెళ్లిన ఘటనలో బాధిత విద్యార్థి హరీష్ ఫలితాలను అధికారులు ప్రకటించ లేదు. ఫలితాలను ప్రకటించకుండా విత్‌హోల్డ్‌లో పెట్టారు. అయితే కోర్టు విద్యార్థికి పరీక్షలు రాయడానికి అనుమతి ఇవ్వాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో అతడిని పరీక్షలకు అను మతి ఇచ్చి..ఇప్పుడు ఫలితాలను ఇవ్వకుండా విత్ హోల్డ్‌లో పెట్టడం సరైంది కాదని.. వెంటనే హరీష్ ఫలితాలను ప్రకటించాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి హరీష్ టెన్త్ ఫలితాలను ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే కోర్టు పరీక్షలకు అనుమతి ఇవ్వాలని తీర్పు ఇవ్వ డంతో..పరీక్షలకు అనుమతి ఇచ్చామని.. అయితే ఫలి తాలను ఇవ్వాలని తీర్పులో లేదని మంత్రి చెప్పారని వెంకట్ చెప్పారు. హరీష్ ఫలితాలను ప్రకటించాలని నేడు(గురువారం) హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయనున్నట్టు చెప్పారు. 10వ తరగతి పరీక్షలు ప్రారంభం అయిన రెండో రోజు ఏప్రిల్4న హిందీ పరీక్ష జరుగుతున్న సందర్భంలో హన్మకొండలోని ప్రభుత్వ పాఠశాలలో హరీష్ పరీక్ష రాస్తుండగా.. ఒక వ్యక్తి తనను బెదిరించి ప్రశ్నాపత్రం లాక్కొని ఫోటో తీసుకొని వెళ్లాడని.. అనంతరం అతను ప్రశ్నాపత్రాన్ని సోషల్ మీడియాలో పెట్టి పేపర్ ఔట్‌కు కారణమయ్యాడని హరీష్‌ను పాఠశాల విద్యా శాఖ అధికారులు 5 సంవత్సరాలు డిబార్ చేశారు. అయితే జరిగిన ఘటనలో తనకు సంబంధం లేదని కాబట్టి తనను పరీక్షలకు అనుమతించాలని కోర్టుకు వెళ్లడంతో కోర్టు హరీష్‌ను పరీక్షలకు అనుమ తించాలని తీర్పుఇచ్చింది. ఈ నేపథ్యంలో అతన్ని పరీక్షలకు అనుమతించారు. కానీ పరీక్షలు నిర్వహిం చిన అనంతరం ఫలితాలుఇవ్వకుండా హిందీ పరీక్షలో మాల్‌ప్రాక్టిస్ కేసునమోదు చేసిన నేపథ్యంలో ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టినట్టు అధికారులు చెబు తున్నారు.జనరల్‌గా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదైతే వారి ఫలితాలను ప్రకటించకుండా విత్‌హెల్డ్‌లో పెడతారని అధికారులు చెబుతున్నారు.

# 2024-25 నుంచి ఎస్ఎస్‌సిలో ఆన్‌లైన్ మూల్యాంకనం

### పరిశీలిస్తున్న పాఠశాల విద్య శాఖ: అంతకుముందే 2023-24 నుంచి టెన్త్ విద్యార్థులకు ఆన్సర్ బుక్‌లెట్‌కు చర్యలు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం లో పాఠశాల విద్యలోని 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించే వార్షిక పరీక్షల జవాబు పత్రాలను ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి అమలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే విద్యార్థుల జవాబు పత్రాలను ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేయాలంటే విద్యార్థుల జవాబు పత్రాలు బుక్‌లెక్ రూపంలో ఉండాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం టెన్త్ విద్యార్థులకు ఇచ్చే ఆన్సర్‌షీట్ బుక్‌లెట్ రూపంలో లేదు. కాబట్టి వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరం నుంచి టెన్త్ విద్యార్థులకు ఇచ్చే ఆన్సర్ షీట్‌ను బుక్‌లెట్ రూపంలో ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలను పాఠశాల విద్య శాఖ, ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు పంపించినట్టు సమాచారం. అయితే 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన ఆన్సర్‌షీట్‌ల ముద్రణ ప్రభుత్వ ముద్రణాలయంలో జరుగుతున్నం దున దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే ఇప్ప టికే ఓయూ పరిధిలో జవాబు పత్రాల మూ ల్యాంకనం, పాలిటెక్నిక్ విద్యార్థులు జవాబుపత్రాల మూల్యాంకనం ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. వచ్చే ఏడాది నుంచి ఇంటర్మీడియట్‌లోనూ అమలు చేయనున్నారు.

ఈ నేపథ్యంలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి పాఠశాల విద్యకు సంబంధించి టెన్త్ విద్యార్థులకు సంబంధించిన జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ఆన్‌లైన్‌లో జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

రాష్ట్రంలో ప్రతి ఏడాది ఎస్ఎస్‌సీ పరీక్షలకు 4.50 లక్షల నుంచి 5 లక్షల మంది వరకు పరీక్షలకు హాజరు కానున్నారు. వారందరివీ కలిపితే సుమారు 30 లక్షల వరకు జవాబుపత్రాలు ఉండే అవకాశం ఉంటుంది.

# నాలాల ప్రమాదాల నివారణకు జిహెచ్‌ఎంసి పటిష్టమైన భద్రతా చర్యలు

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** నగరంలో నాలాలు అన్యాక్రాంతం కాకుండా, నాలాలో ఎలాంటి ప్రమా దాలు జరగకుండా జిహెచ్‌ఎంసి నాలా భద్రతకు చర్యలు చేపట్టింది. గత సంవత్సరం లాగానే ఈ వర్షాకాలంలో కూడా నాలా భద్రత ఆడిట్‌ను చేపట్టేం దకు జిహెచ్‌ఎంసి పటిష్టమైన చర్యలు చేపట్టింది. రానున్న వర్షాకాలంలోన ప్రమాదాలు జరగకుండా, లోతట్టు ప్రాంతాల ప్రజలను ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు సర్కిల్ వారీగా నాలాల స్ట్రెచ్‌ను నిర్ధారించి ఒక్కొక్క స్ట్రెచ్‌కు ఏఈఈగానీ, డిప్యూటీ ఈఈలకు బాధ్యులను చేయాలని కమిషనర్ సూచించారు. ఈ నేపథ్యంలో అట్టి ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్‌లు, ఈఈలు ఒక్కొక్క స్ట్రెచ్‌కు ఒక ఇంజనీరింగ్ అధికారిని నియమిస్తూ, ఇఇలు, ఒక్కొక్క స్ట్రెచ్‌కు ఒక ఇంజనీరింగ్ అధికారిని నియమిస్తూ వారు తీసుకోవాలనఇసన చర్యలను నిర్లక్ష్యం లేకుండా చిత్త శుద్ధితో విధులు చేపట్టాలని ఆదేశించారు. కేటాయిం చిన ప్రాంతాలలో పూడికతీత, ఇతర లోపాలను గుర్తించి ఏమైనా పెండింగ్‌లో ఉంటే వాటిని పనులను పూర్తిచేయాలన్నారు. ప్రహరీగోడల పునరుద్దరణ, చైన్ లింక్, ఫెన్సింగ్, బారికేడ్లు, ఓపెన్ నాలా, డ్రైన్‌ల ఫెన్సింగ్, హెచ్చరికల బోర్డులు, ప్రమాదాలు జరగ కుండా సూచించే మార్కులు వాటితో పాటు ఓపెన్ నాలా బాక్స్‌డ్రెయిన్‌లు, స్టామ్ వాటర్ డ్రెయిన్‌లు కూడా ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోనున్నారు. అధికారులకు కేటాయించిన వాటి పునరుద్ధణ చర్యలు తీసుకోవాలని, ఏ మాత్రం అజాగ్రత్త, నిర్లక్ష్యం మూలంగా ఇబ్బందులు జరిగిన ఎట్టి పరిస్థితుల్లోనే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. రోజువారీగా పూడికతీత ఫోటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. నాలాల పూడికతీతను వెం టనే తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు.

# 216 మంది ప్రభుత్వ స్కూల్స్ పిల్లలకు 10/10 జిపిఎ

### మొత్తంగా 6163 మందికి 10/10 జీపీఏ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్ స్కూల్స్‌లో చదివిన పిల్లలు కూడా 10/10 గ్రేడ్ పాయింట్ యావరేజ్(జీపీఏ) సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్కూల్స్‌లో చదివిన వారిలో 9మంది.. జిల్లా పరిషత్ స్కూల్‌లో చదివిన పిల్లల్లో 184 మంది, ఎయిడెడ్ స్కూల్స్‌లో చదివిన వారిలో 23 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరైన వారిలో 86.6 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 6163 మంది 10/10 జీపీఏ సాధించారు., బీసీ గురుకులాల్లో 200 మంది, కేజీబీవీల్లో 20 మంది, మోడల్ స్కూల్స్‌లో 107 మంది, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 59 మంది, మైనారిటీ గురుకులాల్లో 46 మంది, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 126 మంది, గిరిజన గురుకులాల్లో 17 మంది, ప్రైవేటు స్కూల్స్‌లో 5372 మంది 10/10 జీపీఏ సాధించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు రాష్ట్రంలో తగ్గారు. గత ఏడాది 11,343 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా.. ఈ ఏడాది 6163 మంది మాత్రే 10 జీపీఏ సాధించారు. 10 జీపీఏ 6163 మంది.. 9 నుంచి 9.8 జీపీఏను 83,597 మంది, 8 నుంచి 8.8 జీపీఏను 1,23,665 మంది, 7 నుంచి 7.8 జీపీఏను 1,16,673 మంది, 6 నుంచి 6.8 జీపీఏను 71,683 మంది, 5 నుంచి 5.8 జీపీఏను 17,279 మంది, 4 నుంచి 4.8 జీపీఏను 400 మంది విద్యార్థులు సాధించారు.

### గత యేడాది కంటే తగ్గిన ఉత్తీర్ణత

తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరిగిన ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షల్లో 86.60 శాతం మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించారు. అయితే ఇది 2021-22 విద్యా సంవత్సరంతో పోల్చితే తక్కువగా ఉంది. 2021-22 విద్యాసంవత్సరంలో 90 శాతం ఉత్తీర్ణత సాధించగా.. ఈ ఏడాది 86.6 శాతం ఉత్తీర్ణత సాధించారు. అంటే గత ఏడాది కంటే 3.4 శాతం ఉత్తీర్ణత తగ్గింది.

గత 5 సంవత్సరాల్లో ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణత శాతం వివరాలు

| సంవత్సరం | ఉత్తీర్ణతా శాతం |
|---|---|
| 2022-23 | 86.6 |
| 2021-22 | 90 |
| 2020-21 | 100(పరీక్షలు నిర్వహించలేదు) |
| 2019-20 | 100(పరీక్షలు రద్దు) |
| 2018-19 | 92.43 |

# బదలీలు, పదోన్నతుల తరువాతనే ఉపాధ్యాయ నియామకాలు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, జడ్‌పి పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ ఇప్పుడే జరిగేలా కనిపించడం లేదు. ప్రభుత్వం ఉపా ధ్యాయులకు బదలీలు, పదోన్నతులు నిర్వహించిన అనం తరం రేషనలైజేషన్ చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఉన్న ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను గుర్తించి వాటికి నోటిఫికేషన్‌ను నిర్వహించాలని రాష్ట్ర సర్కార్ భావించింది. అయితే బదలీలు, పదోన్నతులు చేపట్టడానికి పాఠశాల విద్య శాఖ షెడ్యూల్ జారీ చేసి ఉపాధ్యాయుల నుంచి ఆప్షన్లు తీసుకున్న అనంతరం కొందరు ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించడంతో బదలీలు, పదోన్నతులు ప్రక్రియ ఆగిపోయింది. కేసు విచారణ వచ్చే నెల 13న ఉన్నందున అప్పటి వరకు ఉపాధ్యాయుల నియామకంపై నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. విచారణ అనంతరం ఉపాధ్యాయుల బదలీలు, పదోన్న తులపై తేలే అవకాశం ఉంది. అయితే ఉపాధ్యాయుల బదలీలకు సంబంధించి కేసు ఉన్నందున పదోన్నతులు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. రాష్ట్రంలోని నిరుద్యోగులు, బీఎడ్, డీఎడ్ పూర్తయి.. టెట్, సెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 80వేల ఉద్యోగాల్లో అన్ని శాఖల నుంచి నోటిఫికేషన్లు వచ్చాయని.. ఉపాధ్యాయుల నియామకం కోసం కూడా వెంటనే నోటిఫికేషన్‌ను జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వానికి కూడా ఉపాధ్యాయుల నియామకం ప్రక్రియను చేపట్టాలని ఉన్నప్ప టికీ బదలీలు, పదోన్నతులపై కొందరు ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లడంతో ప్రభుత్వం వాటిపై కౌంటర్ దాఖలు చేయడానికి కసరత్తు చేస్తోంది.

ఈ సమస్య తీరితే గాని ఉపాధ్యాయుల నియామకానికి లైన్ క్లియర్ కాదని బుధవారం తనను కలిసిన విలేకరులతో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇష్టాగోష్టిలో చెప్పారు. రాష్ట్రంలోని 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీపై కసరత్తు జరుగుతోందన్నారు. 6 నుంచి 10వ తరగతి వారికి కూడా ఇస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుందని.. అయితే అలా సరఫరా చేయడానికి ఖర్చు ఎంత అవుతుంది.. ఎలా సరఫరా చేయాలనే అంశాలను పరిశీలిస్తున్నట్టు చెప్పారు. పాఠశాలలు ప్రారం భం అయ్యేదానికంటే ముందే విద్యార్థులకు యూని ఫామ్స్‌ను సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD**

**O.A No. 754 OF 2022**

BETWEEN :
HDFC BANK LTD., ...Applicant
AND
Mr. NARSIMHA REDDY KUMBAM & ANOTHER .... Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. **Mr. NARSIMHA REDDY KUMBAM, S/o. K. MALLA REDDY,** R/o. H NO: 2-2-127/70/B, VIJAYA PURI COLONY, UPPAL, RANGAREDDY,HYDERABAD, TELANGANA-500039.
2. **KUMBAM SARITHA,** R/o. H NO: 2-2-127/70/B, VIJAYA COLONY, UPPAL, RANGAREDDY, HYDERABAD, TELANGANA-508253

Please take the Summons in the above **O.A. No. 754/2022** filed by the applicant for recovery of money of **Rs. 30,87,215.84/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vartha Telugu Daily"** and posted the matter in **15-06-2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **15-06-2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.

Take notice that in case of default the application will be heard and determined in your absence.

**Given under my hand and seal of this Tribunal on this the 3rd day of May, 2023.**

(BY ORDER OF THE TRIBUNAL)
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II
HYDERABAD



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD**

**O.A No. 711 OF 2022**

BETWEEN :
HDFC BANK LTD., ...Applicant
AND
YADAGIRI AYITHAGONI & OTHERS .... Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. **Mr. YADAGIRI AYITHAGONI, S/o. INDIRA REDDY MASIREEDY,** R/o. H NO 3-9-553/56, GROUND FLOOR AMMADAYA COLONY, MANSOORAIAD, HYDERABAD, ANDHRA PRADESH-500068 (Now Telangana)
2. **AYITHAGONI PARVATHAMMA,** R/o. H NO 3-9-553/56, GROUND FLOOR, AMMADAYA COLONY, MANSOORAIAD, HYDERABAD, TELANGANA-500068 (Now Telangana)

Please take the Summons in the above **O.A. No. 711/2022** filed by the applicant for recovery of money of **Rs. 23,03,099.37/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vartha Telugu"** and posted the matter in **27-06-2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **27-06-2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.

Take notice that in case of default the application will be heard and determined in your absence.

**Given under my hand and seal of this Tribunal on this the 3rd day of May, 2023.**

(BY ORDER OF THE TRIBUNAL)
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II
HYDERABAD



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD**

**O.A No. 78 OF 2023**

BETWEEN :
HDFC BANK LTD., ...Applicant
AND
Mr. VASA DAYAKAR & ANOTHER ..Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. **Mr. VASA DAYAKAR, S/o. KISTAIAH VASA,** R/o. Plot No 68 Wp, K V N Reddy Nagar, Near Balaji Nagar, Hayathnagar, K V Rangareddy, Hyderabad, Telangana-501505.
2. **VASA SRIDEVI,** R/o. Plot No 68WP, KVN Reddy Nagar, Hayath Nagar, Hyderabad, Telangana-501505.

Please take the Summons in the above **O.A. No. 78/2023** filed by the applicant for recovery of money of **Rs. 81,17,052.52/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vartha Telugu Daily"** and posted the matter in **15-06-2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **15-06-2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.


Take notice that in case of default the application will be heard and determined in your absence.

**Given under my hand and seal of this Tribunal on this the 3rd day of May, 2023.**

(BY ORDER OF THE TRIBUNAL)
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II
HYDERABAD


# అడవులు అంతరించిపోతే మానవాళికి మనుగడ లేదు

### తునికాకు కార్మికులకు బోనస్ చెక్కులు పంపిణీ చేసిన సభలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి




బుధవారం తునికాకు బోనస్ కార్మికులకు ఇచ్చే చెక్కును ఆవిష్కరిస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** అడవులు అంతరిం చుకుపోతే మానవాళికి మనుగడ లేదని అడవులను సంరక్షించుకునే బాధ్యత అంద రిదని తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్‌రెడ్డి అన్నారు. తునికాకు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దుమ్ముగూడెం మండలంలో పర్యటించి చెక్కులను అందించారు. ములకపాడు గ్రామం వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తొలుత ములకపాడు సభా వేదికకు వచ్చే ముందు దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆవరణలో మంత్రి మొక్కను నాటారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం దేశంలో ఒక రోల్‌మోడల్‌గా నిలిచిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం కింద అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. హరితహారం కింద 2030 కోట్ల మొక్కలు నాటామని, తునికాకు సేకరణలో భాగంగా బీడీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 2016 నుండి 2021 వరకు 5 సంవత్సరాలకు గాను పెండింగ్ బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేందుకు నిధులు విడుదల చేసిందని, 43వేలమంది బీడీ కార్మికులకు సుమారు రూ.100 కోట్లు విడుదల చేసిందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సమస్యలపై పరిష్కరించే విధంగా ఇటీవల సర్వేను నిర్వహించామని, సుమారు 1 లక్ష 50వేల మందికి నాలుగు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుందని మంత్రి తెలిపారు. అనంతరం దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన తునికాకు కార్మికులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి చేతులమీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ఆర్ఎం దోబ్రియాల్, సీపీఎఫ్ వరంగల్ డీఈ బీమానాయక్, డీఎఫ్‌వో లక్ష్మణ్‌రంజిత్‌నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, తునికాకు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సహనం కోల్పోయిన ఇరు పార్టీల జిల్లా అధ్యక్షులు

# పొదెం, రేగా మధ్య వాగ్వాదం

**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :** ఒకరు అధికార పార్టీ .. మరొకరు ప్రతిపక్ష పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యేలు అయ్యి ఉండి దుమ్ముగూడెం మండలంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన ఒక కార్యక్రమం లో నువ్వెంత అంటే .. నువ్వెంత అనుకుని ఒకరిని ఒకరు దూషించుకుంటూ వేదికపైనే వాగ్వివాదానికి దిగిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతులమీదుగా అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. అందుకు దుమ్ముగూడెం మండలాన్న ఎంపిక చేసుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామం వద్ద సభా వేదికను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. తొలుత భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ప్రసం గించగా .. అనంతరం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రసంగిస్తున్నారు. ఇంతలో రేగా ప్రసంగానికి అడ్డుతలుగుతూ భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో రాజకీయ పార్టీల గురించి మాట్లాడడం ఏమిటని ఆయన రేగాను ప్రశ్నించారు. రేగా ప్రసంగంలో తునికాకు కార్మికుల బోనస్ చెక్కుల పంపిణీ గురించి మాట్లాడి రాష్ట్రంలో కేసిఆర్ మూడవసారి అధికారం చేపడతారని అనడంతో భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య అడ్డుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల గురించి చెప్పాలి కానీ వచ్చే ఎన్నికల గురించి మాట్లాడడం ప్రసంగించడం ఏమిటని రేగా ప్రసంగానికి అడ్డుతగిలారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో భద్రాచలం డివిజన్‌ను ఎంతో అభివృద్ధి చేశామని, ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని పొదెం వీరయ్య అన్నారు. దీంతో రేగా కల్పిం చుకుని మీ కార్యక్రమాలు మీరు చెప్పుకోండి అని నువ్వెంత అంటే .. నువ్వెంత అనుకుని ఒకరిపై ఒకరు వాగ్వివాదానికి దిగుతూ దూసుకువెళ్లారు. ఈ తరుణంలో అక్కడ ఉన్న అధికార యంత్రాంగం, ప్రజలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్, రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఇద్దరు ఎమ్మెల్యేలకు సర్ది చెప్పారు. ఈ తతంగం జరుగుతుండగానే ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రసంగించడానికి తయారయ్యారు. మంత్రి కూడా ఇద్దరిని వారించి ప్రసంగిం చడానికి సిద్ధమవుతున్న తరుణంలో వేదికపై కూర్చున్న ఎమ్మెల్యేలపై మరోసారి లేచి వాగ్వివాదానికి పద్దారు. మరలా అధికారులు జోక్యం చేసుకుని ఇద్దరికి సర్ది చెప్పి కూర్చోపెట్టారు. ఒక పక్క అధికార పార్టీ బీఆర్ఎస్‌కు చెందిన జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మరో పక్క ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కు చెందిన జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య ఇద్దరి మధ్య తలెత్తిన ఈ వాగ్వివాదం ఎటు దారితీస్తుందోనని రాజకీయ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.





**తెలంగాణ ప్రభుత్వం**
**రెవిన్యూ (భూసేకరణ) విభాగం**

**ఫారం-VI**
**(ప్రాథమిక నోటిఫికేషన్)**

(భూసేకరణ, పునరావాస, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్(1)ను అనుసరించి)

కలెక్టర్ ఫైల్ నం. జి1/1688/2023 — తేది: 06.05.2023
ప్రత్యేక ఉప కలెక్టర్ గారి ఫైల్ నం. బి/26/2023 — తేది: 29.04.2023
గెజిట్ నెంబరు. 86/2023 — తేది: 06.05.2023

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, సిద్దిపేటగారి ఆదేశానుసారం ఈ దిగువ జాబితాలో పేర్కొనబడిన సిద్దిపేట జిల్లా, నంగునూర్ మండలములోని ఖాత గ్రామములో విస్తీర్ణం ఎ.0.39 గుంటల భూమి ప్రజా ప్రయోజనము నిమిత్తము అనగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రంగనాయకసాగర్ రిజర్వాయర్ RMC యొక్క LD10-RM2 పంప్ హౌస్ నిర్మాణం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరావాస పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 35 తేది: 30.06.2017 ద్వారా నీటి పారుదల మరియు కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ శాఖ వారు 10-ఎ అనుసరించి సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ (ప్రజాభిప్రాయ సేకరణ) మరియు ఆహార భద్రతను మినహాయింపు ఇవ్వనైనది.

కావున సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలములోని ఖాత గ్రామములో విస్తీర్ణం ఎ.0.39 గుంటలు గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారికి భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయనైనది.

**షెడ్యూల్**

గ్రామము : ఖాతా — మండలం : నంగునూర్ — జిల్లా : సిద్దిపేట

| క్రమ సంఖ్య | సర్వే నం. | టైటిల్ రకము | భూమి స్వభావం | భూసేకరణ చేయు విస్తీర్ణం | భూమి పట్టాదారు/ అనుభవదారు/ ఆసక్తిదారు పేరు మరియు చిరునామా | సరిహద్దులు: తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | నిర్మాణాలు (బావి, బోర్లు,చెట్లు కట్టడములు మరియు ఇతరములు) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 346/ఆ | పట్టా | మెట్ట | 0.07 | కొర్ర సుశీల ఇంద్రసేనారెడ్డి | 360 | నాల | [illegible] ఘనపూర్ | నాల | |
| | | విస్తీర్ణం | | 0.07 | | | | | | |
| 2 | 348/ఆ | పట్టా | మెట్ట | 0.18 | కొర్ర సుశీల ఇంద్రసేనారెడ్డి | నాల | నాల | 365 | నాల | |
| | | విస్తీర్ణం | | 0.18 | | | | | | |
| 3 | 360/అ4 | పట్టా | మెట్ట | 0.14 | కొర్ర రాజిరెడ్డి తండ్రి: రింగారెడ్డి | 367 | 365 | 366 | 360 | |
| | | విస్తీర్ణం | | 0.14 | | | | | | |
| | మొత్తం విస్తీర్ణం | | | 0.39 | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరావాస, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు భూనష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ విభాగము-1 సిద్దిపేట వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ సిద్దిపేటగారు ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ విభాగము-1 సిద్దిపేటగారిని మరియు వారి సిబ్బంది ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ -12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూ స్వరూపం తెలువు బోర్ వేయడానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, సిద్దిపేటగారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు/ తాకట్లకు సంబంధించిన చర్యలు చేపట్టరాదు.

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణ పై సెక్షన్ 15(1) ప్రకారం అభ్యంతరములు ఉన్నచో, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- తహసీల్దారు, నంగునూర్ మండలము | సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, (భూసేకరణ) కాళేశ్వరం ప్రాజెక్ట్, యూనిట్-1, సిద్దిపేట | సం/- అదనపు కలెక్టర్, సిద్దిపేట జిల్లా | సం/-జిల్లా కలెక్టర్, సిద్దిపేట

DIPR Ro.NO: 199/LA/PP/Advt/Pub/2023-24

నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.

-స్వామి వివేకానంద

# 'ఉగ్ర' కదలికలు!


తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఉగ్రకలకలం రేగింది. హైదరాబాద్ కేంద్రంగా ఉగ్రవాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో మధ్యప్రదేశ్‌కు చెందిన యాంటిటెర్రరిస్ట్ స్క్వాడ్ (ఎటిఎస్) మంగళవారం ఐదుగురిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరొక వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చేస్తున్నారు. కరుడుగట్టిన ఉగ్రవాద సంస్థ హిజ్బ్ ఉత్ తహరీతో సంబంధాలున్నాయనే ఆరోపణతో అరెస్టు చేసి స్థానిక న్యాయస్థానంలో హాజరు పరిచి భోపాల్‌కు తరలించారు. కేంద్రనిఘా సంస్థలు సమాచారం మేరకు ఎటిఎస్ పోలీసులు అటు భోపాల్‌లోనూ, ఇటు హైదరాబాద్‌లోనూ ఏకకాలంలో దాడులు చేసి పదహారు మందిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ముగ్గురు మారుపేర్లతో చెలామణి అవుతున్నట్లు కూడా పోలీసువర్గాలు గుర్తించాయి. భోపాల్‌కు చెందిన ఒక వ్యక్తి ఒడిశాకు చెందిన మరొకరు ఐదేళ్ల క్రితమే నగరానికి వచ్చినట్లు సమాచారం. మరొకవ్యక్తి ప్రముఖవైద్యకళాశాలలో ఫార్మసుటికల్ బయో టెక్నాలజీ విభాగం అధిపతిగా ఉన్నత పదవిలో పనిచేస్తున్న విషయం కూడా దర్యాప్తులో బయటపడింది. మొత్తం మీద ఉగ్రవాద కదలికలను పసిగట్టి కేంద్ర నిఘావర్గాలు ఇచ్చిన నిర్దిష్టమైన సమాచారం మేరకే ఎటిఎస్ పకడ్బందీగా దాడులు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. యువతను ఉగ్రవాదంవైపు ఆకర్షించేందుకు సమావేశాలు నిర్వహించడం లాంటి రహస్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిఘావర్గాలకు సమాచారం అందింది. హైదరాబాద్‌లో జరిగిన సమావేశాలకు భోపాల్ నుంచి మరికొందరు హాజరైనట్లుకూడా నిఘావర్గాలకు సమాచారం అందింది. పేలుడు పదార్థాల తయారీలోనూ, అణు ఆయుధాల వినియోగంలోనూ వీరు శిక్షణ పొందినట్లు కూడా చెప్తున్నారు. ఈ కదలికలపై చాలా రోజుల కిందటి నుంచే నిఘాపెట్టిన పోలీసులు నాలుగు రోజుల క్రితమే హైదరాబాద్‌కు వచ్చి తెలంగాణకు చెందిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సహాయంతో అనుమానితుల కదలికలపై నిఘా పెట్టి మంగళవారం అటు భోపాల్‌లో, ఇటు హైదరాబాద్‌లో ఒకేసారి వీరిపై దాడి చేసి వ్యూహాత్మకంగా వ్యవహరించి పట్టుకున్నారు. ఉగ్రవాద కార్యక్రమాలు విస్తరించేందుకు కొన్ని ఉగ్రవాద సంస్థలునిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ఈ సంస్థల వెనుక పాకిస్థాన్ ఐఎస్ఐ హస్తం ఉందనే విషయం నిర్వివాదం. భారత్‌లో అస్థిరపరిస్థితులను పాకిస్థాన్ గూఢాచారి సంస్థ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) తన అనుకూలంగా మలుచుకోవడం ఏనాటి నుంచో కొనసాగిస్తున్నది. దేశంలోఎలాంటి ఉద్యమాలు జరుగుతున్నా వాటిలో ఈ ఉగ్రవాదులను చొప్పించేందుకు ఎప్పటికప్పుడు పావులు కదుపుతూనే ఉంది. ఖలిస్థాన్ ఉద్యమాన్ని పునరుద్ధరించి ప్రోత్సహించేందుకు కూడా స్థానికముఠాలను ఎంపిక చేసుకొని వారిని విద్రోహశక్తులుగా మార్చేందుకు నిరంతరం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. దేశీయంగా ఖలిస్థాన్ ఉద్యమానికి ప్రస్తుతం అంతటి మద్దతు లేకపోయినా కొన్ని గ్రూపులు ఉత్తర అమెరికా, ఐరోపా నుంచి పనిచేస్తూ దాన్నిఎగదోసేందుకు తమవంతు కృషి చేస్తున్నాయి. ముఖ్యమంత్రి పదవికి కెప్టెన్ రాజేంద్రసింగ్ రాజీనామా చేసిన తర్వాత లూధియానాలో జిల్లా కోర్టులో బాంబుపేలుడు సంఘటన సంభవించింది. ఆ దాడిలో కీలక సూత్రధారి సిక్కు వేర్పాటువాది జస్వందర్ సింగ్‌ను భారత సమాచారం మేరకు జర్మనీలో అక్కడి భద్రతాదళాలు అరెస్టు చేశాయి. ఐఎస్ఐతో సంబంధాలున్న జస్వందర్ సింగ్ పాక్ సరిహద్దుల నుంచి పంజాబ్‌లోకి ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని అక్రమంగా తరలిస్తున్నట్లు జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఐఎ) గుర్తించింది. వివాదాస్పద 'సిఖ్స్ ఫర్ జస్టిస్' ఉద్యమంలో జస్వందర్ సింగ్ కీలకసభ్యుడిగా ఉన్నట్లుగా బయటపడింది. భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న జిహాది ఖలిస్థాన్‌మూకలు ఎన్నోఏళ్లుగా ఐఎస్ఐ తమ సహాయసహకారాలు అందచేస్తున్నది. ఈ ఉగ్రవాద సంస్థలు భారత్‌లో చాపకింద నీరువలె వేళ్లానుకుంటున్నది. తీవ్రవాద విస్తరణకు కొత్తకొత్త పద్ధతులను ప్రవేశపెడుతున్నారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యపౌరులను కూడా ఉగ్రవాదులుగా మారుస్తున్నారు. ఇంటర్నెట్ ఆధారంతో ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, తదితర సాంకేతిక పరిజ్ఞానంతో సామాజిక మాధ్యమాలతో తీవ్రవాద విషవాయువులను అంతటా విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. వివిధ దేశాల్లో రిక్రూట్‌మెంట్ కోసం, శిక్షణ కోసం వీరు అనుసరిస్తున్న మార్గాలు చూస్తుంటే అమెరికా వంటి అగ్రరాజ్యాలు కూడా ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వాలకు సంబంధించిన సైనికపరమైన సమాచారాలు రాబట్టడం కోసం కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతీ యువకులకు భారీమొత్తంలో డబ్బు చెల్లిస్తున్నట్లు సమాచారం. సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకొని ఉగ్రవాద భావజాలాన్ని యువతరం మెదళ్లలోకి చొప్పించే ప్రయత్నం జరుగుతున్నది. విద్వేష భరితమైన వ్యాఖ్యలు ప్రచారం చేయడం, వాటికి ఆకర్షితులై స్పందన చూపే వారిని గుర్తించి, వారిలో ఉగ్రవాద భావాలను బలంగా చొప్పించడం ఒక ఉద్యమంలా నడిచిపోతున్నది. దీంతో ఎక్కడ ఉగ్రవాదులు తయారవుతున్నరో గుర్తించలేని పరిస్థితి నెలకొంటున్నది. ప్రస్తుతం హైదరాబాద్, భోపాల్‌లో పట్టుబడినవారిలో కొందరు ఉన్నతపదవుల్లో ఉండడం గమనార్హం. ఏదిఏమైనా ఉగ్రవాద నిర్మూలనను భద్రతాదళాలపైనే వదలకుండా పిల్లలు దారితప్పకుండా చూసుకోవాల్సిన బాధ్యత పౌరసమాజం మీద కూడా ఉంది.

# పరీక్షల ఒత్తిళ్లతో ప్రాణాలొదులుతున్న విద్యార్థులు!

**ఢిల్లీ ప్రభుత్వంలాగా 25 శాతం బడ్జెట్ కేటాయింపులతో ప్రభుత్వమే అత్యంత నాణ్యమైన మాధ్యమిక విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించాలి. ఆ పరిస్థితి వచ్చేంత వరకు ప్రైవేట్ కళాశాలలో ఫీజులను నియంత్రించాలి. యేటా కార్పొరేట్ కళాశాలల ఆదాయవ్యయాలపై సోషల్ ఆడిట్ జరపాలి. సుశిక్షితులైన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రతిరోజూ అనివార్యంగా పి.టి క్లాసులను నిర్వహించాల్సిందే. వీటికి అదనంగా విద్యార్థులలో మానసిక ఒత్తిళ్లను తగ్గించి చదువుల పట్ల మరింత ఆసక్తిని కలిగించడానికి కావల్సిన ఉత్తేజాన్ని అందించడానికి అవసరమైన వీకెండ్ వినోదాన్ని అందించాలి. అదేవిధంగా సుశిక్షితులైన మనోవిజ్ఞానవేత్తల చేత కౌన్సిలింగ్ సదుపాయాన్ని కలిగించే బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తించాల్సిందే.**


నీలం సంపత్

పాఠశాల విద్య బాలారిష్టాలనధిగమించి వందకి 80మంది డ్రాప్ ఔట్లుగా ఆగిపోగా కేవలం 20 మంది విద్యార్థులు మాత్రమే కోటి ఆశలతో ఇంటర్మీడియేట్ కోర్సులో చేరుతున్నారు. రాష్ట్రంలో మాధ్యమిక విద్యాశాఖ తీరుకు దర్పణంగా ఇంటర్ విద్యా వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుని సదరు విద్యార్థులలో కొంత మంది తమ ఆశల సౌధమైన ఉన్నత విద్యను చేరుకోలేక బలవంతపు మరణాలకు పాల్పడుతూ తమ తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిలిస్తున్న వైనం కన్నీళ్లు తెప్పిస్తోంది. మరికొన్నిసందర్భాల్లో కొంత మంది తల్లిదండ్రులు ఇంటర్ విద్యలో తమ పిల్లల వైఫల్యానికి నిరాశ చెంది ప్రాణాలొదులుతుండడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. రాజ్యాంగ ధర్మాన్ని అనుసరించి ఈదేశప్రజలకు ఉన్నతప్రమాణాలతో కూడిన ఉచిత పాఠశాల విద్యను సమకూర్చాల్సిన ప్రభుత్వాలు 80శాతం మంది విద్యార్థులను పాఠశాల స్థాయిలోనే డ్రాప్‌ఔట్లుగా మారుస్తున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో దేశసంపద పిడికెడు మంది చేతుల్లో బందీగా మారి కోట్లాదిదేశ ప్రజలు ఆకలి చావులతో అల్లాడుతుంటే ఇంటర్మీడియేట్ స్థాయికి చేరుకున్న 20శాతం విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంటర్ విద్యను ప్రభుత్వాలు సమకూర్చలేకపోవడం బాధాకరం. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ప్రభుత్వాలువిద్యారంగం నుండి వైదొలుగుతూ ప్రైవేటీకరణ వైపు పరుగులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మూడురకాల జూనియర్ కళాశాలలు ఇంటర్మీడియేట్ విద్యను అందిస్తున్న వైనం బహిరంగ రహస్యమే. ప్రభుత్వ నిధులతో నడిచే ప్రభుత్వ జూనియర్ కళాశాలలతోపాటు విద్యాధికులైన వ్యక్తులు తమ సమిష్టి నిర్వహణలో కొనసాగిస్తున్న సహకార జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ రంగంలో భాగంగా కొనసాగుతున్న బడ్జెట్ జూనియర్ కళాశాలలు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు కాగా ఆత్మహత్యల పరంపర కేవలం కార్పొరేట్ కళాశాలల్లోనే కొనసాగుతుండడం అత్యంత దురదృష్టకరం. మాధ్యమిక విద్యాశాఖ నిబంధనలననుసరించి కళాశాలల్లో అవసరమైన సంఖ్యలో తరగతిగదులు కానీ, ఆహ్లాదకరమైన క్యాంపస్ వాతావరణం కానీ, సుశిక్షితులైన అధ్యాపకుల నియామకం కానీ,క్రీడామైదానాలు కానీ, లైబ్రరీ, లాబొరేటరీ సదుపాయాలు కానీ సమకూర్చకుండా పట్టణకూడళ్లలో, ఇరుకు గదుల్లో, కోళ్ల ఫారాలను మరిపించే ఆవరణలతో ఉన్నప్పటికీ ప్రభుత్వాల దాతృత్వంతోనే కార్పొరేట్ కళాశాలలు పుట్టుకొస్తున్న వైనం బహిరంగ రహస్యమే. ఓ దశాబ్దం రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు,నెల్లూరు, విజయవాడ ప్రాంతాల్లో ట్యుటోరియల్స్ ద్వారా విద్యావ్యాపారాన్ని ప్రారంభించిన వారే అదే వ్యాపార దృక్పథంతో ఆనాటి,నేటి ప్రభుత్వాలిచ్చే ప్రోత్సాహకాలతో స్పెషల్ అకాడమిక్ జోన్లుగా రూపాంతరం చెంది కార్పొరేట్ కల్చర్‌తో తిమింగలాలుగా మారి చిన్నచిన్న పట్టణాల్లో, గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలను తమ స్వాధీనంలోకి తీసుకుంటూ ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థ విధ్వంసానికి పాల్పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ఎసి,నాన్‌ఎసి క్యాంపస్‌ల పేరుతో యేడాదికి రెండు నుండి మూడు లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ 95 శాతం మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను సమకూర్చకుండా కేవలం ఐదుశాతం మంది విద్యార్థులపైనే ఫోకస్‌పెడుతూ మార్కులపోటీకి, ర్యాంకుల వేటకు వారిని మాత్రమే సిద్ధం చేస్తుండడం గమనార్హం. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ నుండి ఎలాంటి అనుమతుల్లేకుండానే అనధికారికంగా రెండు, మూడు వేల మంది విద్యార్థులతో వివిధ ప్రాంతాలలో క్యాంపస్‌లను నడుపుతున్న వైనం ప్రభుత్వ ఆజమాయిషీని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. ఆకు రౌడీల్లాంటి వార్డెన్ల క్రూరత్వంలో జైళ్లను మరిపించే హాస్టల్ వాతావరణంలో అరకొర వైద్యసదుపాయాలతో అమాయకులైన విద్యార్థులు వారి టార్చర్‌ని భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనంతో గుండెచెరువౌవుతోంది.




అకడమిక్ షెడ్యూల్‌ని ఫాలో కాకపోవడం. అడ్మిషన్ నోటిఫికేషన్ రాకముందే కాదు, ఇంకా యస్.యస్.సి పరీక్షా ఫలితాలు వెల్లడి కాక ముందే తమతమ పి.ఆర్.ఓ సిస్టమ్ ద్వారా ఏజెంట్ల నియామకంతో, మోసపూరితమైన, ఆకర్షణీయమైన వ్యాపార ప్రకటనలతో విద్యార్థుల ఇళ్లకు చేరుకుని వారిని అంగడి సరుకుగా మార్చి తమ ప్రచార పటాటోపంతో మసిపూసిమారేడుకాయ జేసి అడ్మిషన్లను పూర్తిచేసుకోవడం షరామామూలుగా కొనసాగుతుంది. విద్యాబోధన రెండునెలలకే పూర్తి చేయడం. సెలవులు కేలండర్‌కు మాత్రమే పరిమితం కావడం బి.ఓ.ఐ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనే మాధ్యమిక విద్యాశాఖ ఉడత బెదిరింపులు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలను నియంత్రించలేకపోవడం జరుగుతోంది. తక్కువ గ్రేడ్‌పే కలిగిన తమ పిల్లలను డబ్బులున్న తల్లిదండ్రులు లక్షల రూపాయలు చెల్లించి ఐఐటి లాంటి అకడమిక్ ప్రోగ్రామ్‌లో చేర్పించే నేపథ్యంలో సదరు ప్రోగ్రామ్‌లో తోటి విద్యార్థులతో పోటీపడలేక ఒత్తిళ్లకు లోనవడం, ఉదయం 5 గంటలనుండి రాత్రి 11 గంటల వరకు అవిశ్రాంతంగా తరగతుల నిర్వహణ, రిపీటెడ్‌గా పరీక్షల నిర్వహణ ఫలితంగా విద్యార్థులు రోజూపరీక్షలతో తీవ్రమానసిక ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బంగారు భవిష్యత్తును కలగంటూ కార్పొరేట్ కళాశాలల్లోకి అడుగిడుతున్న యువతీయువకులు ర్యాంకులు, గ్రేడ్ల ఒత్తిళ్లలో పిట్టల్లారాలిపోతుంటే దానికి కారణమవుతున్న కళాశాలలపై చర్యలుమృగ్యమవుతున్న వైనం సమాజాన్ని కలవరపెడుతోంది. మధ్యతరగతి, దిగువ మధ్య తరగతులకు చెందిన మెజారిటీ తల్లిదండ్రులు తమపిల్లల మెడికల్, ఇంజినీరింగ్ చదువులతో తమ కుటుంబాలు భూతలస్వర్గంలోకి చేరుకొని అమెరికన్ డాలర్లతో అద్భుతమైన జీవితాన్ని అనుభవించే స్థితికి ఎదగడానికి కార్పొరేట్ కళాశాలలో విద్యాభ్యాసమే ఏకైక మార్గమనే గుడ్డి విశ్వాసంతో ముందుకు సాగాలనే నిర్ణయమే వారి పిల్లలను బలవంతపు ఆత్మహత్యలవైపు తీసుకెళ్తుందేమోనని భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. పిల్లల మేధస్సునీ సదరు సబ్జెక్టులపై వారికున్న అవగాహననూ ఆసక్తినీ ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా ఇరుగూ, పొరుగు వారి ప్రదర్శనాప్రభావంతో తమ పిల్లలు కూడా డాక్టర్లుగా,ఇంజినీర్లుగా మారాలన్న సదరు తల్లిదండ్రుల అహేతుకమైన కోరికే పిల్లలపట్ల మృత్యుపాశంగా మారుతున్నవైనం బాధాకరం. స్వతహాగా వారికాశక్తి లేకపోవడంతోపాటు సబ్జెక్టుపై ఓ మోస్తరు అవగాహన గల సగటు విద్యార్థులను అత్యుత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే నైపుణ్యాలు, అనుభవంగల అధ్యాపక వర్గాలను కార్పొరేట్ కళాశాలలు సమకూర్చలేకపోవడం కూడా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అవసరపు ఒత్తిళ్లలోకి నెట్టివేస్తున్నాయని చెప్పకతప్పదు. విద్యార్థులు తమ విద్యార్థి జీవితంలో ఎదుర్కొనే ఒత్తిళ్ల నుండి బయటపడడానికి అవసరమైన పరిస్థితులను సృష్టించడానికి అవసరమైన క్రీడామైదానాలు గాని, వ్యాయామ ఉపాధ్యాయులతోడ్పాడు లేకపోవడం కూడా ఓ బలమైనకారణమే. నాలుగేళ్ల క్రితం గ్లోబరీనా సంస్థ నేతృత్వంలో జరిగిన ఇంటర్మీడియేట్ పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పుల నేపథ్యంలో 3.28 లక్షల మంది విద్యార్థులు ఫెయిలైన నేపథ్యంలో ఓటమిని తట్టుకోలేక 23 మంది విద్యార్థులు ఆత్మహత్యల చేసుకున్నవైనం బి.ఓ.ఐ చరిత్రలో ఓ చీకటి అధ్యాయంగా నిలిచిన వైనం బహిరంగ రహస్యమే. సదరువైఫల్యాన్ని అంగీకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఫెయిలైన విద్యార్థులందరికీ ఉచిత రీ వాల్యుయేషన్ సదుపాయాన్ని కలిగించడంతోపాటు కారణాలను అధ్యయనం చేసి తగు చర్యలను ప్రతిపాదించడానికి ముగ్గురు సాంకేతిక నిపుణులతో ఓ కమిటీని నియమించడం తెలిసినదే. సదరు కమిటీయే కాదు గతంలో ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి కొండల్‌రావు కమిటీ, నిరదారెడ్డి కమిటీల ప్రతిపాదనలతో పాటు ఎంతో అనుభవజ్ఞులైన జూనియర్ కళాశాలల అధ్యాపక సంఘాల నాయకులు సలహాలను, సూచనలను బేఖాతర్ చేస్తున్నవైనం ఫలితమే నేటి ఇంటర్మీడియేట్ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణంగా మారుతుందేమోనని మాధ్యమిక విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా ఢిల్లీ ప్రభుత్వంలాగా 25 శాతం బడ్జెట్ కేటాయింపులతో ప్రభుత్వమే అత్యంత నాణ్యమైన మాధ్యమిక విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించాలి. ఆ పరిస్థితి వచ్చేంత వరకు ప్రైవేట్ కళాశాలలో ఫీజులను నియంత్రించాలి. యేటా కార్పొరేట్ కళాశాలల ఆదాయవ్యయాలపై సోషల్‌ఆడిట్ జరపాలి. సుశిక్షితులైన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రతిరోజూ అనివార్యంగా పి.టి క్లాసులను నిర్వహించాల్సిందే. వీటికి అదనంగా విద్యార్థులలో మానసిక ఒత్తిళ్లను తగ్గించి చదువుల పట్ల మరింత ఆసక్తిని కలిగించడానికి కావల్సిన ఉత్తేజాన్ని అందించడానికి అవసరమైన వీకెండ్ వినోదాన్ని అందించాలి. అదేవిధంగా సుశిక్షితులైన మనోవిజ్ఞానవేత్తల చేత కౌన్సిలింగ్ సదుపాయాన్ని కలిగించే బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తించాల్సిందే. ●

> రోజంతా కష్టించి పనిచేస్తేరాత్రి హాయిగా నిద్రపట్టినట్లుగా,జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటే మరణం ఆనందంగా ఉంటుంది.


లియొనార్డో డావిన్సీ

> మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.


బాల్జాక్

# ప్రజావాక్కు



## రైతులను మోసం చేయడం కాదా?

రాష్ట్రమంత్రి బొత్స సత్యనారాయణ అమరావతి రైతులపై అవాకులు చవాకులు పేలడం సరికాదు. అమరావతి రాజధానిగా ముఖ్యమంత్రి అప్పటి ప్రతిపక్షనేతగా,చట్టసభ సాక్షిగా మద్దతు పలికారు. తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆ తర్వాతే రైతులు ప్రభుత్వంతో ఓ ఒప్పందం చేసుకుని మరీ భూములు ఇచ్చారు. అమరావతే రాజధానిగా ఉంటుందనిఎన్నికల ముందు నమ్మబలికి,నాలుగు సంవత్సరాలుగా పాడుపెట్టారు. ఇప్పుడు ఒప్పందం అమలు చేయకపోతే రైతులకు భారీగా పరిహారం ఇవ్వవలసి ఉంటుంది. కోర్టుతీర్పు కూడా ఒప్పందాన్ని అమలు చేయాలనిఉంది. కోర్టుతీర్పుని ఉల్లంఘించిన వారు జైలుకుపోవడం ఖాయం. ఇప్పటికే పలువురు అధికారులకు జైలు శిక్ష పడుతున్న వైనం ప్రజలందరూ చూస్తున్నారు. పేదలపై అంత ప్రేమ ఉంటే గత ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన ఐదువేల టిడ్కో ఇళ్లు వారికి ఎందుకు పూర్తి చేసి ఇవ్వలేదు. ఇడుపులపాయలో కబ్జా చేసిన వెయ్యి ఎకరాలు పేదలకు ఎందుకు పంచడం లేదు? పాలకులే మోసగాళ్లైతే ఎలా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## శ్రమదోపిడీ

శ్రామికుడికి ప్రభుత్వాలు చాలా అన్యాయం చేస్తున్నాయనే చెప్పాలి. ఇప్పటికే ఎనిమిది గంటల పని విధానంతో కార్యాలయానికి రాకపోకలకు అదనంగా సుమారుగా రెండుగంటలు సమయాన్ని వెచ్చిస్తూ ప్రతిదినం పదిగంటలు శ్రమిస్తున్న కార్మికుడిపై ఇప్పుడు పన్నెండు గంటలు పనిభారాన్ని మోపాలని ప్రభుత్వాలు యోచించడం అన్యాయమే అవుతుంది. 12 గంటలు పని, రెండు గంటలు రాకపోకలకు వెరసి పద్నాలుగంటలు ఒకరోజులో ఒక వ్యక్తి శ్రమించడం కష్టసాధ్యమే. దానివలన ఆ వ్యక్తి కుటుంబంపట్ల తనబాధ్యతను, ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపలేకమానసికంగానూ, శారీరకంగానూ కృంగిపోవలసి వస్తుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

## చులకన భావం తగదు!

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి వస్తే మంత్రులు వారిపై వెకిలి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం! మరల ఆ వ్యాఖ్యలకు వక్రభాష్యం చెప్పడం సిగ్గుచేటు. రైతు ఏమీ చేయలేరన్న అహంకారంతో మాట్లాడుతున్నారు. ఈ ముణ్ణాళ్ల ముచ్చటకు అంత మిడిసిపాటు తగదు. రైతులను ఆదుకోకపోతే దేశం అధోగతిపాలుకాక తప్పదు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

## టీచర్ల బదలీలు, ప్రమోషన్స్ తేలేదెప్పుడు?

తెలంగాణ రాష్ట్రంలో టీచర్లబదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది. బదలీలు ప్రమోషన్స్‌కి అనుమతి ఇచ్చి షెడ్యూల్ ప్రకటించినప్పటికీ న్యాయపరంగా ఎదురయ్యే చిక్కులను . ఫిబ్రవరి మార్చి నెలల్లో బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసి ఏర్పడే ఖాళీలను టీఆర్టి ద్వారా 15వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో టీచర్ల సీనియారిటీ లిస్టు వెల్లడించి ఖాళీలను వెల్లడించారు. ఈ ప్రక్రియ కొనసాగుతుండగా అంతర్ జిల్లా బదలీలు, స్పౌజ్ బదలీలు చేపట్టాలని కొంత మంది టీచర్లు ఆందోళన చేశారు. స్పౌజ్ నాన్ స్పౌజ్ కేటగిరిలో పాయింట్స్ వాదం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో హైకోర్టు టీచర్ల బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియపై విచారణ జరిపి ఈ ప్రక్రియపై స్టే ఇచ్చింది. దీంతో ఉపాధ్యాయులు నిరాశ చెందారు.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

## ఇప్పుడైనా రైతుకు ఆదరణ లేదా?

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అరకొరగా పండిన ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం విక్రయించడం కోసం అడుగడుగునా లంచం ఇవ్వక తప్పట్లేదు. తూకం చేసే గుమస్తాల నుంచి విక్రయ దస్తావేజులు పరిశీలించే అధికారుల వరకు అందిన కాడికి దండుకుంటున్నారు. ఆరుగాలంకష్టపడి నష్టపోయిన రైతును ఆదరించాల్సిన అధికారులు సైతం ఇటువంటి దురాక్రమణాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలి.

-పుప్పాల నవీన్‌పటేల్, మహబూబాబాద్ జిల్లా

## ఛార్జీలు తగ్గించాలి

వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒకప్రణాళికను సిద్ధం చేసింది. అయితే ముఖ్య విషయం ఏమిటంటే సికింద్రాబాద్ నుంచి విజయవాడకు 905రూపాయల ఛార్జికాగా నాలుగు గంటల సమయంపడుతోంది. అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఛార్జి 172 రూపాయలే కాగా అవి గమ్యస్థానానికి ఆరు గంటల్లో చేరుస్తాయి. అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటల సమయం కోసం అదనంగా 725 రూపాయలు చెల్లించుకోవాల్సి వస్తుండడంతో అవి ధనికుల రైళ్లుగా మారే ప్రమాదం ఉంది.

-సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

# కాలుష్యాలను అరికట్టలేమా?

ఐ.పి.రావు

భవిష్యత్తు మానవ మనుగడకు ప్రమాదకారులుగా క్లైమేట్ చేంజ్,పాండమిక్స్ ప్రముఖపాత్ర వహించనున్నాయి. గత శతాబ్దకాలంలో రవాణా సౌకర్యాలు పెరుగుట వలన మానవులు సంచారం ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. వాయు కాలుష్యం పెరిగిపోతోంది. పారిశ్రామికీకరణ ప్రభావంతో రకరకాల కాలుష్యాలు ప్రపంచాన్ని చుట్టిముట్టిన పరిస్థితి. ప్లాస్టిక్ వినియోగం, ఎలక్ట్రానిక్ వస్తువులు వాడకం, రకరకాల యూజ్ అండ్ త్రో వస్తువులతో పర్యావరణ కాలుష్యం అధికం అవుతుంది. ఎక్కడచూసినా వ్యర్థాలు అనకొండ లాగా విస్తరించి ఉంది. తరచూ వివిధ దేశాల మధ్య ఘర్షణలు, యుద్ధాలు సైనిక విన్యాసాలు, క్షిపణి ప్రయోగాలు, కొన్నిదేశాల్లో, రాష్ట్రాల్లో అంతర్గత హింసతో చెలరేగుతున్న హింస, బాంబుల వర్షం మొత్తం పర్యావరణ అసమతౌల్యానికి కారణం అవుతూ మనుషులు ఆ మాటకు వస్తే సమస్త జీవుల మనుగడకు ప్రమాదం పొంచి ఉంది. జనాభా పెరుగుదల వలన, వారి ఆవాసాలు కొరకు, అవసరతలు కొరకు అటవీ ప్రాంతం తగ్గుతుంది. చెట్లు మొక్కలు నరకడంతో డి ఫారెస్టేషన్ పెద్ద ఎత్తున జరుగుతుంది. దీంతో క్లైమేట్ ఛేంజ్ పెద్ద ఎత్తున ఇటీవల కాలంలో జరుగుతున్నది. అకాల వర్షాలు, వడగళ్లు,అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ మనుషులు మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అదే సమయంలో అడవుల్లో నివసించే పులులు, చిరుతలు, ఏనుగులు కోతులు వంటివి జనావాసాల్లోకి వస్తూ భయభ్రాంతులను కలుగ చేస్తున్నాయి. పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి. ఆధునీకరణ పేరుతో మానవ జీవన విధానం పలు కొత్తపుంతలు తొక్కుతోంది. ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. ఫాస్ట్‌ఫుడ్స్, ఫ్రైడ్‌ఫుడ్స్, జంక్‌ఫుడ్స్ ఆయిల్‌ఫుడ్స్, నాన్‌వెజ్, ప్యాకింగ్‌ఫుడ్ భుజిస్తూ రకరకాల అనారోగ్యాలకు గురవుతున్నారు. ఊబకాయం పెరుగుతుంది. యన్.సి.డి వ్యాధులకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో గుండెపోటుతో అనేకులు మరణిస్తున్నారు. ప్రతీఒక్కరూ దాదాపు ఏదో ఒకరోగంతో చిన్నపిల్లలు నుంచి పెద్దల వరకూ బాధపడుతున్నారు అంటే అతిశయోక్తికాదు. రకరకాల మహమ్మారులు ప్రపంచవ్యాప్తంగా తిష్టవేసి ఉన్నాయి. 2019లో బయటపడి, అనేక లక్షల మంది ప్రాణాలు తీస్తున్న కరోనా వైరస్ నేడు ఇంకా రకరకాల రూపాల్లో ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నది. దీనికితోడు రకరకాల అలెర్జీ వ్యాధులు, నీటి సంబంధమైన రోగాలు, మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు మనుషులను పట్టిపీడిస్తున్నాయి. ఇక మహిళల్లో అనేక రుగ్మతలు పౌష్టికాహారలోపం, రక్తహీనత, పలురకాల కేన్సర్లు వెంటాడుతున్నాయి. ఇక ఆరోగ్యసంరక్షణ కోసం వాడే వివిధ డిస్పోజబుల్ వస్తువులు (మాస్కులు, గ్లోవ్స్, కాటన్, సిరంజులు వంటివి) భూభాగాన్ని ఆక్రమించి, పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. శిలాజ ఇంధనాలు వాడకం, ఫ్రిజ్, మోటార్ వాహనాలు వలన అపరిమితంగా గాలి కాలుష్యం పెరిగిపోతోంది. పంట వ్యర్థాలు తరచూ కాల్చడం వలన మరింతగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అడవులు తగలబడుతూ వేడి ప్రభలిపోతున్నది. ఇటువంటి అంశాలు అన్ని భవిష్యత్తులో ఈ భూమి మీద మానవుడిని నిండునూరేళ్లు ఆరోగ్యంగా బతకనిచ్చే పరిస్థితి కనపడుట లేదు. ఇంకా మానవుడు భుజించే ప్రతీ ఆహార పదార్థాలు దాదాపు కెమికల్స్‌తో తయారు చేసినవే. ఇటువంటి పరిస్థితుల్లో మానవుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే అడవులను కాపాడుకోవాలి. కాలుష్య నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వాలి. కల్తీలకు దూరంగా ఉండాలి. పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలి. సైకిల్ వాడకం పెంచాలి. శిలాజ ఇంధనాలు వాడకం తగ్గించాలి. చెట్లుపెంచాలి. కాంక్రీట్ జంగిల్ నుంచి బయటపడాలి. భూగర్భజలాలు పెంచడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. పరిశుభ్రత పాటించాలి. ప్రభుత్వాలు అటవీ చట్టాలను, పర్యావరణ పరిరక్షణ చట్టాలను సక్రమంగా అమలుచేయాలి. పౌర సమాజమూ మనం కూడా మనకోసం, భావితరాల కోసం పర్యావరణ పరిరక్షణకు మనవంతు కృషి చేయడం ద్వారానే ఈభూగోళంపై మరికొన్ని సంవత్సరాలు జీవరాశి మనుగడ సురక్షితంగా ఉంటుంది అని గ్రహించి ముందుకు సాగటమే మన కర్తవ్యం. ●

# సాంకేతిక పరిజ్ఞానంతోనే సమాజాభివృద్ధి!

రామ కిష్టయ్య సంగనభట్ల

భారతదేశంలో జాతీయ సాంకేతిక దినోత్సవం ప్రతి సంవత్సరం మే 11న భారతదేశ సాంకేతిక పురోగతికి సూచకంగా నిర్వహించబడుతుంది. భారతదేశం 1944లో సొంత అణు కార్యక్రమాన్ని ప్రారంభించింది. క్రమానుగత పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశంలో మొట్టమొదటి అణుపరీక్షలను 1974లో నిర్వహించారు. ఆ తర్వాత చాలా కాలానికి అంటే సుమారు24 ఏళ్ల తర్వాత రెండవ అణు పరీక్షలు జరిగాయి. భారత సైన్యం 1988, మే 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో అప్పటి ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో రెండవ అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించారు. దీన్నే పోఖ్రాన్-11 (ఐదు న్యూక్లియర్ బాంబుల విస్ఫోటనాల పరీక్షల వరుస) అంటారు. అప్పటి ఏరో స్పేస్ ఇంజినీర్ డా. అబ్దుల్ కలాం నిర్వహించిన మన మొదటి దేశీయ విమానం హంస-3 పరీక్షలు,త్రిశూల్ క్షిపణులు, ఆపరేషన్లు విజయవంతంగా పరీక్షించబడ్డాయి. ఈ విజయానికి గుర్తుగా భారతదేశాన్ని అణుదేశంగా ప్రకటించడమే కాకుండా మే 11 వ తేదీని జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా సంతకం చేశారు. అలా జాతీయ సాంకేతిక దినం (టెక్నాలజీ డే)గా జరుపుకుంటున్నారు. అణుశాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశానికి గుర్తింపు తేవడంలో రాజారామన్న పాత్ర అద్వితీయం. భారతదేశ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సంచలన విజయాలు సాధించడంలో అద్భుతమైన ప్రగతిని సాధించడంలో కీలకపాత్ర వహించిన వారిలో డాక్టర్ రాజారామామన్న ఒకరు. భారతదేశం అణుబాంబును తయారు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇందిరా గాంధీ హయాంలో భారతదేశం 1974 మే 18వ తేదీన జరిపిన అణుపరీక్ష అప్పట్లో ఒక సంచలనం. దాని వెనుక రామన్న కృషి అసమానం. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భారతదేశపు మొట్టమొదటి భూగర్భ అణుపేలుడులో రాజారామన్న కీలకపాత్ర పోషించారు. భారతదేశం మొట్టమొదటి అణుబాంబు నిర్మాణం దేశంలో కూడా రహస్యంగానే సాగింది. బాంబు రూపకల్పన, నిర్మాణం, పరీక్షలలో పాల్గొన్న రాజారామన్న, పికె అయ్యంగార్, రాజగోపాల చిదంబరం, ఇతరుల నేతృత్వంలో 75మందిశాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందం 1967 నుండి 1974 వరకు దీనిపై పనిచేసింది. 75 మంది శాస్త్రవేత్తలకు తప్ప భారత మంత్రులకు ఎవరికీ బాంబు నిర్మాణం అవుతున్న సంగతి తెలియదు. శాస్త్రవేత్తలు కాకుండా



భారత ప్రధాని ఇందిరాగాంధీ, ఆమె సలహాదారు అప్పటి మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి పి.ఎన్‌హక్సర్, అప్పటి ప్రిన్సిపల్ కార్యదర్శి డి.పి ధర్‌లకు తప్ప రక్షణమంత్రికి కూడా బాంబు సంగతి తెలియదు. 1972 సెప్టెంబరులో బార్క్ సందర్శించిన ఇందిర నోటి మాటతో బాంబునిర్మాణానికి, పరీక్షకు ఆదేశాలు ఇచ్చారని భావించబడింది. 1997లో డాక్టర్ రాజారామన్న స్వయంగా పోఖ్రాన్‌లో పేల్చింది అణుబాంబే అని చెప్పేవరకూ అధికారికంగా దాని గురించి తెలియకపోవడం గమనార్హం. ఇక 1998 మే 11 పోఖ్రాన్-11 పరీక్షల్లో ఐదు విస్ఫోటనాలు జరిగాయి. మొదటిది ఫ్యూజన్ బాంబు కాగా, మిగిలివన్నీ ఫిషన్ బాంబులు. ఆపరేషన్ శక్తి పేరిట ఒక ఫ్యూజన్ బాంబు, రెండు ఫిషన్ బాంబుల విస్ఫోటనంతో పరీక్షలు 1999 మే 11న ప్రారంభమయ్యాయి. 1998 మే 13న అదనంగా మరో రెండు ఫిషన్ బాంబులు కూడా విస్ఫోటనం చేశారు. కొద్దిసేపటికి ఆనాటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వం ఒక పత్రికా సమావేశం నిర్వహించి భారతదేశం పూర్తిస్థాయి అణ్వస్త్రదేశమని ప్రకటించింది. ఈ పరీక్షల కారణంగా తర్వాత జపాన్, అమెరికా, సంయుక్త రాష్ట్రాలు సహా పలు ప్రధాన దేశాలు భారతదేశంపై రకరకాల ఆంక్షలు విధించాయి. అలా భారతదేశం విజ్ఞాన శాస్త్ర మేధావుల అకుంఠిత కార్యదీక్ష అంకితభావం అన్నిటికీ మించి చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించగలిగింది. నేడు శాస్త్ర సాంకేతిక రంగమే ప్రపంచాన్ని శాసిస్తున్నది. అభివృద్ధి అంతా సైన్స్‌పైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక విద్యారంగంలో విషయ ప్రాధాన్యం నుంచి ఉత్పత్తి ప్రధాన విద్య దిశగా మార్పు చోటుచేసుకుంటోంది. ఇటీవలి కాలంలో భారత్‌లో సాంకేతిక విద్యాసంబంధ కళాశాలల సంఖ్య శరవేగంగా పెరిగింది. ఐఐటీలు, మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలు మినహా దేశంలోని అత్యధిక శాతం ప్రైవేట్ సాంకేతిక కళాశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నాయి. పలక బలపం పెన్ను పెన్సిల్ బ్లాక్‌బోర్డ్ కనుమరుగు అవుతూ, పాఠ్యపుస్తకాల స్థానంలో ఈబుక్స్, టాబ్‌లద్వారా విద్యాబోధన జరుగుతున్న నేటి విద్యావ్యవస్థలో సాంకేతికత వలన అందరికి అందుబాటులోకి వచ్చింది. చెప్పేవారు ఉంటే ఏ సమయంలోనైనా ఆన్‌లైన్ ద్వారా విద్య అభ్యసించవచ్చు. అయితే సమకాలీన, సమాజ పరిస్థితులకు అనుగుణంగా బహుళ అంశాల సమన్వయ కూర్పుతో కూడిన సిలబస్, విద్య అనివార్యంగా మారింది. నేర్చుకునే విద్యలో నాణ్యత ఉండాలి, మేధాపరమైన నైపుణ్యాలను విజ్ఞానాన్ని అభివృద్ధిపరచడమే ప్రధానం కావాలి. తద్వారా యువ మేధావులు, నాణ్యమైన విద్య ఆర్జించి, నైపుణ్యాలు సాధించి, అంతర్జాతీయ వ్యవస్థలో నూతన ఆవిష్కర్తలుగా, సమర్థ నిర్ణాయకులుగా భాసిల్లి సమాజాభివృద్ధికి దోహదపడగలుగుతారనేది నూటికి నూరుపాళ్లు నిజం. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పోలీస్ స్టేషన్ ఆవరణలోనే బిజెపినేతపై ఎమ్మెల్యే దాడి!

**అమేథి,మే 10:** పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే ఒక ఎమ్మెల్యే బిజెపి నేత భర్తపై భౌతిక దాడికి దిగిన సంఘటన సంచలనం కలిగించింది. సమాజ్‌వాదిపార్టీ ఎమ్మెల్యే రాకేష్‌ప్రతాప్‌సింగ్ బిజెపి నేత భర్త అయిన దీపక్‌సింగ్‌పైనే దాడికి దిగి తీవ్రంగా కొట్టిన విడియోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. మున్సిపల్‌ఎన్నికల్లో



బిజెపి భ్యర్థిగా ఉన్న రష్మిసింగ్‌భర్త దీపక్‌సింగ్‌లమధ్య పోలీస్‌స్టేషన్‌లోనే ఒకరిపై ఒకరు దూషణకు దిగారు. తదనంతరం ఒక్కసారిగా ఇరువురిమధ్య వైరం పెరిగిపోయింది. ఎమ్మెల్యే రాకేష్‌ప్రతాప్‌సింగ్ వచ్చీరావడంతోనే దీపక్‌సింగ్ చొక్కా పట్టుకుని కొడుతూ లాగుతూ పీకుతూ కనిపించారు. ఆయన అనుచరులుసైతం దీపక్‌సింగ్‌పై దాడికి దిగారు. డజనుకుపైగా పోలీసులు రాకేష్‌ప్రతాప్‌సింగ్‌ను, దీపక్‌సింగ్‌ను వేరుచేయడానికి ఎంతో శ్రమపడాల్సి వచ్చింది. అతికష్టంమీద ఇద్దరినీ వేరుచేసారు. ఈ సంఘటన అమేథి జిల్లాలోని గౌరిగంజ్ కొత్వాలి పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగింది. సమాజ్‌వాదిపార్టీ నాయకుడి వివరాలప్రకారం దీపక్‌సింగ్ స్టేషన్‌కు వచ్చీరావడంతోనే తిట్లపురాణం అందుకున్నాడని, అప్పటికే స్టేషన్ ఎదుట నిరసన ప్రదర్శనలో ఉన్న రాకేష్‌ప్రతాప్‌సింగ్ దీపక్‌సింగ్ తిట్లతో ఆగ్రహావేశాలతో ఊగిపోయినట్లు తేలింది. దీపక్‌సింగ్, ఆతని మద్దతుదారులు తన మద్దతుదారుల్లో కొందరిపై దాడిచేసి గాయపరిచారని అందుకుగాను పోలీసులు ఎలాంటిచర్యలు తీసుకోలేదని నిరసన తెలుపుతూ స్టేషన్‌వద్దప్రదర్శనకు దిగారు. ఈ నిరసనమధ్యలోనే దీపక్‌సింగ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. సమాజ్‌వాదిపార్టీ ఎమ్మెల్యేని, ఆతని మద్దతుదారల్ని బహిరంగంగానే తిడుతూ కనిపించారు. దీనితో పరిస్థితిచేయిదాటిపోయింది. ఎమ్మెల్యే ఒక్కసారిగాదూకుడుగా వచ్చి దీపక్‌సింగ్‌పై దాడికి దిగారు. వెంటనే పోలీసులు అప్రమత్తం అయి ఇరువురినీ వేరుచేసి దీపక్‌సింగ్‌ను మరోవైపునుంచి బయటికి పంపించివేసారు. సీనియర్‌పోలీస్ అధికారి ఒకరు మాట్లాడుతూ ఇద్దరు రాజకీయ ప్రత్యర్థులు ఒకరిపై ఒకరు దౌర్జన్యం చేసుకున్నారని, ప్రస్తుతానికి పరిస్థితిని చక్కదిద్దామని, చర్యలు తీసుకుంటామని, ఇరువైపులా కేసులునమోదుచేసినట్లు తెలిపారు.

# ఐదేళ్లుగా సమస్యల్లోనే సిఎం కుర్చీ



## ఏం ప్రభుత్వం ఇది, అంతర్గతపోరుతోనే కాలక్షేపం

## రాజస్థాన్‌ప్రభుత్వంపై ప్రధాని మోడీ చురకలు

**జైపూర్, మే 10:** రాజస్థాన్‌లో ఉన్న ప్రభుత్వం ఎలా ఉందో అందరికీ తెలుస్తోందని, ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకోడానికి పోటీపడుతున్నారని, ఇక రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం ఏం పట్టించుకుంటారని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. పార్టీకి చెందిన సొంత ఎమ్మెల్యేల ముఖ్యమంత్రిని విశ్వసించలేని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు అవమానించుకోడానికి పోటీపడుతున్నారని, ఐదేళ్లపాటుకూడా ముఖ్యమంత్రి కుర్చీ సమస్యలతో ఉంటే రాజస్థాన్ అభివృద్ధిని ఎవరు పట్టించుకుంటారని మోడీ ప్రశ్నించారు. రాజస్థాన్‌కాంగ్రెస్‌నేత మాజీ డిప్యూటిసిఎం సచిన్‌పైలట్ ముందురోజే విమర్శలుచేస్తూ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ నాయకురాలు బిజెపికి చెందిన వసుంధరరాజే సింధియా అని సోనియా గాంధీ కాదని ఎద్దేవాచేసారు. అంతేకాకుండా తాను పార్టీని ఎంతమాత్రం వీడబోనని, రాజస్థాన్ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను ఎంతమాత్రం దెబ్బతీయనని చెపుతూనే ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌పై విమర్శలదాడిచేసారు. అజ్మేర్‌నుంచి జైపూర్‌వరకూ జనసంఘర్షయాత్రను నిర్వహిస్తున్నట్లు కూడా ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి వసుంధరరాజే సింధియా తన ప్రభుత్వానికి ఎంతోసాయం చేసారని, 2020లో కొందరు ఎమ్మెల్యేలతో సచిన్‌పైలట్ తిరుగుబాటుసమయంలో వసుంధర ఎంతో సాయంచేసారని అశోక్‌గెహ్లోత్ వ్యాఖ్యలు చేసారని సచిన్ ఈసందర్భంగా గుర్తుచేసారు. అయితే ఈవ్యాఖ్యలనే సాకుగా తీసుకుని ఏం ప్రభుత్వం నడుస్తోంది రాజస్థాన్‌లో అంటూ మోడీ ఎద్దేవాచేయడంతో వేదికపైనే ఉన్న ముఖ్యమంత్రి గెహ్లోత్ రాజస్థాన్ ఇపుడు మోడీ సొంతరాష్ట్రం గుజరాత్‌ను అధిగమించిందని, అభివృద్ధిపరంగా గుజరాత్‌తో తమకు పోటీలేదని పేర్కొన్నారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించేందుకు వచ్చిన మోడీకి స్వాగతం పలుకుతూనే రాజస్థాన్‌లో అభివృద్ధి శరవేగంగాజరిగిందన్నారు. రోడ్లు ఎంతో మెరుగ్గా ఉన్నాయన్నారు. రాజస్థాన్‌లో 5500 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించానని, రాజస్థాన్‌ప్రజలను అభినందిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. రాజస్థాన్‌లో ఆధునిక మౌలికవనరుల కల్పనకు తమ ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలోచూసేవారికి ప్రతి అంశం ప్రతి కూలంగానే కనిపిస్తుందని మోడీ చెప్పారు. గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌లు కలిసి ప్రధానిమోడీకి ఎయిర్ పోర్టులో సాదరంగా ఆహ్వానం పలికారు.

ఈ ఏడాది డిసెంబరులో ఎన్నికలకు వెళుతున్న రాజస్థాన్‌లో ప్రధానిమోడీ ఇప్పటికే మూడుసార్లు పర్యటించారు.

# విపక్ష ఐక్యకూటమికోసం బీహార్ సిఎం కసరత్తులు

## ముంబయిలో పవార్, థాకరేలతో భేటీ

**ముంబయి, మే 10:** ప్రతిపక్షపార్టీలన్నింటినీ ఏకంచేసేందుకు బీహార్ జెడియు అధ్యక్షుడు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కసరత్తులు ముమ్మరం చేసారు. ఇప్పటికే రాహుల్‌గాంధీని, ఒడిస్సా ముఖ్య మంత్రి నవీన్ పట్నాయక్‌ను కలిసిన జనతాదళ్ చీఫ్ తాజాగా ముంబయిలో మహారాష్ట్ర నేతలను కలిసి వారితో చర్చలుజరిపారు.



శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరేతోకలిసి మాతోశ్రీలో విందుకు హాజరయ్యారు. అంతకుముందే నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్‌పవార్‌నుకలిసి చర్చలు జరిపారు. దక్షిణముంబయిలోని సిల్వర్ ఓక్స్ నివాసంలో నితీష్ పవార్ ఇతర ఎన్‌సిపినేతలను కలిసి చర్చలు జరిపారు. భావసారూప్యతకలిగిన చిన్న పార్టీలన్నింటినీ ఏకంచేసేందుకు నితీష్‌కుమార్ సారధ్యం వహిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అందరినీ ఒకే వేదికపైకితెచ్చి బిజెపికి గట్టిపోటీ ఇవ్వాలని నిర్ణయించారు. విపక్షాలను ఐక్యంచేసే కార్యాచరణతోపాటు వివిధ పార్టీలతో తనకున్న వైరుధ్యాలను కూడా ఈచర్చలతో పరిష్కరించుకుంటున్నారు. జెడియు ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కపిల్ పాటిల్‌మాట్లాడుతూ బిజెపి వ్యతిరేకంగాపోరాడుతున్న తమ నాయకుడు నితీష్‌కుమార్‌కు విపక్ష పార్టీలనుంచి అనూహ్యరీతిన ఆదరణ లభిస్తోందని వారంతా మద్దతిస్తున్నారన్నారు. 1977లో అన్ని కాంగ్రెస్సేతర పార్టీలు కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఒక్కటయి పోటీ చేసారని, అత్యవసర పరిస్థితి నుంచి దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఆనాడు ఏకం అయ్యాయని, అదే తరహాలో ఇపుడు విపక్ష పార్టీలన్నీ కూడా రాజ్యాంగ పరిరక్షణకోసం బిజెపికి వ్యతిరేకంగా ఒక్కటవుతున్నాయన్నారు. విశేష పాలనానుభవంతోపాటు రాజకీయ అనుభవం కూడా ఉన్న తమ నాయకుకి రాజకీయంగా ఎలాంటి మచ్చలేదన్నారు. బీహార్ సిఎం ఒక్కరు మాత్రమే ఏవ్వరినయినాసరే ఏకం చేయగలరని, కాంగ్రెస్ పార్టీకూడా తమకూటమిలోప్రధానంగా ఉంటుందని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఎవరో ఒకరు నాయకత్వం వహించి విపక్ష కూటమికి సారధిగా ఉంటే తాము మద్దతిస్తామని ఎన్‌సిపి చీఫ్ శరద్‌పవార్ వెల్లడించారు. అంతకుముందే బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్‌నేత సోనియా గాంధీ, రాహుల్, సమాజ్‌వాదిపార్టీ నేత అఃలేష్‌యాదవ్‌లను కూడా కలిసిన నితీష్‌కుమార్ ఇపుడు ముంబయిలో శరద్‌పవార్, ఉద్ధవ్‌థాకరేలను కూడా కలిసి విపక్ష ఐక్యకూటమిపై చర్చలు జరిపారు.

# ప్రత్యేక న్యాయస్థానం ఎదుటకు ఇమ్రాన్ ఖాన్!

**ఇస్లామాబాద్, మే 10:** మాజీ ప్రధాని, పిటిఐ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్‌ను ఎట్టకేలకు ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపర్చారు. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు ఇవ్వాలని ఎన్‌ఎబి కోరింది. బుధవారం ఇస్లామాబాద్ పోలీస్ లైన్స్‌లోని ప్రధాన కార్యాలయంలోని కొత్త అతిధి గృహాన్ని న్యాయస్థానంగా మార్చేశారు. ఇక్కడ ఖాన్‌పై నమోదైన రెండు కేసులను విచారించనున్నారు. యాంటీ అకౌంటబిలిటీ కోర్టు నెంబర్ 1 ఈ న్యాయస్థానంలో జడ్జిగా మహమ్మద్ బషీర్ వ్యవహరించారు. గతంలో నవాజ్ షరీఫ్ కుమార్తె మరియంపై నమోదైన అవినీతి కేసులను ఈ న్యాయమూర్తే విచారించారు. అప్పట్లో ఆమెకు శిక్షపడింది.



అల్‌ఖాద్రీ ట్రస్ట్ భూములపై విచారణ సందర్భంగా ఖాన్‌ను 14 రోజులపాటు రిమాండ్‌కు ఇవ్వాలని ఎన్‌ఎబి లాయర్లు కోరారు. దీనిని ఇమ్రాన్ తరఫున న్యాయవాద బృందం తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాదు తక్షణమే ఇమ్రాన్‌ను విడుదల చేయాలని కోరింది. అనంతరం న్యాయమూర్తి విరామం తీసుకున్నారు. వాస్తవానికి నేడు ఇమ్రాన్‌ను కలిసేందుకు న్యాయసలహా బృందానికి తొలుత అనుమతులు లభించలేదు. కానీ కొద్దిసేపటి తర్వాత ఖాన్‌ను కలిసేందుకు వారిని అనుమతించారు. ఇమ్రాన్‌ఖాన్ మరో కేసులో జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి హుమాయూన్ దిలావర్ ఎదుట కూడా హాజరుకానున్నారు. ప్రభుత్వానికి చెందిన బహుమతులు విక్రయించిన విషయంలో ఇమ్రాన్ ఎదుర్కొంటున్న ఆరోపణలపై ఇక్కడ విచారించనున్నారు. ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పిటిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు విచారణ కేంద్రం వద్ద గుమిగూడకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. దీంతోపాటు మీడియా ప్రతినిధులు కూడా ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. మరోవైపు పిటిఐ ఉపాధ్యక్షుడు షా మహమూద్ ఖురేషి, కార్యదర్శి అసద్ ఉమర్‌ను కూడా పోలీసులు అడ్డుకొన్నారు. దీంతో వీరు ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ వేయడానికి యత్నించారు. కానీ అంతకు ముందే ఉగ్రవాద వ్యతిరేక బృందం పోలీసులు అసద్ ఉమర్‌ను అరెస్టు చేశారు. ఇక పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో భారీ ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. దాదాపు 1000 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇక్కడ జరిగిన అల్లర్లలో దాదాపు 130 మంది పోలీసులు అధికారులు గాయపడ్డారు. అవినీతి కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను పారామిలిటరీ రేంజర్లు అరెస్టు చేశారు. ఓ అవినీతి కేసుకు సంబంధించి ఇస్లామాబాద్ హైకోర్టులో విచారణకు హాజరైన ఆయనను కోర్టు బయట అదుపులోకి తీసుకున్నారు. ఐఎస్ఐ కనుసన్నల్లోని సైన్యం తనను చంపడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించిన నేపథ్యంలో పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ అధినేత అయిన 70 ఏళ్ల ఇమ్రాన్‌ను అరెస్టు చేయడం గమనార్హం. ఆయన అరెస్టుతో దేశవ్యాప్తంగా విధ్వంసకర సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఆర్మీ ప్రధాన కార్యాలయంపైనా ఇమ్రాన్ పార్టీ కార్యకర్తలు దాడి చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2102, మృతులు 8

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,74,909

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2102 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,74,909కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,21,781మంది కోలుకోగా 21,406మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,31,722చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా, 80,17,530మంది కోలుకున్నారు. 1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.

# సామూహిక బహిష్కరణ, ఒక్కరు ఓటు వేస్తే ఒట్టు

## నాయకులనే తరిమిన గ్రామస్తులు

**బెంగళూరు, చామరాజనగర మే 10:** కర్ణాటకలో 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో బుధవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ మొదలైయింది. పలు నియోజక వర్గాల్లో ఓటర్లు ఉదయం నుంచి క్యూలైన్లలో నిలబడి ఓటు వేస్తున్నారు. ఓటు హక్కు అందరూ వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు పదేపదే మనవి చేస్తూనే ఉన్నారు. అయితే కర్ణాటకలోని చామరాజనగర జిల్లాలోని ఓ పోలింగ్ కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం వరకు ఒక్కరు కూడా ఓటు వేయలేదు. మీరు రాత్రి వరకు ఇక్కడే ఉన్నా ఎవ్వరూ వచ్చి ఓటు వేయరని గ్రామస్తులు తేల్చి చెప్పడంతో ఎన్నికల అధికారులు, పోలింగ్ విధులకు వెళ్లిన సిబ్బంది బిత్తరపోయారు. చామరాజనగర జిల్లాలోని గుండ్లుపేట తాలుకాలో చిక్క ఎలచెట్టి అనే గ్రామం. గ్రామంలోని ప్రభుత్వ స్కూల్‌లో ఎన్నికల అధికారులు పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో పోలింగ్ విధులకు హాజరైన సిబ్బంది ఐదు మంది, సాయుధ పోలీసులతో పాటు బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలకు చెందిన ఏజెంట్లు కూర్చుని ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి గ్రామస్తులు వచ్చి ఓటు వేస్తారని పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది ఎదురు చూశారు. బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల వరకు కూడా ఒక్కరు కూడా ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌లోకి వెళ్లలేదు. పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది, ఎన్నికల అధికారులు గ్రామంలోకి వెళ్లి ఓటు వేయడానికి రావాలని గ్రామస్తులకు మనవి చేశారు. మా గ్రామంలో ఇంతవరకు ఒక్క పని జరగలేదని, తాగడానికి మంచినీరు లేదని, రోడ్లు లేవని, డ్రైనేజీలు లేవని, ఎన్నిసార్లు నాయకులకు చెప్పినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే మా గ్రామం ఇక్కడి నాయకులకు గుర్తుకు వస్తుందని, తర్వాత ఐదు సంవత్సరాలు ఈ పక్కకు కూడా చూడరని, అందుకే ఎన్నికలను బహిష్కరిస్తున్నామని గ్రామస్తులు మండిపడ్డారు. మేము కచ్చితంగా ఓటు వేయమని గ్రామస్తులు తేల్చి చెప్పడంతో ఎన్నికల అధికారులు షాక్ తిన్నారు. అటవి ప్రాంతానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామంలో సరైన వసతులు లేవని నాయకులు అందరికి తెలిసినా వారు ఏ మాత్రం పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని చెప్పిన కొందరు నాయకులకు పోరారే పోరా అంటూ గ్రామస్తులు ఎదురుతిరగడంతో ఆ నాయకులు కాలికి పని చెప్పారని తెలిసింది.

# ఆసుపత్రిలో కస్టడీ నిందితుడి వీరంగం - చికిత్సచేస్తున్న యువ వైద్యురాలి హత్య

**కొల్లాం(కేరళ),మే 10:** కేరళలోని కొల్లాం జిల్లాలో 23 ఏళ్ల వైద్యురాలు కత్తిపోట్లకు గురై మరణించింది. జిల్లాలోని కొట్టారక్కర ప్రాంతంలోని ఆసుపత్రిలో పనిచేస్తున్న సమయంలోనే సస్పెండ్ అయిన ఒక స్కూలు టీచర్ నిర్వాకానికి వైద్యురాలు బలైపోయింది. కుటుంబసభ్యులతో జరిగిన ఘర్షణకు సంబంధించి అదుపులోనికి తీసుకున్న పోలీసులు ఆతడిని ఆసుపత్రికి తీసుకువచ్చారు. కొట్టారక్కర పోలీసుల వివరాలప్రకారం సందీప్ అనే ఈ టీచర్‌కు కాలిపై గాయం అయింది. డాక్టర్ వందనాదాస్ ఆతడికి చికిత్సచేస్తున్న తరుణంలోనే ఒక్కసారిగా ఉద్రేకంతో రెచ్చిపోయి అక్కడున్న అందరిపైకి లంఘించాడు. ఒక కత్తెరను చేతితో పట్టుకుని అందరినీ బెదిరించసాగాడు. ఆతడు చేసిన కత్తెర గాయాలతో వందనదాదాస్ చివరకు మృతిచెందింది. నిందితుడితో వచ్చిన పోలీసులకు సైతం గాయాలయ్యాయి. చికిత్సచేసిన వైద్యురాలిని వెంటనే ఒకప్రైవేటు ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. అక్కడే చికిత్సపొందుతూ మరణించింది. యువ వైద్యురాలి మృతిపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈసంఘటన విచారకరమని, ఎంతో బాధించిందని



ఆయన అన్నారు. సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. విధుల్లో ఉన్న హెల్త్‌వర్కర్లను హింసకు గురియేయడం ఎంతమాత్రం ఉపేక్షించేది కాదని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విజయన్ తెలిపారు. ఊఎంఎ, కేరళ ప్రభుత్వ వైద్యుల సంఘం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఈసంఘటన పట్ల నిరసన ప్రకటించారు. కేరళ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఈ సంఘటనపై వెంటనే స్పందించి వారం రోజుల్లోపు నివేదిక ఇవ్వాలని కొల్లాంజిల్లాఎస్పిని ఆదేశించింది. కేరళ వైద్యశాఖ మంత్రి వీణాజార్జి చేసిన వ్యాఖ్యలు మరింత ఉద్రిక్తతలను రెచ్చగొట్టాయి. అనుభవం తక్కువ కావడంతో నిందితుడికి చికిత్స అందించేసమయంలో ఆమె భయపడిందని మంత్రిచేసిన వ్యాఖ్యలు ధుమారంరేపాయి. మంత్రి వ్యాఖ్యలు అర్థరహితమని, మద్యం, మత్తు పదార్థాలకు అలవాటుపడిన ఒక నిందితుడు చేసిన దాడిని రక్షించుకోవడంలో అనుభవం ఉండాలా లేక వైద్యవృత్తిపరంగా అనుభవరాహిత్యమని మంత్రి చేసారా అని కేరళ పిసిసి చీఫ్ సుధాకరన్ ఆగ్రహం వ్యక్తంచేసారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విడి సతీషన్ మాట్లాడుతూ వైద్యురాలిమృతి మొత్తంకేరళ సమాజాన్నే వణికించిందని అన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ బిజెపికే కర్ణాటక ప్రజల తీర్పు

- 130స్థానాలతో మేమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం
- మాజీ సిఎం యెడియూరప్ప

**శివమొగ్గ, మే 10:** కర్ణాటక ప్రజల ఆశీస్సులతో తనకుమారుడు బిజెపి అభ్యర్థి బివై విజయేంద్ర 40వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తారని మాజీ సిఎం యెడియూరప్ప ప్రకటించారు. అంతేకాకుండా కర్ణాటకలో బిజెపి ప్రభుత్వమే రాబోతోందని భారీ మెజార్టీతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని ఆయన అన్నారు. ఈసారి తమ పార్టీకి 125నుంచి 130 స్థానాలు వస్తాయని పూర్తి స్థాయి మెజార్టీతోనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ఆయన చెప్పారు.



ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు కర్ణాటక ఎన్నికలపై ప్రత్యేకశ్రద్ధచూపించారని అందుకు వారికి ధన్య వాదాలు చెపుతున్నట్లు పేర్కొన్నారు. యెడి యూరప్ప కుమారుడు లోక్‌సభ ఎంపి బివై రాఘు వేంద్ర మాట్లాడుతూ శివమొగ్గ పార్లమెంటు నియో జకవర్గంలోని అన్ని ఎనిమిది అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ బిజెపి అభ్యర్థులే భారీ మెజార్టీతో గెలుస్తారని అన్నారు. తన సోదరుడు విజయేంద్ర శికారిపురనుంచి పోటీలో ఉన్నారని, భారీ మెజా ర్టీతో గెలుస్తారని రాఘవేంద్ర చెప్పా రు. బిజెపి అభ్యర్థులు కేవలం ఒక్క శివమొగ్గలోనే కాకుండా అత్యధికస్థానాల్లో భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన ధీమా ప్రకటించారు. వర్షం వచ్చే సూచన లున్నందున ప్రజలు ముందుగానే పోలింగ్ కేంద్రా లకు వచ్చి ఓటు వేయాలని కోరారు.

తన తండ్రి ఎన్నికల రాజకీయాలనుంచి నిష్క్రమించినప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లోక్రియాశీలకంగా ఉన్నారని, ఈ వయసులో కూడా ఆయన రోజుకు ఐదారు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీకి 123 నుంచి 127 స్థానాలు వస్తాయని అన్నారు.

# మణిపూర్‌లో క్రమేపీ మెరుగవుతున్న శాంతిభద్రతలు

## గత రెండు రోజులుగా నమోదుకాని కొత్త ఘటనలు

**ఇంఫాల్, మే 10:** హింసాత్మకంగా మారిన మణిపూర్‌లో పరిస్థితి నెమ్మదిగా మెరుగుపడుతోంది. గత రెండురోజులుగా రాష్ట్రంలో కొత్తగా ఎలాంటి హింసాత్మక ఘటనలు వెలుగులోకి రాలేదు. ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, చురాచంద్‌పూర్, జిరిబామ్ సహా 11 ప్రభావిత జిల్లాల్లో



ఉదయం 5 గంటల నుండి ఆరు గంటల పాటు కర్ఫ్యూను సడలించినట్లు అధికారులు చెప్పారు. మే 9న ఈ జిల్లాల్లో 4 గంటల పాటు కర్ఫ్యూను సడలించారు. మెజారిటీ మెయితీ కమ్యూనిటీ షెడ్యూల్డ్ తెగ హోదా కోసం పోరాడుతోంది. ఈ క్రమంలో మణిపూర్‌లో జరిగిన హింసలో దాదాపు 60 మంది చనిపోయారు. సుమారు 231 మంది గాయపడ్డారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. అధికారులు వివరాల ప్రకారం చురాచంద్‌పూర్ నుంచి 2,500 మంది బాధితులు, సరిహద్దు పట్టణం మోరేలో చిక్కుకుపోయిన 500 మందిని ఇంఫాల్‌కు తీసుకువచ్చారు. హింసాత్మక ఘటనల్లో 60 మంది మృతి చెందినట్లు సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి సపమ్ రంజన్ సింగ్ వెల్లడించారు. 30,000 మందికిపైగా నిరాశ్రయుల య్యారని చెప్పారు. వారిలో 26,000 మందిని వారి వారి జిల్లాల వెలుపల సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. 4,000 మంది ప్రజలు తమ ఇళ్లకు సమీపంలో సహాయక శిబిరాల్లో ఉన్నారని మంత్రి సపమ్ రంజన్ సింగ్ వెల్లడించారు. మరో 26,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని వారిలో చాలా మంది తమ బంధువుల ఇళ్లలో తలదాచుకున్నారని మంత్రి సపమ్ రంజన్‌సింగ్ వివరించారు. మొత్తం 128 కంపెనీల బలగాలు, అస్సాం రైఫిల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్‌ను కొనసాగించాయి. 24 గంటలూ వైమానిక నిఘా నిర్వహిస్తున్నారు. దీంతో ఎలాంటి హింసకు తావు లేకుండా పోయింది. పరిస్థితి మరింత మెరుగపడ్డాక ఆంక్షలను సడలించే అవకాశం ఉంది.

# ద్రవ్యోల్బణంపై ప్రశ్నించే హక్కు మీకు లేదు

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**బెంగళూరు, మే 10:** దేశంలో ధరల పెరుగుదల నియంత్రణకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో దేశంలో ద్రవ్యోల్బణం తీరును ప్రస్తావించిన ఆమె, ధరల పెరుగుదలపై ప్రశ్నించే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బెంగళూరులో ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో స్పష్టమైన మెజార్టీతో తమ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని నిర్మలా సీతారామన్



ఆశాభావం వ్యక్తంచేశారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహిస్తోన్న నిర్మాలా సీతారామన్, జయనగర్ అసెంబ్లీ సెగ్మెంటులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు మోడీ ప్రభుత్వం 2014 నుంచి చర్యలు తీసుకుంటోంది. కర్ణాటకలో ముఖ్యమంత్రి బొమ్మై కూడా పెట్రోల్‌పై రెండుసార్లు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు. ద్రవ్యోల్బణం విషయానికి వస్తే నేను ప్రజలతోనే ఉంటాను. అవి మరింత తగ్గాల్సి ఉంది. కానీ ఈ అంశంపై విమర్శించే హక్కు కాంగ్రెస్‌కు మాత్రం లేదు. వాళ్ల గత యుపిఎ ప్రభుత్వాన్ని గుర్తుచేసుకోవాలి అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నప్పటికీ, ఎన్ని స్థానాల్లో బిజెపి విజయం సాధిస్తుందని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పేందుకు తను నిరాకరించారు.

# విజయపుర నియోజకవర్గంలో దొంగ ఓటర్లు

## బిజెపి అభ్యర్థి కోసమేనని చెపుతున్న కాంగ్రెస్ నేతలు

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు బుధవారం జరుగుతున్న పోలింగ్‌లో బోగస్ ఓటర్లను గుర్తించి కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుకున్నారు. వీరంతా చిచోలినుంచి విజయపురాకు వచ్చి దొంగ ఓట్లు వేసేందుకుప్రయత్నించారని వారు ఆరోపించారు. విజయపుర బిజెపి ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ యత్నాల్ మద్దతుదారులు వీరందరినీ తీసుకొచ్చారని ఆరోపించారు. అనేకమంది తాము విజయపురకు చించోలినుంచి బస్సుల్లో వచ్చామని, ఓట్లువేసేందుకే వచ్చినట్లు చెప్పారు. ఈ విడియో క్లిప్‌లన్నింటినీ సోషల్‌మీడియాలో వైరల్‌చేసారు. ముందురోజు రాత్రే మమ్మల్ని విజయపుర నగరానికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాత్రి మొత్తం తాము ఇక్కడే ఉన్నామమని తెలిపారు.



కాంగ్రెస్ కార్యకర్తలు వీరందరినీ పట్టుకుని పోలీసులకు అప్పగించి వెంటనేకేసులునమోదుచేయాలని డిమాండ్‌చేసారు. ఎన్నికల సంఘానికిసైతం వారు ఫిర్యాదులుచేసి అభ్యర్థిపైనా పార్టీ నేతలపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. కర్ణాటకలో ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా సాగుతున్న సంగతి తెలిసిందే. బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలు వేటికవే పోటాపోటీగా ప్రచారంచేసాయి. ఉదయం ఏడుగంటలనుంచి పోలింగ్‌ప్రారంభం అయింది. చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్‌ప్రశాంతంగానే సాగుతోందన్నారు.

# ప్రపంచదేశాల్లో 68.80 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.72 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 10:** ప్రపంచదేశాల్లో కరోనా పెరుగుతున్న కేసులు ఇప్పటికీ వెలుగులోకి వస్తున్నాయి. చిన్నచిన్నదేశాల్లోనే ఈ కేసుల పెరుగుదల ఎక్కువగా ఉంది. ఒమిక్రాన్, ఇతర ఉపవేరియంట్లు హాల్‌చల్‌చేస్తుండటంతో ఆయా దేశాల్లోని పౌరులు మరింతగా గాభరా చెందుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.80 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.72 లక్షలమందిచనిపోయారు. మరో 39,051 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6325 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6302 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.58 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 21.60కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,658 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా నమోదుకాగా 13.55 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,17,919 మందిపరిస్థితి విషమంగా ఉంది.

# లైంగిక వేధింపుల కేసులో దోషిగా ట్రంప్

## రూ.410 కోట్లు చెల్లించాలని ఆదేశం

**వాషింగ్టన్, మే 10:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ప్రముఖ రచయిత్రిని ఆయన లైంగికంగా వేధించాడని న్యూయార్క్ జ్యూరీ తేల్చింది. ఆమెకు పరిహారంగా 5 మిలియన్ డాలర్లు అంటే రూ.410 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. దీంతో 2024 అధ్యక్ష ఎన్నికల్లో మరో సారి పోటీ చేయాలనుకుంటున్న ట్రంప్‌కు పెద్ద షాక్ తగిలినట్లయింది. 1996లో మాన్‌హటన్ అవెన్యూలోని అగ్గరీ బర్గ్‌డార్ఫ్ గుడ్ మ్యాన్ స్టోర్‌లో ట్రంప్ తనపై అత్యాచారానికి పాల్పడ్డారని ప్రముఖ రచయిత్రి ఇ.జీన్ కరెల్ ఆరోపించారు. ఆపై తనను లైంగికంగా వేధించాడని తెలిపారు. 2019లో ఓ సారి తన గురించి అసభ్యంగా మాట్లాడి ప్రతిష్టకు భంగం కలిగించారని పరువునష్టం పటిషన్ దాఖలు చేశారు. ట్రంప్‌పై భయంతోనే తాను 20 యేళ్లకుపైగా ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడలేకపోయానన్నారు.

# ఝార్ఖండ్‌లో తెగబడిన దుండగులు

## మైనింగ్ కంపెనీకి చెందిన తెలంగాణ అధికారి మృతి

**రాంచీ, మే 10:** ఝార్ఖండ్‌లో ఓ అటవీ ప్రాంతంలో దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణకు చెందిన మైనింగ్ అధికారి వీరగంధం శరత్‌బాబు (60) మృతి చెందారు. ఎపి బిజెపి నేత, మాజీ ఎంపి సిఎం రమేష్‌కు చెందిన రిత్విక్ కంపెనీ నిర్వహిస్తున్న బొగ్గు గనిలో శరత్‌బాబు పనిచేస్తున్నారు. నిజానికి ఆయన ప్రతిరోజు బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో ప్రయాణిస్తారు. సాధారణ వాహనంలో కార్యాలయానికి వెళుతుండగా ద్విచక్ర వాహనంపై వెంబడించిన దుండగులు హజారీబాగ్ జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతంలో కాల్పులు జరిపారు. శరత్‌బాబు, ఆయన అంగరక్షకుడు రాజేంద్ర ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించగా శరత్‌బాబు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

## టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లాకు రెండో స్థానం

### బాలికలదే పైచేయి, 98.65 శాతం ఉత్తీర్ణత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లా మరో సారి సత్తా చాటి రాష్ట్రంలో రెండో స్థానం దక్కించుకుంది. గత యేడు టెన్త్ ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువగా ఈ యేడు ఫలితాల్లో రెండో స్థానంలో నిలిచింది. గత యేడాది కంటే ఈ యేడు 1.4 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో 14,177 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13,985 మంది విద్యార్థులు పాసై 98.65 ఉత్తీర్ణత సాధించారు. 7,053 మంది బాలురులకు గానూ 6,927 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 7,124 మంది బాలికలు పరీక్షలు రాయగా 7,058 ఉత్తీర్ణత సాధించారు. బాలురులు 98.21 శాతం, బాలికలు 99.07శాతం ఉత్తీర్ణత సాధించారు. టెన్త్ ఫలితాల్లో సైతం బాలికలతే పై చేయి నిలిచింది. కాగా మంత్రి తన్నీరు హరీష్‌రావు పదోతరగతిఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరి చిన విద్యార్థులను అభినందించారు. టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట రెండో స్థానం సంగారెడ్డి మూడో స్థానంలో నిలువడం సంతోషంగా ఉందన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

## వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో టాప్-2గా రాష్ట్రం

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల ఎగుమతుల్లో దేశంలోనే తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది. వివిధ విదేశాలకు వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను ఎగుమతులు చేయడంలో అగ్ర స్థానంలో మహారాష్ట్ర ఉండగా, తదుపరి స్థానం తెలంగాణకు దక్కింది. వ్యవసాయ రంగం, ఉత్పత్తుల ఎగుమతులపై కేంద్రం నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. వ్యవసాయ ఎగుమతులు రాష్ట్రం నుండి భారీగా పెరుగుదల నమోదైంది. ఉత్పత్తుల ఎగుమతులు 40 శాతానికి పెరిగి 10 వేల కోట్ల రూపాయల మేర మార్కును దాటడం విశేషం. తెలంగాణలో 2017-18 సంవత్సరంలో 5 వేల కోట్ల రూపాయల మేర వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2021-22 సంవత్సరం నాటికి అది 10 వేల కోట్ల రూపాయలకు పెరిగాయి. తెలంగాణ నుండి జరిగే ఎగుమతుల్లో ప్రధానంగా సుగంధద్రవ్యాలు, తృణ ధాన్యాలు, పత్తి, మాంసం తదితర వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు ఉన్నాయి. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల ఎగుమతుల్లో 2021-22 సంవత్సరంలో 3,055 కోట్ల రూపాయల విలువైన పత్తి, 1,936 కోట్ల రూపాయల విలువైన సుగంధ ద్రవ్యాలు, టీ, కాఫీలు, 1,480 కోట్ల రూపాయల మేర తృణ ధాన్యాలు, 268 కోట్ల రూపాయల మాంసం ఎగుమతులు ఉన్నాయి.

## చుక్కలు చూపుతున్న జీలకర్ర

### కిలో రూ. 560కు చేరిన ధర

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ధనిక, పేద అనే భేదం లేకుండా ప్రతీ ఇంట్లో తప్పనిసరిగా వినియోగించే సుగంధద్రవ్యం జీలకర్ర ధర సామాన్యులకు చుక్కలు చూపిస్తోంది. హైదరాబాద్‌తో పాటు, తెలంగాణలో జీలకర్ర ధర క్వింటాలు 56వేల రూపాయలకు చేరింది. అదే కిలో లెక్కన చూస్తే 540 రూపాయల నుండి 560 రూపాయలకు పైగా ధర పలుకుతోంది. దేశంలో జీలకర్ర సాగు ఆశించిన స్థాయిలో లేకపోవడంతోపాటు, విదేశాలు సైతం దీన్ని దిగుమతి చేసుకోవడంలో పోటీ పడుతుండటంత ధరలు పెరుగుదలకు కారణమైనట్లు మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. దీనికి తగినట్లుగా దేశీయంగా ఉత్పత్తి అవుతున్న జీలకర్రకు గ్లో బల్ మార్కెట్‌లో అత్యధిక డిమాండ్ ఉంది. ముఖ్యంగా గత మూడు వారాల్లో దేశం నుండి 300 నుండి 350 కంటెయినర్ల జీకర్రను చైనా దిగుమతి చేసుకుంది. అలాగే బంగ్లాదేశ్ కూడా గణనీయమైన స్థాయిలో జీలకర్రను కొనుగోలు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా జీలకర్ర పంట ఉత్పత్తిలో 70శాతం వాటా భారత్‌ది కావడం విశేషం. దేశంలో జీలకర్ర గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఎక్కువగా సాగవుతుంది. సుగంధ ద్రవ్యాల వ్యాపారానికి కేంద్రమైన గుజరాత్‌లో హోల్‌సేల్ ధర క్వింటాలుకు 56వేలరూపాయలుగా ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. తర్వాత అధికంగా సాగుచేసే రాజస్థాన్‌లో వర్షాల కారణంగా జీలకర్ర ఉత్పత్తి తగ్గిందని అంటున్నారు. ఈవిధంగా దేశంలో ఉత్పత్తి తగ్గడమే కాకుండా, ఇదే సమయంలో ఎగుమతులు పెరగడంతో జీలకర్ర ధరలు పెరుగుదలకు కారణమంటున్నారు.



## అమల్లోకి విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థ

### ప్రారంభించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** గడప గడపకూ ఆర్టీసీ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ ఎండి ఎండి సజ్జనర్ తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం ఈ వ్యవస్థను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తద్వారా ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు చేరువ చేసేందుకు దీన్ని అమలు చేస్తున్నామన్నారు. తొలి విడతలో రాష్ట్రంలో 1,730 మంది ఆఫీసర్లను నియమించినట్లు చెప్పారు. వీరే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్లని తెలిపారు. శుభకార్యాలకు అద్దె బస్సుల బుకింగ్, తిరుమల, కార్గో ద్వారా సరుకు రవాణా తదితర వాటిని ప్రజలకు తెలియచేయాల్సి ఉంటుందన్నారు. రద్దీగా ఉన్న సమయాల్లో డిపో మేనేజర్లతో సమన్వయం చేసుకుని బస్సులను నడిపిస్తూ ఓఆర్ పెంచేలా కృషి చేయాలని సూచించారు. ఈ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. సంస్థ విశ్వసనీయతను పెంచేలా పనిచేస్తూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. సంస్థను ప్రజలకు మరింతగా దగ్గర చేయాలని స్పష్టం చేశారు. అత్యున్నత ప్రతిభ కనపరచిన విలేజ్ బస్ అధికార్లను గుర్తిస్తుందన్నారు.

## విశ్రాంత ఉన్నతాధికారులను సలహాదారులుగా నియమించడం రాజ్యాంగ విరుద్ధం

### సిఎం కెసిఆర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నత హోదాలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉన్నతాధికారులను ప్రభుత్వం సలహాదారులుగా నియమించడం రాజ్యాంగ విరుద్ధమని ఫోరం ఫర్‌గుడ్ గవర్నెన్స్ పేర్కొంది. రాజ్యాంగానికి విధేయులైన ఉన్నతాధికారులు రాజకీయ నాయకులకు విధేయులుగా మారడం అంటే ఇదేనని ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు ఆయన బుధవారం ఒక లేఖ రాశారు. రాష్ట్రంలో 12 మంది వరకు ఉన్నతాధికారులు పదవీ విరమణ తరువాత సర్కారుకు సలహాదారులుగా నియమించబడ్డారని, వీరందరికి కేబినెట్ ర్యాంక్ కూడా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. సగటున ఒక సల హాదారుడికి నెలకు అన్ని ఖర్చులు కలిపి 50 లక్షల రూపాయల వరకు ప్రజాధనం ఖర్చవుతుందని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఉన్నతస్థానాల్లో వుండి పదవీ విరమణ చే సిన వారిని పదవీ విరమణ తరువాత సలహాదారులుగా తీసుకోవడం వల్ల ఉద్యోగార్థులకు సర్కారునుంచి తప్పుడు సంకేతం ఇచ్చినట్లవుతుందని ఆయన వెల్లడించారు. మీరు మాకు విధేయులుగా వుంటే పదవీ విరమణ చేశాక మీకు సలహాదారులుగా నియమించి కేబినెట్ హోదా ఇస్తామని ఉన్నతాధికారులకు సర్కారు చెబుతున్నట్లుగావుందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పదవీ విరమణచేసిన పలువురు చీఫ్ సెక్రటరీలు, డిజిపిలు సలహాదారులుగా నియమించబడ్డారని, 2015 మే రెండవ తేదీన సర్కారు జారీ చేసిన జిఓ నంబర్ 55 ప్రకారం ఇది చెల్లదని పద్మనాభ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జిఓను ప్రభుత్వమే ఉల్లంఘించించడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. ఎపిలో పెద్ద సంఖ్యలో సలహాదారులు నియమించడంపై ఆ రాష్ట్ర హైకోర్టు మందిపడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆ యన ఉదహరించారు. లెక్కకుమించిన మందిని సలహాదారులుగా నియమించుకుంటూ పోతే చివరకు కలెక్టర్లు, తహసీల్దార్లను కూడా సలహాదారులుగా నియమించాల్సి వుంటుందని ఎపి హైకోర్టు చెప్పడాన్ని ఆయన పేర్కొన్నారు. పదవీ విరమణచేసిన ఉన్నతాధికారులను సలహాదారులుగా నియమిస్తూ పోతే దాని ప్రభావం పాలనపై కచ్చితంగా వుంటుందని, దీనివల్ల చట్టబద్ధ పాలన, అవినీతికి అడ్డుకట్ట వంటివి కనుమరుగవుతాయని ఆయన తెలిపారు.

# సోమేష్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి : భట్టి



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త :** ఉద్యోగ విరమణ చేసిన సోమేష్‌కుమార్ కు మళ్లీ సిఎం ముఖ్య సలహాదారుడిగా నియమించడం సరికాదని, వెంటనే ఆయనను పదవి నుంచి తొలగించాలని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రంగారెడ్డిజిల్లా మామిడిపల్లి క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం పాదయాత్ర సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఐఎఎస్‌లు ఏ రాష్ట్రానికి కేటాయిస్తే అక్కడికి వెళ్లి పనిచేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని, అయితే సోమేష్‌కుమార్ ఏపీకి వెళ్లకుండా విఆర్ఎస్ తీసుకుని ముఖ్యమంత్రి వద్ద సలహాదారుడిగా చేరడంలో దురద్దేశం ఉందని ఆయన అన్నారు. ధరణి తతీసుకువచ్చిన తరువాత పార్ట్ బీలో ఉన్న భూములను దిగమింగడానికి ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు, భూబకాసురులకు సోమేష్‌కుమార్‌లాంటి అధికారులు ఉపయోగపడుతున్నారని ఆయన ఆరోపించారు. పేదలకు కాంగ్రెస్ ఎపార్టీ ఇచ్చిన భూములను ధరణి పేరుతో లాక్కుంటున్నారని, దానితో రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఒక్క ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనే 5 లక్షల కోట్ల రూపాయల విలువైన భూములు లాక్కున్నారని ఆయన వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దలు చేసే భూముల దోపిడీలోసూత్రధారి, పాత్రధారిగా సోమేష్‌కుమార్ వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. బ్యూరోక్రాట్స్ ప్రజలకు ఉపయోగపడే పథకాలను తీసు కురావడానికి ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని, అవినీతికి పాల్పడి ప్రజలను ఇబ్బందిపెట్టే విధంగా పథకాలు తీసుకురావద్దని ఆయన అన్నారు. సోమేష్‌కుమార్ సిఎస్‌గా ఉన్న సమయంలో ప్రైవేటు వ్యక్తులకు క్లియరెన్స్ చేసిన ప్రభుత్వ భూముల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తామని ఆయన వివరించారు. అవసరమైతే రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు చేస్తామని ఆయనఅన్నారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ ఉచ్చులోకి దింపుతున్నారని వ్యాఖ్యలు చేసిన మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస యాదవ్‌లు సెక్యూరిటీ లేకుండాయూనివర్శిటీలకు వెళ్లి వస్తే నిరుద్యోగుల బాధ ఏమిటో తెలుస్తుందని అన్నారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీగురించి మాట్లాడే స్థాయి తలసానికి లేదన్న విషయం గ్రహించాలని భట్టి విక్రమార్క విమర్శించారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శులను తొలగిస్తామనడం సరికాదు

### ప్రభుత్వంవారిని రెగ్యూలరైజ్ చేయాలి : బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 10,ప్రభాతవార్త::** గత 13రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను విధుల నుంచి తొలగిస్తామని అనడం సరికాదని ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుశత్వానికి ఇది నిదర్శనమని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు బుధవారం తెలంగాణ పంచాయితీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని బిసిభవన్‌లో పంచాయితీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. దీనికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ సెక్రటరీల సమ్మె న్యాయమైందన్నారు. వీరిని ఉద్యోగంలోకి తీసుకున్నప్పుడు మూడు సంవత్సరాల లో రెగ్యూలరైజ్ చేస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. తర్వాత జీవో 26ద్వారా మరో సంవత్సరం పొడిగించి ఉత్తర్వులు జారీ చేసి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఏఒక్కరినీ రెగ్యూలర్ చేయకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో పంచాయితీ రాజ్ కార్యదర్శులు సమ్మెకు వెళ్లడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి సమ్మె చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని తమ న్యాయమైన డిమాండ్లకై సమ్మె చేస్తే తప్పా అని అన్నారు. సిఎం కెసిఆర్ ఉద్యమాల ద్వారానే తెలంగాణ తెచ్చారని అదే ఉద్యమాలను అణిచివేయడం న్యాయమా అని ప్రశ్నించారు. మూడేళ్లపాటు రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఎన్నో ఒత్తిడులు ఎదర్కొంటూ సుమారు



తెలంగాణ పంచాయితీ సెక్రటరీ ఫెడరేషన్ ప్రతినిధులతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

50రకాల విధుల నిర్వహిస్తూ ఎన్నో జాతీయ అవార్డులు తీసుకురావడం జరిగిదన్నారు. వెంటనే సిఎం కెసిఆర్ స్పందించి జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యూలర్ చేస్తూ గ్రేడ్‌ఫోర్ ఉద్యోగులుగా గుర్తించి నాలుగు సంవత్సరాల సర్వీసును కలుపుతూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, నందగోపాల్, రాఘవ, జోషి, వేముల రామకృష్ణ, పగిడాల సుధాకర్, నీఃల్, తెలంగాణ పంచాయితీ సెక్రటరీ ఫెడరేషన్ నాయకులు ఆకారం సురేష్, కృష్ణంరాజు, గిరిబాబు, శ్రీనివాస్, వినయ్‌కుమార్, కిరణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

### పంచాయతీ కార్యదర్శులపై ఇంత కఠిననిర్ణయాలా?: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



ప్రభుత్వ ఉత్తర్వులను వినిపిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల,బ్యూరోప్రభాతవార్త :** పంచాయతీ కార్యదర్శుల విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని, జిల్లా స్థాయి క్యాడర్ పోస్టులని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొని, మళ్లీ క్యాడర్ నిర్ణయించలేదని రాష్ట్ర ప్రభుత్వం సాకు చెప్పడం విడ్డూరంగా ఉందని, పంచాయతీ రాజ్ శాఖ మంత్రికి చదువు వస్తదా, రాదా తెలువదని కానీ రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శికి చదువు రావాలే కదా..అని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వులను ఎమ్మెల్సీ చదివి వినిపించారు. రాజ్యాంగ నిబంధనల అనుగుణంగా నియామకం పొందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మూడేళ్లలో రెగ్యులరైజ్ చేయాల్సి ఉన్నా నాలుగేళ్లు గడిచినా అలా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘించి బెదిరింపులకు గురిచేస్తుందని జీవన్‌రెడ్డి ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన హక్కుల సాధనలో తోడుగా నిలుస్తామని జీవన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్లో పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వస్తే కాంట్రాక్ట్ వ్యవస్థ తొలగిస్తారని భావించినా నిరాశే ఎదురైందన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన కోరికలు తీర్చి, తప్పును సరిదిద్దుకోవాలని హితవు పలికారు. అలాగే జగిత్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీలో పనిచేసే కారోబార్లు, సఫాయి కార్మికులు చేపట్టిన నిరసనకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పిసిసి నేత బండ శంకర్, ఎంపిటిసి భూమారెడ్డి, జైనా ఎంపిటిసి కుంట సుధాకర్, కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండా మధు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, చందన, రాజు, శిరీష, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

### వ్యవసాయమంత్రిని కోరిన తెలంగాణ ఐక్యవేదిక అధ్యక్షుడు షేర్ నర్సారెడ్డి

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో ఈదురు గాలులతో పాటు అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఐక్య వేదిక అధ్యక్షులు శేర్ నర్సా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారీ ఈదురుగాలుల, అకాల వర్షాల కారణంగా మామిడి, నువ్వు, రవి, మొక్కజొన్న, ఎర్రజొన్న, కూరగాయాల పంటల పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. జరిగిన పంట నష్టాన్ని అధికార యంత్రాంగం వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్రసర్వే జరిపి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగు నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. నష్టపోయిన రైతలకు ఎకరానికి 20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఎస్ఐ, ఎఎస్ఐ పరీక్షల కీ నేడు విడుదల

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** రాష్ట్రపోలీసు శాఖలో జరుగుతున్న కొలు వుల భర్తీలలో భాగంగా ఇటీవల నిర్వహించిన ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టుల తుది రాత పరీక్షల కు సంబంధించిన ప్రాథమిక కీ గురువారం విడుదల కానుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పోలీసు నియామక మండలి పూర్తి చేసింది. ప్రాథమికకీ పై అభ్యంతరాలు వుంటే ఈ నెల 14వ తేదీ సాయం త్రం ఐదు గంటలలోపు తెలపాల్సి వుంటుంది. ఈ ప్రక్రియ ముగిసిన తరు వాత తుది ఫలితాలను విడుదలచేస్తారు. ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టులు 587 వుండగా తుది రాతపరీక్షలకు సుమారు 60వేల మంది వరకు హాజరయ్యారు.

## ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం చేయాలి

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతుల నుంచి పండిన ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం చేయాలంటూ వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈమేరకు ట్వీట్ చేశారు. తడిసిన వడ్లు కొనకుండా రైతన్నలను దగా చేస్తున్న సిఎం కెసిఆర్ సర్కారుపై మరొక్కసారి గళాన్ని వినిపించిన పార్టీ శ్రేణులందరికి పేరుపేరునా దన్యవాదాలు తెలిపారు. మిల్లర్లు, వ్యాపారుల మోసాలతో నష్టపోతున్న రైతన్నలను ఆదుకోకుండా మొద్దు నిద్రపోతున్న కెసిఆర్‌ను నిద్రలేపి, ప్రతి గింజ కొనేవరకు పోరాటం చేయాలన్నారు.

# టిడిపికి పూర్వవైభవం తీసుకురావాలి

### పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్



బుధవారం నర్సాపూర్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు లో మాట్లాడుతున్నటిడిపి పొలిటీ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, పక్కన నర్సాపూర్ ఇంచార్జీ వెంకటరమణారావు తదితరులు

**నర్సాపూర్, మే 10.ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని టిడిపి పొలిటీ భ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్‌లు అన్నారు. బుధవారం నర్సా పూర్ పట్టణంలోని సాయికృష్ణా గార్డెన్‌లో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మినీ మహనాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కాసాని వీరేశ్ లు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వర్గీయ ఎన్టీరామారావు అన్నారు. ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్టీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్టీఆర్ మొట్టమొదటగా వృద్ధాప్య ఫించన్లు, మహిళలకు ఆస్తిలో సగభాగం, 2 రూపాయిలకు కిలో బియ్యం, మహిళా యూనివర్సిటి, వైద్య ఆరోగ్య యూనివర్సిటి, ఏర్పాటు చేసి ప్రజలకు మంచి పరిపాలన అందించారని అన్నారు. ఢిల్లీలో తెలుగు ప్రజలను మదరాసి అనే వారని ఎన్టీఆర్ వచ్చిన అనంతరం తెలుగు ప్రజల ఖ్యాతిని ఇనుమడింప జేసి తెలుగు ప్రజలకు ఢిల్లీలో మంచి గుర్తింపు తెచ్చారని అన్నారు. అంతేగాక పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండలాల ఏర్పాటు, ప్రజల వద్దకు పాలన వంటి ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టాడన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్వర్యంలో హైద్రాబాద్ నగరం ఐటి రంగంలో ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు.

ఆనాటి అభివృద్ధి పనులే నేడు కనిపి స్తున్నాయని అన్నారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చి తెలంగాణాలోని 119అసెం బ్లీ నియోజక వర్గాల్లో 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నర్సా పూర్‌లో జరిగిన మినీ మహానాడులో 8 తీర్మానాలను చేశామని అట్టి తీర్మానాలను ఈనెల 27,28 తేదీల్లో రాజమండ్రిలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడులో అందరి ఆమోదంతో తీర్మానిస్తామని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు చరితరెడ్డి టిడిపి అధికార ప్రతినిధి జోత్స్న, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, టిడిపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏకె గంగాధర్‌రావు, మెదక్ పార్లమెంట్‌రీ అధ్యక్షులు ఇల్లందుల రమేష్, నియోజకవర్గ కన్వీనర్ హన్మంతు వెంకట రమణారావు, మెదక్ పార్ల మెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొల్చారం ఏ. మల్లేషంగౌడ్, కాసాని సాయన్న, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.





# రైతు బంధుకు నేటితో ఐదేళ్లు

### ఇప్పటి వరకూ రూ.65 వేల కోట్లు జమ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో ఒక వినూత్నమైన విప్లవాత్మకమైన పథకం రైతుబంధు' తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి నేటికి 5 సంవత్సరాలు పూర్తయింది. ఈ పథకం ప్రవేశపెట్టి బుధవారంతో ఐదేళ్లు పూర్తి కావడం విశేషం. తెలంగాణ సాధన కోసం కొట్లాడినప్పుడు తెలంగాణ నీటివసతులు, వ్యవసాయరంగం గురించిన బాధలు తెలిసిన నాటి తెలంగాణ ఉద్యమ నేత, రాష్ట్ర సాధకులు, నేటి ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చి రైతుల ఆత్మహత్యలులేని రాష్ట్రంగా చేయాలని నీటివసతిని ప్రతి ఎకరానికి ఇవ్వాలని, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వాలని కలలు కని వాటిని సాకారం చేశారు. అందుకే 2014లో తెలంగాణ రాగానే మొదటగా చెరువులు బాగు చేసుకొని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, కొత్త ప్రాజెక్టులు త్వరితగతిన నిర్మించి వారికి పెట్టుబడి సాయం అందిస్తే వ్యవసాయాన్ని పండుగ చేయవచ్చనే ఉద్దేశంతో రైతుబంధు పథకం ద్వారా పంట పెట్టుబడిని 2018లో మొదలు పెట్టారు. ఎకరానికి సంవత్సరానికి రూ.10వేలు చొప్పున ఇప్పటి వరకు 70 లక్షల మంది రైతులకు 10 విడతలో 65 వేల 500 కోట్ల రూపాయలను అందించారు. రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయం కింద జమ చేశారు. రైతులు ఒక్కో సీజనులోను లబ్దిపొందుతున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే మొదలు పెట్టిన ఈ పథకాన్ని ప్రపంచంలోనే అత్యంత ప్రభావితం చేసే పథకాలలో ఇదొక్కటని యుఎన్ఓ కీర్తించడం. భారత వ్యవసాయ రంగానికి పితామహుడైనే స్వామినాథన్ మెచ్చుకోవడం, ప్రముఖ వ్యవసాయ ఆర్థికవేత్త అశోక్ గులాటి లాంటి వాళ్లు బాగుందని చెప్పడం జరిగింది. అందుకే తెలంగాణ వ్యవసాయ రంగం భారత దేశానికితలమానికంగా తయారయ్యింది. ఆత్మహత్యలులేని రాష్ట్రంగా మారింది. పంటవిస్తీర్ణంలో 2014-15లో131.34 లక్షల నుంచి 2022-23లో 209 లక్షల ఎకరాలకు పెరగడం, వరి సాగుబడిలో 2014-15లో 15వ స్థానం నుంచి నేడు 2వ స్థానానికి చేరింది. పత్తి దేశంలోనే 2వస్థానంలో, మిర్చి ప్రథమ స్థానంలో ఉంది. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా 7000పైగా వరి ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. రైతుబంధు పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్రాలు పేరు మార్చి కొద్ది మేరకు అమలు చేశారు అంటే అది మనకు గర్వకారణం, ఇంతటి అద్భుతమైన పథకాన్ని రాష్ట్రరైతాంగానికి అందించిన సిఎం కెసిఆర్‌గారికి యావత్ తెలంగాణ రైతాంగం కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలంగాణ రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

## వడదెబ్బకు వృద్ధ రైతు మృతి

**పాపన్నపేట, మే 10, ప్రభాతవార్త:** వడదెబ్బతో ఓ వృద్ధ రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బెస్త భూపతి కాశయ్య (60) మత్స్యకార వృతితో పాటు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంటాడ న్నారు. వరి పంట కోతకు రావడంత గత రెండు రోజులుగా వరిని కోసే యంత్రం కొరకు మండు టెండను లెక్కచేయకుండా వ్యవసాయ క్షేత్రం వద్ద పడిగాపులుకాస్తూ ఉండటంతో బుధవారం ఒడ్డుపై నుంచి నడుస్తూ పంట పొలంలో పడి అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకుని కాశయ్యను కుటుంబ సభ్యులు పరిశీలించగా మృతి చెందినట్లు గుర్తించి లబోదిమో మంటూ రోధించారు. మృతుడికి భార్య గంగవ్వ, కుమారుడు హన్మంతులు ఉన్నారు.



కాశయ్య (ఫైల్ )

## వచ్చే ఎన్నికలలో డిపాజిట్లు రావు

### అధికారం కాంగ్రెస్‌దే: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ తెలంగాణ యువతకు భరోసా ఇచ్చేం దుకు వచ్చారని, దీనిపై బిఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మండిప డ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రి కెటిఆర్ కుటుంబపాలన గురించి మాట్లాడుతున్నారని, తెలంగాణలో ఏ పాలన జరుగుతుందో చూసుకోవాలన్నారు. నా జీవితం తెలంగాణాకే అంకితం అని చెప్పిన కెసిఆర్ కుటుంబం నుంచి ఎవరూరారు అని చెప్పి ఇప్పుడు మంత్రులుగా చెలామణి అవుతున్నారన్నారు. తెలంగాణలో మొదటి ముఖ్యమంత్రి దళితుడు అన్న హామిని తుంగలోతొక్కారన్నారు. ఒకశాతం కూడాలేని మీ సామాజికవర్గానికి అంత మంది మంత్రులు ఎలా అయ్యారన్నారు. మీ పాలన లో సామాజిక న్యాయం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. త్యాగాల కటుంబం గురించి మాట్లాడం సరికాదన్నారు. మీ కుటుంబం నుంచి తెలంగాణ కోసం త్యాగాలు చేశారా అంటూ ప్రశ్నించారు. మీరు బలిదానాలపై చేసిన వారి శవాలమీద నుంచి పాలన చేస్తున్నారన్నారు. రాజీవ్‌గాంధీ తీవ్రవాదాన్ని తరిమికొట్టే నేపథ్యంలో బలయ్యారన్నారు. మరోవైపు ప్రియాంక గాంధీ గురించి ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. దేశంలో ధనవంతుల కుటుంబంలో కెసిఆర్ కుటుంబం మాత్రమే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మీకు డిపాజిట్లు కూడా రావన్నారు. ప్రియాంకగాంధీ రాకతో ప్రజలలో కొత్త ఉత్సాహంవచ్చిందన్నారు. మేము ఇచ్చిన యూత్ డిక్లరేషన్‌తో మంచి స్పందన వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలో వస్తుందన్నారు.

## ఉత్తమ్‌తో సమావేశమైన ఆస్ట్రేలియా అంబాసిడర్

**హైదరాబాద్, మే 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఆస్ట్రేలియా అంబాసిడర్ బృందం సమావేశం అయింది. బుధవారం గాంధీ భవన్‌లో ఈ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గాంధీభవన్ నిర్మాణం అప్పటిలా శిలా ఫలకాలను పరిశీలించి, రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సమావేశంలో ఆస్ట్రేలియా హై కమిషనర్ బేరి ఓ ఫెరల్, కౌన్సిల్ జనరల్ సారా కిర్లే, జాక్ టేలర్‌లతో పాటు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌లు ఉన్నారు.

## జూనియర్ పంచాయితీ సెక్రటరీలను క్రమబద్ధీకరించండి

### సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన నల్గొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత 13 రోజులు నుంచి పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నారని, వారి డిమాండ్‌లను పరిగణలోకి తీసుకుని క్రమబద్దీకరణ చేయాలని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖ రాసారు. పంచాయతీ కారన్యదర్శుల సమ్మె కారణంగా గ్రామాల్లో అభివృద్ధి అడుగంటి పోయిందన్నారు. 2018 నూతన పంచాయతీరాజ్ చట్టం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం మూడేళ్ల ప్రొబేషన్ పిరియడ్‌తో 2019 ఏప్రిల్ 12న 9355 మంది పంచాయతీ కార్యదర్శులుగా నియమించి పలురకాల షరతులతో ఉద్యోగాల్లో తీసుకున్నారన్నారు. ప్రొబేషన్ కాలం ముగిసినప్పటికీ వారిని క్రమబద్దీకరణ చేయకపోవడం దారుణం అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలన్నారు.

## సలహాదారుల నియామకాలు రాష్ట్రానికి ప్రయోజనమేనా?

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం రిటైర్డ్ అయిన వారిని సలహాదారులుగా నియమించుకోవడం ఆనవాయితీగా మారిందని, అయితే ఈ నియామకాలవల్లన రాష్ట్రానికి ప్రయోజనం కలిగిస్తున్నాయా? లేదంటే పాలనలో మెరుగులు దిద్దడానికి ఏమైన ఉపయోగపడుతున్నాయా? అని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రిటైర్డ్ అయిన అధికారులు కేవలంపొలిటికల్ నామినేషన్‌గానే మిగిలిపోయా రన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా దివాళా తీసింది.

# కీర్తి చక్ర, శౌర్యచక్ర అవార్డుల ప్రదానం



న్యూఢిల్లీ, మే 10: విధి నిర్వహణలో అద్వితీయమైన ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకుగాను సైనిక, పారా మిలటరీ, పోలీసు విభాగాల సిబ్బందికి భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్ అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులు ప్రదానం చేశారు. 8 కీర్తిచక్ర అవార్డులు, 29 శౌర్యచక్ర అవార్డులు ఈ సందర్భంగా అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం జరిగినట్లు రక్షణ మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పలువురు ఇతర కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కుమార్తెల పెళ్లి సంబంధం పేరిట విశ్రాంత ఉద్యోగికి రూ.26 లక్షలు టోకరా వేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త: సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఆగడం లేదు. సైబర్ నేరస్తుల గోల్‌మాల్ కార్యకలాపాలపై పోలీసులు ఆయా ప్రాంతాల ప్రజలను ఎంతగా అప్రమత్తం చేస్తున్నా మోసపోతున్న వారి సంఖ్య తగ్గడం లేదు. తాజాగా సికింద్రాబాద్‌లో నివసించే ఓ విశ్రాంత ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు ఆయన ఇద్దరు కుమార్తెల వివాహాల పేరిట ఏకంగా 26 లక్షల రూపాయలు టోకరా వేసిన ఉదంతం వెలుగు చూసింది. సికింద్రాబాద్‌లో నివసించే ఓ విశ్రాంత ఉద్యోగికి ఇద్దరు కుమార్తెలు వున్నా రు. ఇందులో పెద్ద కుమార్తెకు ఆయన వివాహ సంబంధం చూడసాగాడు. ఈ క్రమంలో ఆయన తన సామాజిక వర్గానికి చెందిన మ్యాట్రిమోనియల్ వెబ్ సైట్‌లో వివ రాలను వుంచి సంబంధాలు వెతుకుతున్న తరుణంలో అమెరికా పెళ్లి సంబంధం వుందంటూ ఓ సైబర్ నేరగాడి నుంచి ఫోన్ వచ్చింది. మీ కుమార్తె నా కుమారుడికి మ్యాచ్ అవుతుందని సదరు సైబర్ నేరగాడు విశ్రాంత ఉద్యోగితో ఫోన్‌లో మాట్లాడి మాటలు కలిపాడు. మరుసటి రోజు మీ చిన్న కుమార్తె మా అన్నయ్య కుమారుడికి ఇస్తే ఇద్దరు కూతుళ్లు ఒకేచో ఆనందంగా వుంటారని మరింతగా మాటలు కలిపాడు. దీని తరువాత వారం పది రోజుల పా టు సైబర్ నేరగాడు సదరు విశ్రాంత ఉద్యోగితో నిత్యం మాటలు కలుపుతూ తన కుమారుడు అమెరికా వెళ్లేందుకు డబ్బులు కావాలని అడిగాడు. దీంతో పాటు ఇద్దరు కుమార్తెల నిశ్చితార్థం ఒకేసారి పెట్టుకుం దామని నమ్మించాడు. ఇందుకోసం 26 లక్షల రూపాయలు కావాలని సదరు నేరగాడు కోరగా ఇదంతా నిజమని నమ్మిన విశ్రాంత ఉద్యోగి ఆ డబ్బులు ముట్టచెప్పాడు. అయితే కొన్ని రోజుల తరువాత తనతో సంబంధం కలుపుకున్న వ్యక్తి మాట్లాడక పోవడంతో మ్యాట్రిమోనియల్ సైట్ నిర్వాహకులను సంప్రదించగా మీతో మాట్లాడిన వ్యక్తితో మాకు ఎలాంటి సంబంధం లేదని వారు చెప్పారు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన విశ్రాంత ఉద్యోగి దీనిపై సిటీ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు సైబర్ నేరగాళ్ల కోసం వేట మొదలు పెట్టారు.



సభలో ప్రసంగిస్తున్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తదితర అతిథులు

## ధరణితో రైతులనోట్లో మట్టిగొట్టిన సోమేష్‌కుమార్ చీఫ్ అడ్వైజరా?

### ధ్వజమెత్తిన బిఎస్పీ రాష్ట్ర చీఫ్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్ (నాంపల్లి), మే 10 ప్రభాతవార్త : తెలంగాణలో లక్షలాదిమంది రైతుల నోట్లో మట్టిగొట్టి ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిన సోమేష్‌కుమార్‌ను ప్రజలను ముంచే ఇంకేమి ఐడియాలివ్వడానికి ముఖ్యసలహాదారుగా నియమించుకున్నావని సిఎం సలహాదారుగా సోమేష్‌కుమార్‌ను నియమించడంపై తెలంగాణ రాష్ట్ర బిఎస్పీ రాష్ట్రాధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ధ్వజమెత్తారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వానికి ఎంతోమంది సలహాదారులున్నారని, వాళ్లేమి సలహాలిస్తున్నారో, ఇచ్చినా పాటించే స్థితిలో ఉన్నావా... వీళ్లతోనే సాగిస్తారా అని ఘాటుగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌కు ప్రభుత్వ సర్వీసు నుండి విఆర్‌ఎస్ తీసుకున్న తర్వాత ఆయన భవిష్యత్ కార్యాచరణపై అనేక ప్రచారాలు సాగుతుండగా అందుకు భిన్నంగా సీఎం కెసిఆర్ తన ముఖ్యసలహాదారుగా మే 9వ తేదీ నుండి 3 సంవత్సరాల పాటు కొనసాగేవిధంగా సీఎస్ శాంతికుమారిచే ఉత్తర్వులు జారీచేయించి కేబినెట్ హోదా కల్పించడం జరిగింది. అనంతరం ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 2013లో తెలంగాణ వస్తే సమ్మెలుండవన్న కెసిఆర్ ఇప్పుడు ఉద్యోగులపై నిరంకుశ వైఖరి అవలంభిస్తున్నారని, జెపి ఎస్‌లను ప్రభుత్వం ఉగ్రవాదులుగా చూస్తున్నదని ఆవేదన వ్యక్తపరిచారు. వారికి బిఎస్పీతోపాటు ఇతర రాజకీయ పార్టీలు మద్దతు తెలిపినా ప్రభుత్వం విఆర్‌ఏ, ఆర్టిజన్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు వంటి ఉద్యోగులపై ఎలా ఉక్కుపాదం మోపారో బిపిఎస్‌లను అణచివేయాలని చూడడం హేయమన్నారు. ఎవరిని ఉద్యోగం నుండి తొలగించినా ఊరుకోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ డా. వెంకటేష్ చౌహాన్, అధికార ప్రతినిధి డా. సాంబశివగౌడ్, అరుణ, రాష్ట్ర కోశాధికారి ఎల్లన్న, సెక్రటరీ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ 10వ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విజయభేరి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10: తెలంగాణ ప్రభుత్వం 2022-23 విద్యా సంవత్సరానికి నిర్వహించిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీచైతన్య నుంచి 1048 మంది విద్యార్థులు 10/10 జిపిఏను సాధించి విజయభేరి మ్రోగించారని శ్రీచైతన్యస్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. అదేవిధంగా 9.8 జిపిఏ ఆపైన సాధించిన విద్యార్థులు 2057 మంది, 3788 మంది విద్యార్థులు 9.5 జిపిఏ ఆ పైన సాధించారని ఆమె తెలిపారు. అదే విధంగా శ్రీచైతన్య స్కూల్ ఓవరాల్ జిపిఏ 10కి గాను 9.2, ఓవరాల్ పాస్ 98.4 శాతం,100 శాతం పాస్ అయిన బ్రాంచ్‌లు 63 అని, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్ట్‌లలో 11,168 మంది విద్యార్థులు 10 పాయింట్స్ సాధించారని ఆమె తెలిపారు. శ్రీచైతన్య సాధించిన 10/10 జిపిఏ 1048 మంది విద్యార్థుల సంఖ్యకు మరే ఇతర ఒక్క విద్యాసంస్థ దరిదాపులలో కూడా లేదు. శ్రీచైతన్య సాధించిన ఇంతటి ఘన విజయాలను దరిదాపుల్లో కూడా మరే ఇతర విద్యా సంస్థ లేదు, అన్ని విభాగాల్లో కూడా శ్రీచైతన్యయే స్టేట్ నెం.1 అని మరోసారి నిరూపించింది. అదే విధంగా గ్రేడ్ పాయింట్స్ అయినా లేక మార్కులైనా పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రమేదైనా ఎల్లప్పుడూ శ్రీ చైతన్యనే నెం.1 స్థానంలో నిలుస్తుందని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రెసిడెన్షియల్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సి-బ్యాచ్, ఐపిఎల్, ఎంపిఎల్, ఐకాన్, సీ-బ్యాచ్, సిఐపిఎల్, మెడికాన్, టెక్నో వంటి పటిష్టమైన అకాడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్ అంకిత భావంతో పనిచేసే అధ్యాపకుల వల్ల మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని సీమ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.




# తెలంగాణ పారిశ్రామికంగా నంబరు వన్‌కు పోలీసు శాఖే కారణం

## ఉత్తమ ప్రతిభావంతులైన 281మంది పోలీసు అధికారులకు అవార్డులు, ప్రత్యేక సేవా పతకాల ప్రదానం చేసిన హోంమంత్రి అలీ

హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 10 ప్రభాతవార్త : దేశంలో 29వ రాష్ట్రమైన తెలంగాణ చిన్నది, కొత్తదే అయినా దేశంలో పారిశ్రామిక, తదితర అన్నిరంగాల్లో నంబరు వన్‌గా ఎదగడానికి మూలకారణం తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖనేనని, రాష్ట్రమేర్పడిన తర్వాత నుండి నేటి వరకు రాష్ట్రంలో సంపూర్ణ శాంతిభద్ర తలను, దోపిడీలు దౌర్జన్యాలు అరికడుతూ అన్నివిధాలా సజావుగా సాగేవిధంగా రాష్ట్రాన్ని ప్రశాంత వాతావరణంతో కాపాడుతుండడం వల్ల దేశ విదేశాల నుండి ఎన్నో కంపెనీలు, పరిశ్రమలు, సంస్థలు రాష్ట్రానికి తరలిరావడమే కాక పెద్దయెత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని, తద్వారా ఎంతోమంది ఉపాధి కూడా లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల శాఖామంత్రి మహ్మద్ మహ్మూద్‌అలీ అన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరచే పోలీసు అధికారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన పలు అవార్డులు, ప్రత్యేక సేవా సేవాపతకాల ప్రధానోత్సవం బుధవారం మధ్యాహ్నం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి మహ్మద్ మహ్మూద్ అలీ, విశిష్ట అతిథి తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్‌తో కలిసి ఆయా అవార్డులు, పతకాలను పొందిన




హోంమంత్రి మహ్మూద్‌అలీ నుండి అతి ఉత్కృష్ట సేవాపథకాలు అందుకుంటున్న అంజనీకుమార్

ప్రతిభావంతులైన పోలీసు అధికారులకు అందించి అభినందించారు. ఇందులో భాగంగా అతి ఉత్కృష్ట సేవాపథకాలు 2022కుగాను 30మంది పోలీసు అధికారులకు, ఉత్కృష్ట సేవాపతాలు 2022కుగాను 28మందికి, అసాధారణ అసూచన కుశలత పథకాలను 7గురికి, పరిశోధనలో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి కేంద్ర హోంమంత్రి మెడల్స్ 8మందికి, ట్రైనింగ్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి కేంద్ర హోంమంత్రి మెడల్స్ 11 మందికి, శౌర్యపథకం 2022కుగాను 11మందికి, మహోన్నత సేవాపథకం 2022కుగాను 7గురు పోలీసు అధికారు లకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఉత్తమ సేవాపథకం 2019కుగాను 84మంది పోలీసు అధికారులకు, ఆంత్రిక్ సురక్ష సేవా పథకం 2019కుగాను 67మంది పోలీసు అధికారులకు, ఆంత్రిక్ సురక్ష సేవాపథకం 2021కుగాను 28మంది పోలీసు అధికారులకు అందజేశారు. నేడు పతకాలను అందు కున్న వారిలో రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ అతి ఉత్కృష్ట సేవాపథకం, రాజీవ్‌రతన్ అతి ఉత్కృష్ట సేవాపథకం, సి.వి.ఆనంద్ అతి ఉత్కృష్ట సేవాపథకం, వి.వి.కమలా సన్‌రెడ్డి అతి ఉత్కృష్ట సేవాపథకం, హైదరాబాద్ ఐజి వి.శివశంకర్ 2021కిగాను అసాధాకరణ ఆసూచన కుశలత పతకంతోపాటు అడిషనల్ డిజిలు ఇద్దరు, ఐజిలు ఇద్దరు, డిఐజిలు ఒకరు, ఎస్పీలు ఇద్దరు, అడిషనల్ ఎస్పీలు 5గురు, డిఎస్పిలు 22మంది ఉన్నారు. వీరితోపాటు 39మంది ఇన్‌స్పెక్టరులు, 57మంది ఎస్ఐలు, 31మంది ఎఎస్ఐలు, 22మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 96మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హోమ్‌శాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్, ఏసిబి డిజి రవిగుప్త, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రాజీవ్‌రతన్, కమిషనర్ ఆఫ్ పోలీసు సి.వి.ఆనంద్, అడిషనల్ డిజిలు షీకాగోయల్, స్వాతిలక్రా, సి.విజయకుమార్, సంజయ్‌కుమార్, వి.వి.కమలాసన్‌రెడ్డి, రాచకొండ, సైబరాబాద్ కమిషనర్లు తదితర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హెచ్‌యుటి ఉగ్రవాదుల అరెస్టులో కొత్త కోణం

## నగరంలో పట్టుబడ్డ ఆరుగురిలో ముగ్గురు మత మార్పిడి అయినట్లు వెల్లడి

హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన హిజ్బ్ ఉత్ తహ రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదుల కార్యకలాపాలలో కొత్త కోణం వెలుగు చూసింది. ఈ సంస్థకు చెందిన ఆరుగురు హైదరాబాద్‌లో పట్టుబడడం తెలిసిందే. ఇందులో ఐదుగురు మంగళవారం ఒకతను బుధవారం పట్టుబడడం విదితమే. కాగా పట్టుబడ్డ ఆరుగురిలో ముగ్గురు ఉగ్రవాదులు హిందూమతం నుంచి ముస్లిం మతంలోకి మారినట్లు తాజాగా వెలుగు చూసింది. వీరిలో భోపాల్‌కు చెందిన మహమ్మద్ సలీం (ఇతను నగరంలోని వైద్య కళాశాలలో ఓ కీలక విభాగానికి హెచ్‌ఓడిగా వున్నాడు)తో పాటు ఒడిషాకు చెందిన అబ్దుల్ రెహమాన్ (ఇతను నగరంలోని ఓ బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్నాడు), పాత బస్తీకి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ అబ్బాస్‌లు జన్మతా హిందువులు అయినప్పటికీ మత ం మార్చుకుని ముస్లిం మతంలోకి మారినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. వీరు ఎందుకు మతం మారారు...? దీని వెనుక ఎవరున్నారు...? కేవలం ఉగ్రవాద స ంస్థలో చేరేందుకే వీరు మతం మారారా...? మరేదైనా కారణాలు వున్నాయా...? అనే విషయమై మధ్యప్రదేశ్ పోలీసులతో పాటు తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇదే విషయమై కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు సైతం హైదరాబాద్ వచ్చి దీనిపై రెండు రాష్ట్రాల పోలీసులతో మాట్లాడి వివరాలను సేకరించారు. కాగా హైదరాబాద్‌లో పట్టుబడ్డ ఆరుగురు ఉగ్రవాదులతో పాటు ఇంకా ఎవరైనా వున్నారా...? వీరికి ఎవరైనా అనుచరులు వున్నారా...? అనే కోణంలో వి చారణ సాగుతోంది.

**కోటలా వున్న సల్మాన్ ఇల్లు:** ఇదిలావుండగా హెచ్‌యుటికి చెందన సలాం అలియాస్ సల్మాన్ (27) అనే మరో ఉగ్రవాది బుధవారం పట్టుబడగా శివార్లలోని జవహర్‌నగర్‌లో గల బాలాజీ నగర్ లో గల ఇతని ఇల్లు ఓ కోటలా వుండడం పోలీసులను సైతం ఆశ్చర్య పరిచింది. పెద్ద ఇంటిని నిర్మించుకున్న ఇతను తన ఇంటి చుట్టూ ఎత్తైన గోడను నిర్మించుకుని దానిపై గాజు పెంకులు అమర్చి ఎవరూ గోడ దూకి రాకుండా భారీ ఏర్పాట్లు చేసుకున్నాడు. దీంతో పాటు ఇంటి చుట్టూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకున్నాడు. ఇంటి పరిసరాలలోకి ఎవరు వచ్చినా దూరం నుంచే గమనించే వీలుండేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాడు. ఇతని ఇ ంటికి కొద్ది దూరంలో అంతా అటవీ ప్రాంతం కావడం తో ఇక్కడికి ఎవరూ పెద్దగా రారు. ఇదే సమయంలో ఇక్కడ జన సంచారం కూడా పెద్దగా వుండదు. సరిగ్గా ఈ క్రమంలోనే సల్మాన్ ఈ ప్రాంతంలో ఓ ఇంటిని నిర్మిం చుకుని హైదరాబాద్ కేంద్రంగా హెచ్‌యుటి కార్యకలాపాలను సాగిస్తున్నట్లు పోలీసులు తేల్చారు. ఇతని ఇంట్లో మారణాయుధాలు పట్టుబడినట్లు సమాచారం. ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించడం లేదు.



## రాష్ట్ర గీతకార్మిక సహకార ఆర్థిక సంస్థ చైర్మన్‌గా పల్లె రవికుమార్‌గౌడ్ బాధ్యతల స్వీకారం

హైదరాబాద్, మే 10,ప్రభాతవార్త: రాష్ట్ర గీతకార్మిక సహకార ఆర్థిక సంస్థ చైర్మన్‌గా పల్లె రవికుమార్‌గౌడ్ బుధవారం బాధ్యలు స్వీకరించారు. మాసబ్ ట్యాంక్‌లో దామోదర సంజీవయ్య సంక్షేమభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి హోంమంత్రి మహమూద్‌అలీ, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, ఎక్సైజ్‌మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు బుడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు గాదరి కిశోర్ , కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశంతోపాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఉద్యమ నాయకులైన ప్రతిఒక్కరికీ సిఎం కెసిఆర్ అవకాశం కల్పిస్తున్నారనడానికి పల్లె రవికుమార్‌గౌడ్ నియామకమే నిదర్శనమని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తనకులబంధువులకు సేవ చేసే అకవాశం రావడం పల్లె రవి అదృష్ట మని ఆయనకు తనసహాకరం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ కులవృ త్తులను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నారన్నారు. కుల వృత్తులను గౌరవించిన ప్రభుత్వం తమదేనని తెలిపారు. రాబోయే రోజుల్లో గీత కార్మికుల రక్షణ కోసం అన్ని చర్యలు చేపడతామన్నారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పల్లెరవి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇతర జర్నలిస్టులను కలుపుకుని ,తెలంగాణ జర్నలిస్టుల ఫోరం పేరుతో జర్నలిస్టుల ఐక్య పోరా టానికి పల్లె కృషి చేశారని గుర్తుచేశారు. నల్గొండ జిల్లా అభివృద్ధిలో ఆయన సేవలను తప్పకుండా వినియోగించుకుంటామని అన్నారు. చైర్మన్ పల్లెరవి మాట్లాడుతూ తనకు ఈఅవకాశం కల్పించిన సిఎం కెసిఆర్‌కు ,సహకరించిన మంత్రులు కెటిఆర్, వి.శ్రీనివాస్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి తనకు అప్పగించిన బాధ్యతను, కర్తవ్యాన్ని చిత్తశుద్ధి,నిబద్ధతతో నిర్వహిస్తానని పేర్కొన్నారు.

# సొంతగడ్డపై ఢిల్లీని చిత్తుచేసిన చెన్నై సూపర్‌కింగ్స్

## 27 పరుగుల తేడాతో ఢిల్లీకేపిటల్స్ ఓటమి

చెన్నై: ఐపిఎల్ 2023 సీజన్‌లో 55వ మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. ముందు బౌలింగ్‌లో ఢిల్లీకేపిటల్స్ జట్టుసభ్యులు రాణించినా పోటీ జట్టు చెన్నై సూపర్‌కింగ్స్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ కేపిటల్స్ బౌలర్లకు చెక్‌పెట్టారు. స్పిన్‌కు అత్యంత సహకారిగా ఉన్న చేపాక్ స్టేడియంలో ఢిల్లీ బ్యాటర్లు కష్టపడాల్సిందే. చేపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో బుధవారం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 167 పరుగులుచేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన ఢిల్లీకేపిటల్స్ ఎనిమిది వికెట్ల నష్టానికి 140 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో సూపర్‌కింగ్స్ 27 పరుగులతో విజయం సాధించింది. చెన్నై బ్యాటర్లలో శివమ్‌దూబె 12 బంతుల్లో 25 పరుగులుచేసాడు. మూడు సిక్సర్లు కూడా రాబట్టాడు. రుతురాజ్‌గైక్వాడ్ 18 బంతుల్లో నాలుగుఫోర్లతో 24 పరుగులుసాధిస్తే అంబటిరాయుడు 17 బంతుల్లో 23 పరుగులు చేసాడు. ఒకఫోర్, మరోసిక్సర్‌కూడా సాధించాడు. చివరిలో జడేజా 16 బంతుల్లో 21 పరుగులుచేస్తే కెప్టెన్ కూల్ ధోనీ తొమ్మిది బంతుల్లో 20 పరుగులుచేసి మెరుపులు మెరిపించాడు. ఢిల్లీ బౌలర్లలో మిచెల్‌మార్ష్ మూడు వికెట్లు తీసి దుమ్మురేపాడు. అక్షర్‌పటేల్ రెండు వికెట్లతో సత్తాచాటాడు. ఖలీల్ అహ్మద్, లలిత్‌యాదవ్, కుదల్దీప్ యాదవ్‌లకు తలో వికెట్ దక్కింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చెన్నైకి ఢిల్లీ స్పిన్నర్లు సవాల్ విసిరారు. స్పిన్‌ఫ్రెండ్లీ పిచ్ చేపాక్‌లో చెన్నై ఓపెనర్లు ఆరంభంలో వ్యూహాత్మకంగా ఆడారు. వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. కాన్వే యాంకర్‌రోల్ కొనసాగించాడు. రుతురాజ్ గైక్వాడ్ దూకుడుగా ఆడాడు. అయితే ఇద్దరి జోరుకు అక్షర్‌పటేల్ బ్రేకులువేసాడు. 10 పరుగులుచేసిన డేవాన్ కాన్వేను ఎల్బీగా ఔట్‌చేసి మొదటి వికెట్ సాధించాడు. దీనితో 32 పరుగులవద్ద తొలివికెట్ కోల్పోయిన చెన్నై సూపర్‌కింగ్‌స ఆకాసేపటికే రుతురాజ్‌గైక్వాడ్ ఔట్ అవడంతో చెన్నైకు షాక్ తగిలింది. ఈసారికూడా చెన్నైని అక్షర్‌పటేల్ దెబ్బతీసాడు. 24 పరుగులుచేసిన రుతురాజ్ అక్షర్‌బౌలింగ్‌లో అమన్‌కి క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. దీనితో 49 పరరుగులవద్ద రెండో వికెట్‌ను చెన్నై నష్టపోయింది. ఇక మొయిన్ ఆలీ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు.ఏడు పరుగులుచేసిన ఆలీని కుల్దీప్ యాదవ్ పెవిలియన్ బాటపట్టించాడు. దీనితో 64 పరుగులవద్ద మూడో వికెట్ కూడా నష్టపోయింది. రహానె కూడా 21 పరుగులుచేసి లలిత్‌యాదవ్ బౌలింగ్‌లో క్రీజును వీడాడు. 77 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన చెన్నైఇ శివమ్‌దూబె ఆదుకున్నాడు. ఈ పవర్ హిట్టర్ సిక్సర్లతో కాసేపు చెన్నై స్పిన్నర్లను భయపెట్టాడు. మూడు సిక్సర్లసాయంతో 12 బంతుల్లోనే 25పరుగులుచేసాడు. రాయుడుతో కలిసి ఐదో వికెట్‌కు 36 పరుగుల కీలక భాగస్వామ్యం నిర్మించాడు. అయితేప్రమాదకరంగా మారుతున్న శివమ్ దూబేను మిచెల్ మార్ష్ ఔట్‌చేసాడు. దీనితో 113పరుగులవద్ద ఐదో వికెట్



నష్టపోయింది. తర్వాత క్లాసీషాట్లతో కాసేపు అలరించిన రాయుడిని ఖలీల్‌అహ్మద్ ఔట్‌చేసాడు. ఖలీల్ బౌలింగ్‌లో 23పరుగులుచేసినరాయుడు రిపల్ పటేల్‌కు క్యాచౌట్ అయ్యాడు. అయితే చివరిలో దోనీ జడేజా మెరుపులు మెరిపించారు. ఇద్దరిధాటికి చెన్నై సూపర్‌కింగ్స్‌మంచి స్కోరుసాధించింది. లక్ష్యఛేదనలో ఢిల్లీకేపిటల్స్ 140 పరుగులకే పరిమితం అయింది. ఢిల్లీ జట్టు బ్యాటర్లలో రిలీ రుస్సో 37 బంతుల్లో 35 పరుగులుచేసాడు. మనీష్ పాండే 29 బంతుల్లో 27 పరుగులుచేస్తే చివరిలో అక్షర్‌పటేల్ 12 బంతుల్లో 21పరుగులుసాధించి మెరుపులు మెరిసినా అప్పటికే ఓటమి ఖరారయింది. చెన్నై బౌలర్లలో పతిరణ మూడు వికెట్లతో దుమ్మురేపాడు దీపక్ చాహర్ చెరో రెండు వికెట్లతో సత్తా చాటాడు. రవీంద్రజడేజా ఒక వికెట్ సాధించాడు. ఢిల్లీకేపిటల్స్‌లో ఆదిలోనే కెప్టెన్ వార్నర్ డకౌట్ అయ్యాడు. ఖాతా తెరవకుండానే తొలివికెట్‌ను ఢిల్లీనష్టపోయింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్‌కాసేపు మెరిసాడు. రెండు సిక్సర్లు ఒకఫోర్‌సాయంతో 11 బంతుల్లోనే 17 పరుగులుచేసాడు. అయితేప్రమాదకరంగా మారుతున్న సాల్ట్‌ని దీపక్‌చాహర్ ఔట్‌చేసాడు. కాసేపటికే మిచెల్‌మార్ష్ ఐదుపరుగులకే ఔట్ అయ్యాడు. దీనితో 25 పరుగులకే మూడు వికెట్లుకోల్పోయిన ఢిల్లీకి కష్టాలు కొనసాగాయి. ఈసమయంలోనే ఢిల్లీని మనీష్,రుస్సోలు ఆదుకున్నారు. ఇద్దరూ 50 పరుగులకుపైగా భాగస్వామ్యం తెచ్చారు. మనీష్‌ను చెన్నై బౌలర్ మతీషా పతిరణ బ్రేకులువేసి పెవిలియన్‌కు పంపించాడు. మనీష్ 29 బంతుల్లో 27 పరుగులు చేసాడు. తర్వాత రిలీ రుసో కూడా ఔట్ అయ్యాడు. రుసోను జడేజా ఔట్‌చేసాడు. 89 పరుగులవద్ద ఐదు వికెట్లుకోల్పోయింది. క్రమేపీ చేయాల్సినరన్‌రేట్ పెరుగుతూ పోయింది. చివరిలో అక్షర్‌పటేల్ మెరుపులు మెరిపించినా అప్పటికే ఢిల్లీకి ఓటమి తేలిపోయింది. 12 బంతుల్లో 21పరుగులుచేసిన అక్షర్‌ను పతిరణ ఔట్‌చేసాడు. చివరి రెండు ఓవర్లలో చెన్నై 48పరుగులుచేయాల్సినపరిస్థితి వచ్చింది. చివరి రెండు ఓవర్లుకూడా చెన్నై బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఢిల్లీకి ఓటమి తప్పలేదు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో సత్తా చాటిన బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్స్ విద్యార్థులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10: ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్స్ విద్యార్థులు తమ సత్తా చాటారు. 1890 విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 99శాతం ఉత్తీర్ణత సాధించారు. 117 మంది 10 జిపిఏ సాధించగా 612 మంది ఏ1 గ్రేడు, 408 మంది ఏ1 2 గ్రేడు, మిగిలిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్,ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈవిద్యాసంస్థల లో విద్యనభ్యసించి గత 37 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలిచారు.అలాగే , ఈ సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన ఈ విద్యార్థులు కూడా ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ ప్రసాద్ రావు, ప్రధానోపాధ్యాయురాలు వేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ శాఖ

ఫారం-VII
(ప్రాథమిక డిక్లరేషన్)

భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013
(కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) రూల్ (25)(1)) అనుసరించి)

నెం. బి2/895/2022 తేది : 06.05.2023

భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం, 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25(1) ప్రకారం రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల మండలం మరియు గ్రామములోని విస్తీర్ణం ఎ.1.01గుం.ల భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా మార్గాంతరం రోడ్ నిర్మాణం కలెక్టర్ ఆఫీసు మరియు డిస్ట్రిక్ట్ పోలీసు ఆఫీసు కాంప్లెక్స్, సిరిసిల్ల కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని జిల్లా కలెక్టర్, రాజన్న సిరిసిల్లగారు భావించినందున, భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం, 2013 (చట్టం 30/2013).

కావున, ఈ దిగువ చూపిన షెడ్యూల్ నందు తెలిపిన ఎ.1.01 గుంటల భూమికి కొంచెం ఎక్కువగాగాని, తక్కువగా గాని ఇట్టి భూసేకరణ చట్టంలోని సెక్షను 19(1) ప్రకారము డిక్లరేషన్ జారీచేయనైనది. ఇట్టి భూమి మరియు భూయజమానుల వివరములు ఈక్రింద తెలిపిన విధంగా ప్రకటించనైనది.

షెడ్యూల్

గ్రామము పేరు : చీర్లవంచ మండలము : తంగళ్ళపల్లి

| క్రమ సంఖ్య | సర్వే నెంబరు | (భూమి రకం (ఖుష్కి/తరి) భూమి విధం (పట్టా/ప్రభుత్వ/ఇనాం) | భూ సేకరణ చేయు విస్తీర్ణం | పట్టేదారు/ అనుభవదారు పేరు మరియు తండ్రి లేదా తల్లి పేరు | ఇతర వివరములు (బావులు, నిర్మాణములు, చెట్లు వగైరా) |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | 98 | పట్టా భూమి /ఖుష్కి | 0.19 1/2 | జడల బాలయ్య తండ్రి: నర్సయ్య | మామిడి చెట్లు-15 జామ చెట్టు-01, సపోట చెట్టు-01 |
| | | | 0.10 5/8 | దుమాల శ్రీకాంత్ తండ్రి: సత్తయ్య | మామిడి చెట్టు-01 |
| | | | 0.00 3/8 | ఎర్రం విజయరామరాజు తండ్రి: వెంకట్రాజం | - |
| 2 | 101 | పట్టా భూమి /ఖుష్కి | 0.10 1/2 | ఎర్రం విజయరామరాజు తండ్రి: వెంకట్రాజం | పమోయిల్ ప్లాంట్-13 |
| | | మొత్తము విస్తీర్ణం | 1.01 | | |

ప్రతిపాదిత భూసేకరణ చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013)లోని సెక్షన్ 15(1) ప్రకారం సంబంధిత భూ యజమానుల నుండి అభ్యంతరములు స్వీకరించి, సెక్షన్ 15(2) క్రింద విచారణ కొరకై అవకాశం కల్పించి, సెక్షన్ 15(3) క్రమం పరిష్కరించబడి, సెక్షన్ 19(1) భూసేకరణ చట్టం, 2013 (కేంద్ర చట్టం 30/2013) ప్రకారం డిక్లరేషన్ జారీచేయబడుతున్నది.

ఇట్టి భూసేకరణ క్రింద తక్కువ మొత్తములో భూమిని సేకరించుట వలన ఏ వ్యక్తి కూడ జీవనోపాధి కోల్పోలేదు మరియు ఏ ఒక్క కుటుంబము కూడా నిర్వాసితులు కాలేదు. కావున ఏ కుటుంబమునకు కూడా ఇట్టి భూసేకరణ క్రింద పునరావాసం మరియు పునరుపాధి కల్పన వర్తించదు.

ప్రతిపాదిత భూసేకరణ భూమిలో బొగ్గు, ఇనుము, స్లేటు మరియు ఇతరత్రా ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాను మరియు వివరములు ఏదేని పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో రెవిన్యూ డివిజినల్ అధికారి, సిరిసిల్లగారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజినల్ అధికారి, సిరిసిల్ల
సం/- అదనపు కలెక్టర్ రాజన్న సిరిసిల్ల
సం/- జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల

DIPR NO: 203/LA/PP/Advt/Pub/2023-24


# తెలంగాణ ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో నారాయణ స్కూల్స్ విజయదుందుభి!

## అన్ని బ్రాంచీల సీఓ విద్యార్థుల్లో 17.5శాతం విద్యార్థులకు 10/10 జి.పి.ఏ.

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10: తెలంగాణ ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో నారాయణ హవా కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో పైచేయి సాధించారు. నారాయణ సీఓ విద్యార్థుల్లో 17.5శాతం,ఒలింపియాడ్ విద్యార్థుల్లో 10.1శాతం ఓవరాల్ స్కూల్స్ నుంచి 9శాతం మంది విద్యార్థులు 10/10 జి.పి.ఏ సాధించి రికార్డ్ సృష్టించినట్లు నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. అదే విధంగా జి.పి.ఏ. ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 2101, 9.0 జిపిఏ ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులు 2342 ఉన్నారని పేర్కొన్నారు. అదే విధంగా నారాయణ సీఓ-స్కూల్స్ ఓవరాల్ జిపిఏ 10కిగాను 9.4, పాస్ పర్సంటేజ్ 99శాతం,100 ఉత్తీర్ణత సాధించిన బ్రాంచీలు 46శాతంగా ఉన్నట్లు తెలిపారు. మాథ్స్,సైన్స్,సోషల్ సబ్జెక్టులలో 11468 మంది విద్యార్థులు ఏ గ్రేడ్ పాయింట్స్ సాధించారని తెలిపారు. అదే సమయంలో రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను తమ రోజు వవారి సిలబస్‌లో భాగంగా బోధించటం ద్వారా నారాయణ విద్యార్థులుఅంతర్జాతీయ స్థాయిలోఅత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. నారాయణ సీఓ-స్పార్క్,ఒలింపియాడ్, ఈ-టెక్నో,మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్‌తో బోధన చేయటం కారణంగానే ఘన విజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఎగ్జామ్స్ అన్ని ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నందున నారాయణ సంస్థ కూడా తన విద్యార్థుల కోసం స్కూల్ స్థాయి నుంచే ఆన్‌లైన్ ఎగ్జామ్స్‌పై శిక్షణ అందించేందుకు ఎన్-లెర్న్ ప్లాట్ ఫామ్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ ప్లాట్ ఫామ్‌లో ముఖ్యంగా అంశాలవారీగా, అధ్యాయాల వారీగా పాఠ్యాంశాలపై పట్టు కోసం పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి అంశంపై అవగాహన కోసం ప్రత్యేకంగా రూపొందించిన యానిమేటెడ్ వీడియో మాడ్యూల్స్ ఉంటాయన్నారు. సంక్లిష్టమైన అధ్యాయాల్లో అవగాహన కోసం లోతైన విశ్లేషణతో కూడిన మాడ్యూల్స్‌ను అందించనున్నట్లు వివరించారు. అలాగే పరీక్షా సమయంలో ఆందోళనకు గురయ్యే విద్యార్థుల కోసం దిశ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఏదేని కారణం చేత విద్యార్థులు ఒత్తిడికి గురై ప్రవర్తనలో విపరీతమైన మార్పులు వచ్చినట్లయితే వారి కోసం ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి,. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించటమే దిశ ప్రోగ్రామ్ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను నారాయణ సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఓఆర్ఆర్ లీజ్‌పై సిబిఐ విచారణకు మేము సిద్ధం: సుధీర్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10: నెహ్రూ ఔటర్ రింగ్‌రోడ్డు లీజ్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేసిన ఆరోపణల్లో నిజం లేదని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంలో కిషన్‌రెడ్డి డిమాండ్ చేసినట్టుగా తాము సిబిఐ విచారణకు సిద్దంగా ఉన్నామని వెల్లడించారు. కిషన్‌రెడ్డి సిబిఐ విచారణకు సిద్ధమేనా ప్రశ్నించారు. ఆదానీ వ్యవహారాలపై జేపీసీ వేయని వారు సిబిఐకి డిమాండ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పూణేలో లీజ్‌కు తీసుకున్నవారే ఇక్కడ లీజ్‌కు తీసుకున్నారని ఆయన వివరించారు.

బుధవారం ఆయన మరో ఎమ్మెల్యే కెపి వివేకానందతో కలిసి టిఆరెసెల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఓఆర్ఆర్ నిర్వహణ లీజ్ కాంట్రాక్ట్ విషయంలో బిజెపి చేసిన ఆరోపణల్లో పసలేదన్నారు.

# నందమూరి బాలకృష్ణ మూవీలో అర్జున్ రాంపాల్....



గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ మాస్, యాక్షన్‌ఎంటర్‌టైనర్ ఎన్‌బికె 108లో పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటించనున్నారు. డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టును షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది భారీఎత్తున నిర్మిస్తున్నారు.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది.. ఇపుడు ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్‌ను తెరపైకి తీసుకొచ్చారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో అర్జున్ రాంపాల్, బాలకృష్ణ లెజెండ్ చిత్రంలోని ఫ్లూటు జింక ముందు ఊదు..సింహం ముందు కాదు. అనే పాపులర్ డైలాగ్ చెప్పారు.. ఇందులో అర్జున్ రాంపాల్ అనిల్‌రావిపూడి మధ్య సంభాషణ కూడ ఉంది.. అర్జున్ రాంపాల్ ఈసినిమాతో బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తున్నారు.. హైదరాబాద్‌లో జరుగుతున్న షెడ్యూల్‌లోసినిమా షూటింగ్‌లో జాయిన్ అయ్యా రు. బాలకృష్ణ, అర్జున్ రాంపాల్ లను కలిసి తెరపై చూడటం ఆసక్తికరంగా ఉండబోతోంది.. ఉగాది సందర్భంగా బాలకృష్ణ నురెండు డిఫరెంట్ లుక్‌లో ప్రజెంట్ చేస్తూ మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎన్‌బికె 108కి థమన్ సంగీతం అందిస్తున్నారు. విజయదశమి కానుకగా థియేట్రికల్ విడుదల కానుంది.

# ఆర్.నారాయణమూర్తి 'యూనివర్సిటీ'

స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌లో పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రంయూనివర్సిటీ.. ఈచిత్రంసెన్సార్ పూర్తిచేసుకుంది.. ఈనెల 26న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్‌కానుంది.. ఈసందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో చిత్రాన్ని ప్రదర్శించారు.. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణగారు, శ్రీనివాస్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీఛైర్మన్ ఘంటా చక్రపాణి, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ . ప్రొఫెసర్ కోయి కోటేశ్వరరావు, తెలుగు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ



వారణాసి, తెలుగు ఫిలింజర్నలిస్టు అసోసియేషన జనరల్ సెక్రటరీ వైజె రాంబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రముఖ పత్రికా సంపాదకుడు శ్రీనివాస్ మాట్లాడుతూచరిత్రలో జరిగిన సంఘటనలు ఇపుడు జరుగుతున్నవి చాలా గుర్తుకువస్తాయని, విద్య, వైద్య రంగంలో ఉన్న సమస్యలను కళ్లకు కట్టినట్టు సినిమాగా తీశారన్నారు. మన వ్యవస్థలో ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయని, కానీ మనం వ్యతిరేకించలేకపోతున్నామని అన్నారు. నారాయణమూర్తిలాంటి వారు మాత్రమే ఇలాంటి సినిమాలు తీయగలరని అన్నారు. ఈసినిమా ఘనవిజయం సాధించాలని అన్నారు.. ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ, పేపర్ లీకేజ్ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు యావత్‌భారతదేశంలో చాలా దారుణంగా జరుగుతున్నాయని అన్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోకూడజరిగాయని అన్నారు. మరి నిరుద్యోగులు ఏమైపోవాలన్నారు. విద్య, వైద్యం రెండు జాతీయం చేయాలని అనిచెప్పేది నా యూనివర్సిటీ సినిమా అన్నారు. లీకేజీల సమస్యలను జాతీయ సమస్యగా పరిగణించాలని రాష్ట్రపతి, ప్రధానికి విజ్ఞప్తిచేస్తున్నామని అన్నారు. ఈనెల26న ఈచిత్రం రిలీజ్ కానుందని తెలిపారు. సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరుతున్నానని అన్నారు.

# తేజ దర్శకత్వంలో 'అహింస'

వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలను ఆవిష్కరించి ఘన విజయాలను సాధించిన క్రియేటివ్ జీనియస్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్నయూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస..తో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు.. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ మెటీరియల్ సినిమాపై చాలా క్యూరి యాసిటీని పెంచాయి.. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. ఈచిత్రాన్ని జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో అభిరామ్‌లుక్ ఆకట్టుకుంది.. ఈచిత్రానికి ఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్నారు..



# 'అంతం కాదిది ఆరంభం'

క్రసెంట్ సినిమాస్ ,కృష్ణ ప్రొడక్షన్స్ సంయుక్తంగా కొత్త దర్శకుడు ఇషాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం అంతం కాదిది ఆరంభం... పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని ప్రభు పాల్‌రాజ్ ,సిరాజ్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.తాజాగా ఈచిత్రం మోషన్‌పోస్టర్‌ను దర్శకుడు దశరధ్‌ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడారు. తమిళనాడులోని పొల్లాచ్చిలో జరిగిన వాస్తవ సంఘటన ఆధారంగా ఈసినిమా తెరకెక్కిందన్నారు.. అమ్మాయిలను ట్రాప్ చేసి, వాళ్ల నగ్న వీడియోలను వాట్సాప్ గ్రూపుల్లో షేర్‌చేసిన వ్యక్తిని బాధిత అమ్మాయిలు ఎలా పట్టుకున్నారు అనేది ఈచిత్రం కథ అన్నారు. ఇపుడు సమాజంలో జరుగుతునన కరెంట్ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకుని తీశారని అన్నారు. సిరాజ్‌తో చాలా కాలం మంచి పరిచయం ఉందని,టైటిల్ బాగుందని అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. నిర్మాతసిరాజ్ మాట్లాడుతూ, సూపర్‌స్టార్‌కృష్ణగారి మీద అభిమానంతో మా సినిమాకు ఈ టైటిల్ పెట్టామన్నారు.. ఎక్కడా రాజీపడకుండా సినిమాను తీశామన్నారు.. మహిళపై అత్యాచారాలకి పాల్పడే వారికి ఈ చిత్రం ఓ మెసేజ్ ఇస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్నవాస్తవ సంఘటనల ఆధారంగా హీరో కం దర్శకుడు ఇషాన్ చిత్రాన్ని చాలా చక్కగా తెరకెక్కించారని అన్నారు. త్వరలోనే చిత్రానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తామ న్నారు. సంగీత దర్శకుడు వినోద్‌యాజమాన్య, లిరిక్ రైటర్ రాంబాబు, గోసాల, హీరోయిన్లు శక్తి మహీంద్రా,




నిష్మా, షేర్‌స్టుడియో అధినేత దేవీప్రసాద్, గీతాసింగ్, ఖాదర్ గౌరీ, వైష్ణవి నాగమధు తదితరులు పాల్గొన్నారు.

# ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' విశేషాలు



నేషనల్ అవార్డు గ్రహీత, సూపర్‌స్టార్ ధనుష్‌భారీ పీరియాడికల్ మూవీ 'కెప్టెన్ మిల్లర్'.. 1930-40 నేపథ్యంలోప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది.. అరుణ్ మాధేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. .ఈచిత్రం సత్యజ్యోతి ఫిలింస్ బ్యానర్‌పై టిజి త్యాగరాజన్ సమర్పణలో సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, సందీప్‌కిషన్, ప్రియాంక అరుళ్ మోహన్, నివేదితా సతీష్ తదితరులు నటిస్తునానరు.. భారీ తారాగణం అత్యున్నత సాంకేతిక నిపుణులు పనిచేస్తున్న ఈచిత్రం ఇప్పటికే స్టన్నింగ్ మేకింగ్ విజువల్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది.. తాజాగా మేకర్స్ అప్‌డేట్‌తో వచ్చారు. ఫస్ట్ లుక్, టీజర్ రిలీజ్ టైంను ప్రకటించారు.. ఫస్ట్‌లుక్ జూన్‌లో, టీజర్‌ను జూలైలో విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా విడుదలచేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లోచేతిలో పెద్దగన్ పట్టుకుని యుద్ధభూమిలో నడుస్తూ వెళ్లటం టెర్రిఫిక్‌గా ఉంది.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.




# సుధీర్‌బాబు 'హరోం హర'

సుధీర్ బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం హర.. సెహరిఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి(శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జినాయుడు నిర్మిస్తున్నారు. కాగా సుధీర్‌బాబు పుట్టినరోజు జరుపుకోనున్నారు. అడ్వాన్స్ విషెస్ తెలియజేస్తూ మేకర్స్ ఫస్ట్ ట్రిగ్గర్ వీడియోను విడుదల చేశారు.. రేడియోలో వాతావరణం రిపోర్ట్‌తోవీడియో



ప్రారంభమవుతుంది.. కొంతమంది వ్యక్తులుతమ చేతుల్లో ఆయుధాలతో వస్తారు.. అతని ముఖరం కన్పించనప్పటికీ సుధీర్‌బాబు కుర్చీల కూర్చొని చేతిలోతుపాకీ పట్టుకుని కన్పిస్తారు. చివరగా అతని తుపాకీ నుంచి ఫస్ట్ ట్రిగ్గర్ విడుదల అవుతుంది. ఇందులోసుధీర్‌బాబు కుప్పం యాసలో అదరగొట్టారు.. మాండలికం, అతని వాయిస్ బేస్ పాత్రకు ఇంటెన్స్ తెస్తుంది.. సుధీర్‌బాబు సినిమా కోసం పూర్తిగా మేకోవర్ అయ్యారు. ఫస్ట్ ట్రిగ్గర్ యాక్షన్‌తో నిండిఉంది.. సినిమాపై ఆసక్తినిమరింత పెంచింది. హరోం హర.. కథ 1989లో చిత్తూరు జిల్లా కుప్పంలో జరుగుతుంది.. గ్లింప్స్ ద్వారా ఈ ఏడాది డిసెంబర్ 22న క్రిస్మస్ సెలవుల సందర్భంగా హరోం హర ను విడుదలచేస్తామని మేకర్స్ తెలిపారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ పాన్‌ఇండియా విడుదల కానుంది.

**అక్కినేని నాగచైతన్య, వెంకట్‌ప్రభు తెలుగు, తమిళ చిత్రం కస్టడీ...కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. మే 12న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత శ్రీనివాస చిట్టూరి మీడియాతో మాట్లాడారు.**

**అందరూ మన దర్శకుల వైపు చూస్తుంటే మీరు బ్యాక్‌టు బ్యాక్ ఇద్దరుతమిళ దర్శకులను ఇక్కడకు తీసుకొచ్చారు?**

మన దర్శకులు కూడ బాగా బిజీగా ఉన్నారు కదా.. అందరికీ రెండు మూడు సినిమాలు ఉన్నాయి.. గ్యాంబ్లర్ సినిమా నుంచి వెంకట్ ప్రభుతో సినిమాచేయాలని అనుకున్నారు.. తన స్క్రీన్‌ప్లే ఆలోచించే విధానం నాకు చాలా ఇష్టం.. ఎంత పెద్ద సీరియస్ ఇష్యూని కూడ మంచి స్క్రీన్‌ప్లేలోఎంటర్‌టైన్‌మెంట్‌గా చెప్పగలరు.



# నాగార్జునగారికి 'శివ' ఎలాగో.. చైతుకు 'కస్టడీ' అలా..

**ఒక నిర్మాతగా ఇందులో మీకు ఆకర్షించిన అంశాలు ఏంటి?**

కథ, మంచి స్క్రీన్‌ప్లే ,తెలుగు ప్రేక్షకులకు నచ్చే ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్‌తో సీరియస్‌కథ ఉంటుంది.. సీరియస్‌లో కూడ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. ఈ రెండింటినీ దర్శకుడు మిక్స్ చేసిన విధానం నాకు బాగా నచ్చింది.. తెలుగు ఎమోషన్స్‌తోఒక హాలీవుడ్ సినిమాచూసిన అనుభూతి కలుగుతుంది.

**తెలుగులోఎక్కువగా కమర్షియల్‌ని ఇష్టపడతారు. తమిళ్‌లో 'రా' సెన్సిబిలిటీ వేరుగా ఉంటుంది.. ఈ రెండింటినీ ఎలా బ్యాలెన్స్ చేశారు?**

మీరు చెబుతున్న రా, సెన్సిబుల్, కమర్షియల్ అన్నీ ఇందులో ఉంటాయి.

**రెండు భాషల్లో వేర్వేరు నటులు కన్పిస్తారా?**

తెలుగులో వెన్నెల కిశోర్‌గారు ఉన్నారు.. ఆ పాత్రని తమిళ్‌లోప్రేమ్‌జీ చేశారు. ఆ ఒక్కపాత్రలోమార్పు ఉంటుంది. మిగిలినవి యాజిటీజ్.

**కస్టడీ కథలోపోలీసు వ్యవస్థ గురించి ఉంటుందా?**

ఇది నిజాయితీ గల ఒక కానిస్టేబుల్ కథ. రూరల్ పోలీసుస్టేషన్‌లోని ఒక కానిస్టేబుల్ కథ. యాక్షన్‌తోపాటు ఫ్యామిలీఎమోషన్స్ ఉంటాయి

**ఇద్దరు మ్యూజిక్ డైరెక్టర్లను పెట్టటానికి గల కారణం?**

ఇది 90లో జరిగే కథ.. ఇలాంటి సినిమాకు నేపథ్య సంగీతం ఇళయరాజాగారు ఉంటే బావుంటుందని ఆయన్ని తీసుకోవటం జరిగింది.. కథ వినగానే ఇళయరాజాగారు, యువన్‌మేం చేస్తామని ముందుకు రావటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మీ సినిమాలకు ఇంగ్లీషు పేర్లు పెట్టటానికి గల కారణం?**

ప్రత్యేకంగా అలా ఏమీ లేదండి. .కథకు తగ్గట్టుగా కుదిరాయి.. ఈసారి మాత్రం చక్కని తెలుగు టైటిల్‌తోవస్తున్నాం.

**కస్టడీ ఎన్ని థియేటర్లలో విడుదల కానుది?**

తెలుగులో నాగచైతన్య గారి కెరీర్‌లోనే హయ్యస్ట్ థియేటర్లలోరిలీజ్ అవుతుంది. తమిళనాడులో 200 థియేటర ్లకు పైగా విడుదల కాబోతోంది.

**అవుట్ పుట్ చూశాక ఏ స్థాయి సినిమా అవుతుందని భావిస్తున్నారు?**

చైతన్యగారి కెరీర్‌లోనే హయ్యస్ట్ ఫిల్మ్అవుతుంది.. నాగార్జునగారి కెరీర్‌లో 'శివ' ఎలా గుర్తుండిపోయిందో నాగచైతన్య కెరీర్‌లోకస్టడీ అలా గుర్తుండిపోతుంది.. శివ సినిమానే కాదు అందులో పాత్రలుఎలా గుర్తుండిపోతాయో కస్టడీలోని అరవింద్‌స్వామి, శరత్‌కుమార్, ప్రియమణి పాత్రలు గుర్తుండిపోతాయి.. ప్రతి పాత్ర యూనిక్‌గా ఉంటుంది.

**కస్టడీ 2 ఉంటుందా?**

కచ్చితంగా ఉంటుంది.. సక్సెస్ అవుతుందనే నమ్మకంతో చెబుతున్నాను.

**రామ్-బోయపాటి సినిమా గురించి చెప్పండి?**

షూటింగ్ కంటిన్యూగా జరుగుతోంది.. రామ్‌గారి బర్త్‌డేకి టీజర్‌ను విడుదల చేస్తాం.

**నాగార్జున సినిమా సంగతులు?**

జూన్ నుంచి షూటింగ్ ఉంటుంది.. పూర్తివివరాలు త్వరలో చెబుతాం.. అలాగే నాగచైతన్యతో మరోసినిమా చేయాలి

# 'భువన విజయమ్' యూనిక్ కంటెంట్

సునీల్ శ్రీనివాస్‌రెడ్డి,వెన్నెల కిశోర్, ధనరాజ్ ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు యలమంద చరణ్ దర్శకత్వంలో హిమాలయ స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా బ్యానర్లపై కిరణ్ విఎస్సే నిర్మిస్తున్న చిత్రం భువన విజయమ్.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. టీజర్, ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి... మే 12న ఈచిత్రం విడుదల కాబో



తోంది.. ఈనేపథ్యంలోచిత్ర యూనిట్‌ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. దర్శకుడు యలమంద చరణ్ మాట్లాడుతూ, ఈసినిమా ప్రయాణంలో నాతోనడిచిన అందరికీ కృతజ్ఞతలు అన్నారు. రాయలవారు భువన విజయ చక్రవర్తి మా చిత్రానికి మాత్రం మా నిర్మాతే అసలైన చక్రవర్తి అన్నారు. ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించారని అన్నారు. నా మొదటి చిత్రానికే గొప్ప నటీనటులతో కలిసి పనిచేసే అదృష్టం నాకు దక్కిందన్నారు. ఈవిషయంలోమా నిర్మాతకు కృతజ్ఞతలు అన్నారు. ఈచిత్రం కోసం అద్భుతమైన సెట్ వేయటం జరిగిందన్నారు. ప్రపంచంలో ప్రతి మనిషి గుర్తింపు కోరుకుంటాడని,ఆ గుర్తింపు గెలుపుతోనే వస్తుందన్నారు. ప్రతి మనిషి గెలుపు కోసమే పరిగెడతాడని, అయితే భువన విజయమ్ ఓడి గెలిచినవాడి కథఅన్నారు. గెలిచిన వాళ్లు ఓడిపోయిన వాళ్లని గెలిపించిన కథ అన్నారు. అదే ఈ భువన విజయమ్ అన్నారు.. ఇందులో కామెడీ, ఫాంటసీ, థ్రిల్స్ అన్నీ ఉంటాయన్నారు. అందరినీ అలరిస్తుందని అన్నారు. కార్యక్రమంలోధనరాజ్, పృథ్వీ, తదితరులుమాట్లాడారు.

# పంజా వైష్ణవ్‌తేజ్ మూవీలో అపర్ణాదాస్



స్టన్ ప్రకాశన్, మనోహరం, బీస్ట్‌వంటి సినిమాలతో మలయాళ, తమిళ సినీ పరిశ్రమల్లో తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి అపర్ణా దాస్ పివిటి 04 చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతోది.. ఎంతో ప్రతిభ గల ఈ నటిని తెలుగుప్రేక్షకులకు పరిచయం చేస్తుండ టం పట్ల యూనిట్‌ఉత్సాహంగా ఉంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. శ్రీకర స్టూడియోస్ సమర్పణ లో ఎస్. నాగవంశీ, ఎస్ సాయిసౌజనయ ఈచిత్రాన్ని నిర్మిస్తు పంజా వైష్ణవ్‌తేజ్, శ్రీలీల ,జోజుజార్జ్ ప్రధాన పాత్రలు పోషి స్తు న్నారు. ఈచిత్రంతో శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడి గా పరిచ యం అవుతున్నారు. పంజా వైష్ణవ్‌తేజ్ కెరీర్‌లోనాలుగో చిత్రం గా రూపొందుతున్న పివిటి04లో అపర్ణా దాస్ వజ్రా కాళేశ్వరి దేవి పాత్రను పోషిస్తున్నారు.. సినిమాకు ఎంతో కీలక మైన పాత్రలో నటిస్తున్న అపర్ణ తన అద్భుతమైన నటనా నైపుణ్యంతో పాత్రకు న్యాయం చేస్తుందని యూనిట్ విశ్వసిస్తోంది.. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా యూనిట్ పక్కా ప్రణాళికతో ఈచిత్రాన్ని రూపొందిస్తోంది.. అపర్ణ ఇటీవల తమిళంలో నటించిన దాదా ప్రేక్షకు లను మెప్పించ టంతోపాటు విమర్శకుల ప్రశంసలు అందుకుంది.. త్వరలో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది..

# సేంద్రియ సాగులో మహిళలను ప్రోత్సహిస్తూ..



కష్టాల కొలిమిలోంచి వచ్చిన వాళ్లకే కన్నీటి విలువ తెలుస్తుంది. చిన్న వయసులో కుటుంబ బాధ్యతలు మోసిన సామళ్ల శ్వేత.. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబా వ్యధని అర్థం చేసుకున్నారు. వాళ్లకు అండగా నిలిచారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి విశిష్ట మహిళా పురస్కారాన్ని అందుకున్న ఆమె తన ప్రయాణం గూర్చి తెలులుసుకుందాం..

మాది సిద్ధిపేట దిగువ మధ్యతరగతి కుటుంబం. అమ్మ భారతమ్మ కూలీ. నాన్న కృష్ణ హమాలీ పని చేసేవారు. నాకో చెల్లి ఇద్దరు తమ్ముళ్లు, అమ్మానాన్నలు ఇద్దరూ పనులకు వెళ్తే చెల్లి, తమ్ముళ్లను నేను చూసుకునేదాన్ని ఇంటి పనుల్లో పడి.. పదో తరగతి ఫెయిల్ అయ్యా. దాంతో పెళ్లి చేద్దాం అన్నారు. అప్పుడు మా పెద్దమ్మ కొడుకు అడ్డుపడి మళ్లీ పరీక్ష రాసేలా చేశాడు. ఉపకార వేతనాలతో ఇంటర్ నెట్టుకొచ్చా. అమ్మకు తోడుగా చిన్నచిన్న పనులకు వెళ్తూ ఉండేదాన్ని. డిగ్రీ అయిపోయిన వెంటనే మా బాబాయి సిసిసి (కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్) అనే స్వచ్ఛంద సంస్థలో చేర్చారు. ఉద్యోగం దొరికిందని సంబరపడ్డా. నా మొదటి జీతం రూ. 4 వేలు.

**ఒక్కొక్కరిది ఒక్కో కథ...** 18 ఏళ్లకే పెళ్లి... పిల్లలు వ్యవసాయంలో వచ్చిన నష్టాన్ని భరించలేక భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకే లేనప్పుడు కోడలెందుకు అన్నారు అత్తింటివాళ్లు. ఆమెకు చావు తప్ప వేరే దారి లేదనుకున్నప్పుడు ఆవిడ దగ్గరకు వెళ్లి ధైర్యం చెప్పా, ఆర్థికంగా మా సంస్థ అదుకుంటుంది అని భరోసా ఇచ్చాను. ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వ్యవసాయం చేసి అప్పుల పాలయ్యారు. భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. అటు పుట్టింటికి ఇటు అత్తింటికి కాక మిగిలిపోయిందా మహిళ. ఈ పదేళ్లలో ఇలాంటి ఎన్నో కన్నీటి కథలు విన్నా. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను కనుక్కోవడం, వారిని పరామర్శించడం, ధైర్యం చెప్పడం, ఎక్స్‌గ్రేషియాకు ఎలా దరఖాస్తు చేసుకునేలా చూడటం ముఖ్యంగా పిల్లలు కూలి పనులకు వెళ్లకుండా బడులకు పంపేదాన్ని. చిన్నవయసులో భర్తను కోల్పోయిన వారితో పదోతరగతి పరీక్షలు రాయించేవాళ్లం. వాళ్లని కలిసి వారి బాగోగులు తెలుసుకునేటప్పుడు కళ్లల్లో నీళ్ల తిరిగేవి. కూలీనాలీ చేసుకుంటూ బతుకు బండిని లాగే ఆడవాళ్లే ఎక్కువ. చేసిన అప్పులు తీర్చడానికి పస్తులుండేవారు. వాటిని తీర్చలేక లైంగిక వేధింపులను ఎదుర్కొన్న వారూ ఉన్నారు. కొన్నాళ్లకు చేస్తున్న పనిమీద మమకారం పెరిగింది. ఏదో రకంగా సమాజానికి ఉపయోగపడుతున్నందుకు సంతోషం కలిగింది. మావారు అశోక్ కారు డ్రైవర్. ఉద్యోగం వదిలేసి అత్తగారి ఊరు జనగామకు వెళ్లిపోయా. ఆయన జీతంతో ఇల్లుగడవడం కష్టంగా ఉండేది. ఏడు నెలల తరువాత సిద్ధిపేటకు మకాం మార్చి పాత ఉద్యోగంలోనే చేరాను.

**సిసిసి మంచి నేలమ్మ...** ఒంటరిగా ఉన్న, సన్నకారు మహిళా రైతులు, ఆత్మహత్యలు చేసుకున్న బాధిత కుటుంబ సభ్యులను ఏకతాటిపైకి తేవాలనుకున్నా. వీళ్లందర్ని కలిపి నేలమ్మ అనే సంఘాన్ని ఏర్పాటు చేశాం. ఇది సిసిసి అధ్వర్యంలో నడిచే మరో సంస్థ 17 గ్రామాల్లో 202 మందిని ఒక సమూహంగా చేశాం. వారి సమస్యలు వారే పరిష్కరించుకునేలా శిక్షణ ఇచ్చాం. బాధితులకు సాయం ఆలస్యం కాకూడదనే నేలమ్మ లక్ష్యం. నేలమ్మ ద్వారా స్థానికంగా మహిళలకు తరగతులు నిర్వహిస్తున్నాం. హక్కులను చెబుతున్నాం. ఆహార పదార్థాలు తయారు చేసేలా శిక్షణ ఇస్తున్నాం. పాడి సమకూరుస్తున్నాం. చుట్టుపక్కల దాదాపు 60 ఎకరాల్లో సేంద్రియ సాగు చేసేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. వీటన్నింటికి చందాల ద్వారా వచ్చిన మొత్తాన్ని ఉపయోగిస్తున్నాం. ఒకప్పుడు ఆడపిల్లలని బరువుగా భావించేవారు. కానీ ఇప్పుడు మా అమ్మకు నేనే పెద్ద కొడుకుని, పెళ్లికి ముందు ఆడపిల్ల బయట తిరగడం ఏంటీ అనేవారు. పెళ్లి తరువాత ఆ పెత్తనాలేంటి అనేవారు. అనేవాళ్లు ఏం చేసినా అంటూనే అంటారు. మనం నిజాయితీగా ఉన్నప్పుడు అవేమీ పట్టించుకోకూడదు. నా సేవలకు మెచ్చి తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశిష్ట మహిళా పురస్కారాన్ని అందించడం చాలా సంతోషంగా అనిపించింది. కమ్యూనిటీ మొబిలైజర్ వృత్తిని ఎంచుకోవడం నా జీవితాన్నిలా మలుపు తిప్పుతుందని అనుకోలేదు. ❑



# పండ్లలో రారాజు మామిడి..



వేసవికాలం వచ్చిందంటే ఎప్పుడెప్పుడు మార్కెట్లోకి వస్తుందో అని ఎదురుచూసే పండు మామిడి పండు ఈ పండు తినడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మంచి జరుగుతుంది. మామిడి పండును పండ్లలో రారాజుగా పిలుస్తారు.

- ఇందులో ఉండే పొటాషియం మరియు మెగ్నీషియం అధిక రక్తపోటు సమస్యను నివారిస్తుంది. విటమిన్ సి మరియు ఫైబర్ శరీరంలో హాని చేసే కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.
- మామిడి పండును తినడం వల్ల పంటినొప్పి, చిగుళ్ల సమస్యలు, చిగుళ్ల నుండి రక్తం కారడం వంటి సమస్యలు దూరమవుతాయి. నోటిలోని బ్యాక్టీరియా నశిస్తుంది. దంతలు శుభ్రపడతాయి. పంటిపై ఎనామిల్ కూడా ధృడంగా ఉంటుంది.
- మామిడిపండు మంచి జీర్ణకారి. ఇది అజీర్ణం మరియు అరుగుదల సరిగా లేకపోవడం వంటి జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మామిడి పండ్లను తీసుకోవడం ద్వారా సన్నగా ఉన్నవారు సహజవంతమైన బరువు పెరిగే అవకాశం ఉంది.
- దానిలో ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. అందువల్ల రక్తహీనత సమస్యతో మామిడిపండ్లను తీసుకోవడం ద్వారా మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఇందు లో ఉండే కాపర్ ఎర్ర రక్తకణాల వృద్ధికి దోహదపడుతుంది.
- ఈ పండులో వుండే విటమిన్లు, ఖనిజాలు గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. వృద్ధాప్య సమస్యలను తగ్గిస్తుంది. చర్మపు ఆరోగ్యాన్ని పెంచుతుంది. మెదడుని ఆరోగ్యంగా ఉంచుతుంది. శృంగారంలో ఆసక్తిలేని వారికి శృంగార వాంఛ ను కలిగిస్తుంది.
- మామిడిపండు లో శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచే బిటాకెరోటిన్ అనే పదార్థం సమృద్ధిగా ఉంది. ఇది మన శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని బలోపేతం చేస్తుంది. ❑

# ముడిలో పూ మాలలు !







'జుట్టున్నమ్మ ఏ కొప్పు అయినా పెడుతుంది కానీ .. ఆ కొప్పున పెట్టే పూలను మాత్రం కాస్త వైవిధ్యంగా అమర్చి అందంగా మెరిసిపోవాలని తహతహలాడుతోంది ఈ తరం. అందుకేనేమో అమ్మ, అమ్మమ్మలు వేసుకునే ముడిని ఇష్టపడుతున్నారు. అక్కడితో ఆగితే ఎలా! ఒకప్పటి రెట్రో ట్రెండ్ జడ కింద నుంచి పూలను పెట్టుకునే శైలిని అనుసరిస్తున్నారు. మల్లె, గులాబీ..వంటి పూలతో చేసిన ఈ మాలల్ని అడుగునుంచి అర్థభాగంలో అమర్చి మురిసిపోతున్నారు. వాటిని మీరూ చూసేయండి.











# వీటితో అలసట దూరం..

కొంత మంది మహిళలకు తరచుగా అలసట ఆవరిస్తుంది. చిన్న పని కూడా చేయలేనన్నట్లుగా శరీరం మొండికేస్తుంది. ఇటు వంటి సమస్య అందరు మహిళల్లో అప్పుడప్పుడు బయట పడుతుందంటున్నారు నిపుణులు. ఇది శారీరక, మానసిక అలసట కావొచ్చు అని చెబ తున్నారు.

**సమయం :** కొందరు ప్రతి నిమిషమూ విలువైనదిగా చూస్తారు. దాంతో తీరిక లేకుండా పని చేయడానికి ప్రాధాన్యం ఇస్తారు. ఇది శరీరం, మెదడు పైన తెలియని ఒత్తిడి కలిగిస్తుంది. అప్పుడే విరామం అవసరమని అర్థం చేసుకోవాలి. కాసేపు నిద్రకు సమయాన్ని కేటాయించి చూడండి.

**కలిసిమెలిసి..** కొందరు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. దాంతో ఫోన్ వినియోగం ఎక్కువ. దీని ప్రభావం ఆకస్మాత్తుగా శరీరంలో శక్తి అంతా తగ్గిపోయినట్లుగా అనిపిస్తుంది. కుటుంబ సభ్యులతో గడిపితే మనసు తేలికవుతుంది.

**ఒత్తిడికి దూరంగా..** తెలియకుండానే మనసుని ఒత్తిడికి గురి చేస్తాం. అనవసర విషయాలకి ప్రాధాన్యం ఇస్తాం. ఇవన్నీ చెడు ప్రభావాన్ని కలిగిస్తాయి. ఏది ముఖ్యం అనే అవగాహన ఉంటే చాలు.

**ధ్యానం..** రోజూ అనగంట సేపు చేసే ధ్యానం మనసును ప్రశాంతంగా మారుస్తుంది. ఉదయంపూట, అలాగే రాత్రి నిద్రపోయేముందు పది నిమిషాలు చేసే ధ్యానం మంచి నిద్రను తెచ్చి పెడుతుంది.



**అలవాటు ..** ప్రతి ఒక్కరికీ అభిరుచులు ఉంటాయి. చిత్రలేఖనం, పుస్తకపఠనం, క్రీడలు, మొక్కల పెంపకం వంటివెన్నో ఉంటాయి. వాటిలో మనసుకు నచ్చింది ఎందచుకొని రోజూ కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. ఈ అలవాటు మనసుకు వ్యాయామంగా మారుతుంది.

**ప్రయాణం ..** కొత్త ప్రాంతాన్ని పర్యటించి రావడం లేదా బాల్యంలో తిరిగిన ప్రాంతాలను చూసిరావడం. ❑

**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

# స్పైసీ సలాడ్

**కావలసిన పదార్థాలు :** కీరా దోసకాయ-ఒకటి, వేరుశనగ పొడి-రెండు స్పూన్లు, మిరియాల పొడి-అరస్పూను, పచ్చిమిర్చి-ఒకటి, ఆవాల పొడి-2 స్పూన్లు, ఎండుకొబ్బరి - స్పూను, నిమ్మరసం- స్పూను, ఆలివ్‌నూనె-స్పూను, నల్ల నువ్వులు- అర స్పూను.

**తయారుచేసే విధానం :** ముందుగా కీరా చెక్కుతీసి ముక్కలుగా కత్తిరించాలి. గిన్నెలో కీరా ముక్కలు, వేరుశనగపొడి, మిరియాలపొడి, ఆవాల పొడి, పచ్చిమిర్చి ముక్కలు, ఎండుకొబ్బరి, ఆలివ్ నూనె, నిమ్మ రసం వేసి అన్నింటినీ బాగా కలిపితే జపనీస్ స్పైసీ కుకుంబర్ సలాడ్ సిద్ధం. ❑



# ఆమెలో న్యూరోటిజం లక్షణాలు!




డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** కొంత మంది అధికారులు, ఉద్యోగులు తమ బాధ్యతలు విస్మరించి ప్రవర్తిస్తుంటారు. కొందరు చట్టం, ధర్మం, మానవత్వం అనుసరించి వ్యవహరిస్తుంటారు. కొందరు స్వార్థంతో అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజలకు ద్రోహం చేస్తుంటారు. అందరు మంచి విద్యార్హతలు కలిగి పోటీ పరీక్షలు రాసి ఉద్యోగంలోకి వస్తారు. ఉద్యోగ నిర్వహణకు అనుగుణంగా శిక్షణ పొందుతారు. అయితే వారి విధుల నిర్వహణలో ఒక్కొక్కరు ఒక విధంగా ఎందుకు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. నేను ఇటీవల ఒక పనిమీద ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళాను. అక్కడ అధికారి కొంత మెతక స్వభావికావడంతో మరొక విభాగం అధికారికి కీలక నిర్ణయాలు తీసుకునే బాధ్యతలు అప్పగించారు. మహిళ అయిన ఆ అధికారి మహిళలపట్ల చాలా చులకనగా ప్రవర్తిస్తున్నది. మాకు జరిగిన అన్యాయం గూర్చి ప్రశ్నిస్తే చాల చులకనగా జవాబు చెప్పింది. ఒక అర్జీరాసి ఇచ్చి వెళ్ళు, వారం తరువాత అన్నీ పరిశీలించి వివరాలు చెపుతానన్నది. మేడమ్ అన్ని మీకు అందించాను కదా పది నిమిషాలలో చదివి నిర్ణయం చెప్పంది అని అడిగితే నీవేమిటి నాకు చెప్పేది అంటూ ఈసడించుకున్నది. గతంలో కొన్ని కోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం తనకు అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవలసివస్తుందని చెప్పాను. అవసరమైతే అధికారుల మీద కూడ ఫిర్యాధు చేయక తప్పదని చెప్పాను. దీంతో ఆమె రెచ్చిపోయింది. తన భర్త పేరున్న లాయరని, అవసరమైతే నామీద, నాతో పాటు వచ్చిన నా భర్త మీద తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరించింది. అధికారులతో వాదించడం వల్ల మనకే నష్టమని భావించి బయటికి వచ్చేశాను. అక్కడ మాకు తారసపడిన మరొక ఉద్యోగికి మాగోడు వెళ్ళ బోసుకున్నాము. ఆయన సావదానంగా విని, ఆ అధికారికి స్వార్థం,అహంకారం ఎక్కువని చెప్పారు. మా పనిని బట్టి కనీసం లక్ష రూపాయలు లంచం ఇవ్వనిదే పనిచేయదని చెప్పారు. ఆమెకు అంత డబ్బు ఇవ్వడం కంటే హైకోర్టులో రిట్ వేసి డైరెక్షన్స్ ఇప్పించుకోమని సలహా ఇచ్చారు. ఆయన సలహామేరకు హైకోర్టులో రిట్ వేసి మాకు అనుకులంగా డైరెక్షన్స్ ఇప్పించుకున్నాము. దీని కోసం మాకు పాతిక వేలు ఖర్చు అయింది. అయితే చట్టం, ధర్మం, రూల్సు, రెగ్యులేషన్స్ తెలిసిన కొందరు ఎందుకు ఇలా ప్రవర్తిస్తారో అర్థం కావడం లేదు. ఇలాంటి వారిని మార్చడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే మంచిదో తెలుపగలరు.

- ఒక సోదరి, చిత్తూరు

**జవాబు:** అమ్మా, మీరు మంచి ప్రశ్నవేశారు. ఒకే రకమైన విద్యార్హతలు ఉండి, పోటీ పరీక్షలు రాసి, శిక్షణ పొందిన వారు అందరూ ఒక రకంగా విధులు ఎందుకు నిర్వహించడం లేదన్నదన్న దానికిచాలా కారణాలు చెప్పవచ్చు. అవినీతి, స్వార్థం, దురాశ, లంచగొండితనం లాంటివి పైకి కనిపించే కారణాలు అయితే వారి ప్రవర్తనకు మాత్రం వారి దృక్పధం వ్యక్తిత్వమే ప్రధాన కారణం. ఉదాహరణకు లంచం ఆశించినా ఇస్తే తీసుకుదాం, ఇచ్చినంత తీసుకుందాం, ఇవ్వకపోయినా పరవలేదను కునేవారు కొందరు. బెదిరించి, భయపెట్టి ముక్కుపిండి వసూలు చేసేవారు కొందరు. నిజాయితీగా పనిచేసేవారు మరికొందరు. ఉద్యోగ ధర్మాల నిర్వహణలో వారు వ్యవహరించే తీరునుబట్టి ఐదు రకాలుగా వర్గీకరించారు. నిష్కపటులు, మనసాక్షితో పనిచేసేవారు, అనుభవంతో అంగీకరించేవారు, బహిర్ముఖులు, న్యూరోటిజం ప్రవర్తన కలవారు, మీకు ఎదురైన ఆమె న్యూరోటిజం ప్రవర్తన గల అధికారిగా తెలుస్తోంది. ఇలాంటి వారికి స్వీయ శ్రేయస్సు, కోపం, ఆవేశం, అసహనం, ఉద్వేగలోపాలు, ఆందోళన చెందే తత్వం ఉంటుంది. ఇలాంటి వారిలో డిప్రెషన్ లక్షణాలు కూడా ఒక్కోసారి కనిపిస్తుంటాయి. అయితే ఇది ప్రవర్తనా లోపం అని వారు గుర్తించరు. సరైన శిక్షణ, క్రమ శిక్షణ చర్యలు, కౌన్సెలింగ్‌తో వారిలో మార్పు తీసుక రావచ్చు. ❑



**వ్యధ**

# శక్తి నొసగుమా..

**ఆధ్యాత్మికం**



శ్రీమతి **బాపత్** సాయిబాబాను సందర్శించింది. ఎనిమిది అణాలు దక్షణగా సమర్పించాలనుకుంది. ఆవిడ వద్ద డబ్బు ఉన్నది. మనసు మార్చుకున్నది. ఎనిమిది అణాలు ఎందుకులే, 4 అణాలు చాలు అనుకున్నది. సాయికి 4 అణాలు ఇచ్చింది. సాయి ఆమెతో 'మిగిలిన 4 అణాలు ఇవ్వక ఎందుకీ పేద బ్రాహ్మణుడిని మోసగిస్తావ్'? అన్నారు. ఆమె తన తప్పుకు సిగ్గుపడి మరో నాలుగు అణాలు సమర్పించింది. ధనము లేని సమయములో, సాయికి గాని ఎవరికి గాని దక్షణగా గాని, ధన సహాయము చేద్దామనిపిస్తుంది. కానీ, శక్తి ఉండదు. డబ్బు ఇవ్వ శక్తి ఉన్నప్పుడు, ఇచ్చే బుద్ధి ఉండదు (మనస్సు అంగీకరించదు) బాలాసాహెబ్ భాటే కుమార్తె జానకీబాయి తంప్లే. ఆమె భర్త మరణించాడు. ఆస్తికి వారసురాలయినది. ఆమె తండ్రి (ఆమె వివాహామునకు పూర్వము) షిరిడీకి చేరాడు సాయిని దర్శించాడు. ఇక ఉద్యోగం కూడా చేద్దామనిపించలేదు భాటేకు. జానకీబాయి తంప్లేకు ధనం వచ్చింది. తండ్రి భక్తిని చూచింది. సాయి మహత్తు ఆమెకు అవగతమే. ఆమకు ఉన్న స్థిర చిరాస్తులన్నీ సాయి సంస్థానానికి రాసి ఇచ్చింది. అది జనవరి 2వ తారీకు 1943. ఆమె కంటే చాలా ముందు రాధాకృష్ణమాయి సాయి సంస్థానాన్ని నెలకొల్పింది. ఎంతో సేవ చేసింది. ఆరతులు, చావడి ఉత్సవము ఆ మహనీయురాలి రూపకల్పనలే. రాధాకృష్ణమాయి తనువు చాలించింది. ఆమె మరణానంతరం ఆమె లేని లోటును తీర్చినది జానకీబాయి తంప్లే. ధనాన్ని సాయి పరం చేయటం ఒక మినహాయింపు. మరో విశేషం కూడా ఉన్నది. ఆమె సంస్థాన భోజన గృహాన్ని అత్యంత సమర్థవంతంగా నడిపించింది. దానినే సాయినాథుని సేవా మందిరంగా మార్చింది. ఆమె ఆరోగ్యముగా లేకున్నా, తన శరీరాన్ని సాయి భక్తుల కొరకు అరగతీసింది. వారికి ఆదర్శంగా తీసుకుని అందరూ ఏ కొంచెంగానైనా ఆచరించి చూపిస్తే చాలు, అదే పదివేలు. అప్పుడే మనకు సాయి ఆశీ స్సులు లభిస్తాయి. సాయి చెప్పినట్లు మనకున్న దానిలో కొంతైనా ఇతరులకు పంచి వారిని సంతోషపరిస్తే సాయి మనసు సంతోషపరుస్తాడు. బుద్ధి నొసగుమా! శక్తి నొసగుమా !!



- యం.పి.సాయినాథ్

# వన్డే ప్రపంచకప్‌లో ఆసీస్‌తోనే భారత్‌పోరు!



## అక్టోబరు 5 నుంచి నవంబరు 18 వరకూ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరుగనున్న వన్డేప్రపంచకప్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూలును బిసిసిఐ రూపొందించింది. ఐపిఎల్ 2023 సీజన్‌ముగిసిన వెంటనే ఈషెడ్యూలును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్‌లమధ్య అహ్మదాబాద్‌లోనే నరేంద్రమోడీ స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగుతుంది. అక్టోబరు ఐదున ఈ మ్యాచ్‌తో వన్డేప్రపంచకప్‌కు శ్రీకారం జరుగుతుంది. నవంబరు 18న అహ్మదాబాద్ వేదికగానే ఫైనల్‌మ్యాచ్‌జరుగుతుంది. ఇక భారత్ తన తొలిమ్యాచ్‌ను చెన్నైలోని చేపాక్ వేదికగా ఐదుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలి యాతో తలపడుతుంది. 13వ ఎడిషన్ వన్డే కప్‌లో మొత్తం 10 జట్లు పోటీపడతాయి. ఆసీస్‌తో తొలి పోరు అనంతరం భారత్ అక్టోబరు 15న పాకిస్థా న్‌తో తలపడుతుంది. మొత్తం పది స్టేడియంలను సిద్ధంచేసింది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ధర్మశాల, ముంబై, మొహాలి, రాజ్‌కోట్, గౌహతి, రాయ్‌పూర్, హైదరాబాద్‌మైదానాలు ప్రపంచకప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక వన్డేకప్ కోసం భారత్ వచ్చేందుకు పాకిస్థాన్‌సైతం అంగీకరించింది. మొత్తం పదిజట్ల మధ్య 48 మ్యాచ్‌లు జరుగుతాయి. ఎనిమిది జట్లు ఇప్పటికే మెగా టోర్నీకి అర్హత సాధించాయి. భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ మెగా టోర్నీకి నేరుగా అర్హత సాధించగా మరోరెండుజట్లు క్వాలిఫయర్స్ ఆడి టోర్నీకి అర్హత సాధిస్తాయి. వెస్టిండీస్, శ్రీలంక, నేపాల్, యుఎఇ, ఐర్లాండ్, జింబాబ్వే, నెదర్లాండ్స్, ఒమన్, స్కాట్లాం డ్‌ల మధ్య ప్రపంచకప్ క్వాలిఫయర్స్ జరుగుతాయి.



## డీహైడ్రేషన్‌తో దినేష్‌కార్తీక్‌కు అస్వస్థత

**బెంగళూరు:** ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమి చవిచూసిన ఆర్సీబీజట్టుకు మరోషాక్ తగిలింది. ఆ జట్టులో ఫినిషర్ దినేష్‌కార్తీక్ అనారోగ్యం పాలయ్యాడు. ఐపిఎల్ మొదలైనప్పటినుంచి డికె అంతగా ఫామ్‌లో లేడు. అయితే గత రెండుమ్యాచ్‌ల్లో కొంత టచ్‌లోకి వచ్చినట్లు కనిపించాడు. ముంబయితో మ్యాచ్‌లో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. 18 బంతుల్లోనే 30 పరుగులుచేసిన డీకే ఆర్సీబీ 199 పరుగులుచేయడంలో కీలకపాత్రపోసించాడు.

ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో ఔట్ అయి పెవిలియన్‌వెళ్లేసమయంలో డీకే తడబడ్డాడు. కిందకు వంగిపోయి ఇబ్బందిపడుతూ మైదానం వీడాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆడలేదు. దీనితో అనూజ్‌రావత్ కీపింగ్‌చేసాడు. డీకే అనారోగ్యంపై ఫ్యాన్స్‌కూడా కలత చెందారు. ఆర్సీబీ కోచ్ సంజయ్ బంగర్ స్పందిస్తూ బ్యాటింగ్‌చేస్తున్నపుడు డీకే డీహైడ్రేషన్‌కు గురయ్యాడని చెప్పాడు. ఆకారణంగానే ఆతడు అనారోగ్యం పాలయ్యాడని, క్రీజును వీడే క్రమంలో వాంతులు కూడా చేసుకున్నాడని వచ్చే మ్యాచ్‌సమయానికి ఆతడు రికవరీ అవుతాడనే భావిస్తున్నట్లు బంగార్ తెలిపాడు. మధ్యలో మూడునాలుగురోజుల గ్యాప్ ఉన్నందున మందులువాడి రికవరీ కాగలడని కోచ్ తెలిపాడు.

ఈసందర్భంగా సంజయ్ మాట్లాడుతూ యువ బ్యాటర్లు అవకాశాలు వినియోగించుకోవడం లేదన్నాడు. అనూజ్‌రావత్, షాబాజ్ అహ్మద్ వంటివారికి ఛాన్స్ ఇచ్చినా వాటిలో సక్సెస్ కాలేకపోతున్నారన్నాడు. వీరు రింకూసింగ్‌ను ఉదాహరణగా తీసుకోవాలని చెప్పాడు.

## కోహ్లీతో ఘర్షణను మళ్లీ రాజేస్తున్న హాక్!

### సోషల్‌మీడియాలో వెక్కిరిస్తూ పోస్టు

**ముంబయి:** ఆర్సీబీ, లక్నోజట్లమధ్య జరిగిన వివాదం మళ్లీ రాజుకుంది. ఆర్సీబీ స్టార్‌ప్లేయర్ విరాట్‌కోహ్లీ, లక్నోజట్టు ఆటగాడు నవీన్ ఉల్‌హక్, మెంటార్ గంభీర్‌మధ్య తలెత్తిన ఘర్షణ తెలిసిందే. కోహ్లీమరిచిపోయినా ఆఫ్ఘన్ ఆటగాడు లక్నోజట్టు ప్లేయర్ నవీన్ ఉల్‌హక్ మాత్రం వదిలేలాలేడు. ఈనెల 1వ తేదీనుంచి వివాదం రాజుకుంటూనే ఉంది. వాంఖడే మైదానంలో ముంబయి బెంగళూరు జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లోనాలుగు బంతులు ఎదుర్కొన్న విరాట్‌కోహ్లీ ఒక్క పరుగు మాత్రమేచేసి క్యాచ్‌ఔట్ అయ్యాడు. ఆసమయంలో నవీన్ ఉల్‌హక్ సోషల్‌మీడియాలో విరాట్‌నుద్దేశించి పరోక్షంగా పోస్టుపెట్టాడు. తన ఇన్‌స్టాలో ఒకఫోటోను స్టోరీగా పెట్టాడు. ముంబయి, బెంగళూరు, మ్యాచ్‌ను తాను టివిలోచూస్తున్న దృశ్యాన్ని ఇన్‌స్టాలో పెట్టిన నవీన్ ఉల్‌హక్ స్వీట్ మ్యాంగోస్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ముంబయి ఇండియనన్స గెలుపునకు చేరువైనపుడు కూడా నవీన్ ఉల్‌హక్ మరోపోస్టుపెట్టాడు. రౌండ్‌నబరటీ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ఈపోస్టులతో హక్ ఆర్సీబీకి, కోహ్లీకి కౌంటర్ ఇచ్చాడని ఫ్యాన్స్ భావిస్తున్నాడు. ఈ వివాదాన్ని మళ్లీ నవీన్ రాజేస్తున్నట్లు చెపుతున్నారు. అనవసరంగా రెచ్చగొట్టవద్దని కెరీర్‌లో తీవ్రంగా నష్టపోతావంటూ కోహ్లీఫ్యాన్స్ సోషల్‌మీడియాలో నవీన్‌ను హెచ్చరిస్తున్నారు.



## రోహిత్ ఔట్ పట్ల అంపైర్ల తప్పిదం!

**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి కెప్టెన్ రోహిత్‌శర్మ పరుగులు చేయనప్పటికీ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. రోహిత్ ఔట్‌పై ఫీల్డ్ అంపైర్లు తీసుకుంటున్న నిర్ణయాలే అందుకు కారణం. గతనెల 30న రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్‌శర్మ బౌల్డ్ అయిన తీరు వార్తల్లోకివచ్చింది. సందీప్‌శర్మ వేసిన బంతి వికెట్లకు తాకిందని అంపైర్ ఔట్ ఇచ్చాడు. కానీ వికెట్‌కీపర్‌సంజూశాంసన్ స్టంప్స్‌కి చాలా దగ్గరగా ఉండటంతో గ్లౌజ్‌లు తాకే బెయిల్స్‌కింద పడ్డాయని రోహిత్‌ఫ్యాన్స్ ఆరోపించారు. అందుకు ప్రతిగా ఐపిఎల్ వివరణ ఇచ్చింది. సందీప్ వేసిన బంతి తగలడంతోనే బెయిల్స్ కిందపడినట్లు స్పష్టంగా ఉన్న విడియోను ఐపిఎల్‌షేర్‌చేసింది. మళ్లీ ముంబయి, బెంగళూరు మ్యాచ్‌లోను ఇదే తరహా ఘటన జరిగింది. 200పరుగుల ఛేదనలో రెండో ఇన్నింగ్స్‌లో హసరంగ వేసిన ఆరో ఓవర్‌లో రోహిత్‌క్రీజ్ వదిలి ముందుకొచ్చి ఆడేందుకు ట్రైచేసాడు. బంతి బ్యాట్‌కు తగలకుండా బ్యాటర్‌ప్యాడ్‌కు తగిలింది. హసరంగా అప్పీల్‌చేయగా అంపైర్‌నాటౌట్‌గా ప్రకటించాడు. బైలర్ రివ్యూకు ఆసక్తిచూపించలేదు. కానీ ఆర్సీబీ కెప్టెన్ ఫాప్ డుప్లెసిస్‌మాత్రం రివ్యూ తీసుకున్నాడు. అల్ట్రాఎడ్జ్‌లో బంతి రోహిత్ బ్యాట్‌కు తగలకుండా నేరుగా ప్యాడ్‌కే తగిలినట్లు తేలింది. బాల్‌ట్రాకింగ్‌చేయగా బంతి వికెట్లను తాకినట్లు తేలడంతో థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించాడు. రోహిత్ క్రీజునుంచి వచ్చిన దూరం చెక్‌చేయకుండా బంతి వికెట్లకు తాకిందని గుడ్డిగా ఔట్ ఇచ్చారని రోహిత్‌ఫ్యాన్స్ మండిపడ్డారు. ఐసిసి నిబంధనలమేరకు స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ముందుకువస్తే ఎల్బీడబ్ల్యు ఛాన్స్‌లేదు. బెంగలూరు మ్యాచ్‌లో రోహిత్ స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ఎక్కువదూరం వచ్చాడని, అక్కడే బంతి ప్యాడ్‌ను తాకిందని ఫ్యాన్స్ పేర్కొన్నారు. డిఆర్‌ఎస్‌లో దూరం చెక్‌చేయకుండా థర్డ్ అంపైర్ ఎలా డిసైడ్‌చేస్తాడని ఫ్యాన్స్ మండిపడ్డారు. రోహిత్ పరంగా అంపైర్లు తొందరపడ్డారని, అది ఔట్‌కాదని మహ్మద్‌కైఫ్, మునాఫ్ పటేల్‌వంటి మాజీలు కూడా పేర్కొన్నారు.



## ఆస్కార్ విజేతలతో ధోనీ


**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌రేసులో పోటాపోటీగా ఆడుతు ఫైనల్ కప్పుకొట్టే లక్ష్యంతో ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుకెప్టెన్ బుధవారం ఆస్కార్ విజేతలను కలుసుకున్నారు. డాక్యుమెంటరీ విభాగంలో ఎలిఫెంట్ విష్పరర్స్ చిత్రంలో కనిపించిన బొమన్, బెల్లీలతోపాటు దర్శకురాలు కార్తికి గోన్సాల్వెస్‌ను దోనీ ప్రత్యేకించి కలుసుకుని ఆస్కార్ పురస్కారం లభించడం పట్ల వారిని అభినందించారు. ఈ సందర్భంగా ధోనీ జెర్సీనెంబరు ఏడుతోను, వారి ప్రత్యేక పేర్లను ముద్రించి ఉన్న జెర్సీలను వారికి బహూకరించారు. చెన్నై సూపర్‌కింగ్స్‌యాజమాన్య ప్రతినిధులు ధోనీని వీరికి పరిచయం చేసారు. విశిష్టసేవలకు పురస్కారం లభించిందని ఈసందర్భంగా ధోనీ వారిని అభినందించారు. అత్యంత అరుదైన వ్యక్తులను కలుసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. వారితో ధోనీ దిగిన ఫోటోలను సిఎస్కే తన అధికారిక ట్విట్టర్‌లో షేర్‌చేసింది.

## ఐసిసి కొత్తమోడల్‌తో బిసిసిఐకి కాసుల పంట!

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) కొత్త మోడల్ ప్రకారం బిసిసిఐకి కాసుల వర్షం కురుస్తోంది. ఐసిసి సైకిల్‌లో ఏకంగా సాలీనా 230 మిలియన్ డారల్లు అంటే మన లెక్కల్లో సుమారు 19వేల కోట్ల ఆదాయం రానున్నది. ఐసిసిలో మిగతా భాగస్వాములతోపోలిస్తే చాలా ఎక్కువ. ఐసిసికి వచ్చే 60 కోట్ల డాలర్ల ఆదాయంలో 38.5 శాతం బిసిసిఐకి దక్కుతుంది. వచ్చే ఐసిసి సైకిల్‌లో బిసిసిఐ ఏటా 230 మిలియన్ డాలర్లు అందుకుంటుంది. ఐసిసిలో బిగ్‌త్రీగా చెప్పే మూడు క్రికెట్‌బోర్డుల్లో బిసిసిఐ ఒకటి. మిగిలిన రెండు ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు, క్రికెట్ ఆస్ట్రేలియాలున్నాయి. ఇవిరెండూ అంత లాభసాటి ఆదాయాలతో లేవు. ఇసిబి ఏటా 41.33 మిలియన్ డాలర్లు, క్రికెట్ ఆస్ట్రేలియా ఏటా 37.53 మిలియన్ డాలర్లుసంపాదిస్తున్నాయి. ఐసిసి కేవలం మీడియా హక్కులరూపంలోనే నాలుగేళ్లలో 3.2 బిలియన్ డాలర్లు సంపాదిస్తోంది. వీటిలో అత్యధికంగా భారత మార్కెట్లనుంచే వస్తుంది. నాలుగేళ్ల ఐసిసి సైకిల్‌కు డిస్నీ స్టార్ ఏకంగా మూడు బిలియన్ డాలర్లు చెల్లించింది. ఈమూడుబోర్డుల తర్వాత పాకిస్థాన్ క్రికెట్‌బోర్డుకు ఏటా 30 మిలియన్ డాలర్లు అందుతాయి. బిసిసిఐకి మొత్తంగా ఈనాలుగేళ్లలో 924 మిలియన్ డాలర్లు ఆందుతాయి. ఐసిసి సంపాదన మరింతపెరిగితే బిసిసిఐ సంపాదన సులువుగానే బిలియన్ డాలర్ల మార్కు దాటేస్తుంది. ఇంగ్లండ్‌బోర్డుతోపోలిస్తే బిసిసిఐ ఆర్జన 82శాతం ఎక్కువ. ఇసిబి నాలుగేళ్లలో 165 మిలియన్ డాలర్లే సంపాదిస్తుంది. అయితే కొత్త పంపిణీ నమూనాపై మిగిలిన బోర్డులు ఫీడ్‌బ్యాక్ ఇవ్వాల్సి ఉంది. ఆ తర్వాతనే కొత్తమోడల్ అమలుకువస్తుంది.

## సుప్రీంకు అదానీ-హిండెన్‌బర్గ్‌పై నిపుణుల కమిటీ నివేదిక

**వాషింగ్టన్, మే 10:** అదానీ గ్రూప్‌పై అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ సంస్థ చేసిన సంచలన ఆరోపణలపై సుప్రీంకోర్టుకు నిపుణుల కమిటీ తన నివేదికను సమర్పించింది. అదానీగ్రూప్ మారిషస్ కేంద్రంగా కంపెనీలను ఏర్పాటు చేసి, వాటికి నిధులు మళ్లింపు చేసిందని, మారిషస్ నుంచి తన షేర్లను కొనిపిస్తూ కృత్రిమంగా వాటి ధరలు పెంచుకుంటూ పోయిందని, ఖాతాల్లో అవకతవకలకు పాల్పడిందని, రిలేటెడ్ పార్టీ లావాదేవీలను దాచి పెట్టిందంటూ హిండెన్‌బర్గ్ ఎన్నో సంచలన ఆరోపణలు చేసింది. అంతేకాకుండా తన ఆరోపణలకు మద్దతుగా ఓ నివేదికను విడుదలచేసింది. దీంతో అదానీ గ్రూపు షేర్లు యేడాది గరిష్టాల నుంచి 70శాతం వరకు పడిపోయి, తర్వాత కొంత కోలుకున్నాయి. హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు, అదానీ షేర్ల పతనం నేపథ్యంలో కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో హిండెన్‌బర్గ్ ఆరోపణలపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు సెబీని ఆదేశించింది. ఇందుకు రెండు నెలల గడువు ఇచ్చింది.




అలాగే సమాంతరంగా నిపుణులతో మరో కమిటీని నియమిస్తూ మార్చి 2న ఆదేశాలు జారీచేసింది. ఈ ఆరోపణల్లోని నిజా నిజాలపై నివేదిక సమర్పించాలని కోరింది. సెక్యూరిటీస్ చట్టం ఉల్లంఘనలు జరిగాయా, అదానీ గ్రూప్ విషయంలో నియంత్రణ సంస్థ వైఫల్యం ఉందా? ఇన్వెస్టర్లలో అవగాహన పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించాలని ఆదేశించింది. దీంతో నిపుణుల కమిటీ తన నివేదికను సీల్డ్ కవర్‌లో ఈ నెల 8న సుప్రీంకోర్టుకు సమర్పించింది. చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ నెల 12న ఇది విచారణకు రానుంది. మరోవైపు అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ సంస్థ చేసిన ఆరోపణల్లో వాస్తవాలను తేల్చేందుకు తమకు మరో ఆరు నెలల సమయం ఇవ్వాలంటూ సెబి సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై సుప్రీం కోర్టు విచారించాల్సి ఉంది.

## వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. రోజంతా లాభనష్టాల మధ్య ఒడుదుడుకులకు గురైనప్పటికీ, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి మళ్లాయి. ఓ వైపు ఆకర్షణీ య త్రైమాసిక ఫలితాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కలిసొచ్చినా, మరోవైపు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకా లు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో చివరికి సెన్సెక్స్ 179 పాయింట్లు పుంజుకొని 61,940.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 45.80 పాయింట్లు పెరిగి 18,311.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 8.199 రూపాయలుగా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మే 10:** బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ వారం ప్రారంభం నుండి పెరుగుతున్న బంగారం ధరల దూకుడు తగ్గడం లేదు. బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.250, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.280 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,100, 10 గ్రాముల 24 క్యారెట్లు



రూ.62,280 వద్ద కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950 వద్ద, 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.57వేలు, 24క్యారెట్లు రూ.62,180 వద్ద ట్రేడవుతోంది. విశాఖపట్నం, విజయవాడ, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130గా ఉంది. కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,420, 24 క్యారెట్లు రూ.62,640 వద్ద కొనసాగుతోంది.

## గో ఫస్ట్ దివాలా పిటిషన్‌కు ఎన్‌సిఎల్‌టి ఆమోదం

**ముంబై, మే 10:** ప్రముఖ విమానయాన సంస్థ గోఫస్ట్ దాఖలు చేసిన స్వచ్ఛంద దివాలా పరిష్కార ప్రక్రియ కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ స్వీకరించింది. జస్టిస్ రామలింగం సుధాకర్, జస్టిస్ ఎల్ఎన్ గుప్తా నేతృత్వంలోని బెంచ్ ఈ మేరకు బుధవారం కీలక ఆదేశాలు వెలువరించింది. దివాలా పరిష్కారకర్తగా అభిలాష్ లాల్‌కు కంపెనీ నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. వాడియా గ్రూప్‌నకు చెందిన గోఫస్ట్ స్వచ్ఛంద దివాలా పిటిషన్‌పై విచారణ జరిపిన ఎన్‌సిఎల్‌టి, మే 4న ఆదేశాలు రిజర్వ్ చేసింది. త్వరితగతిన విచారణ జరపాలన్న విజ్ఞప్తి మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. గోఫస్ట్ చేయాల్సిన చెల్లింపులపై మారటోరియం విధించింది. అలాగే డైరెక్టర్ల బోర్డును సస్పెండ్ చేసింది. దివాలా పరిష్కార ప్రక్రియలో ఐఆర్‌పికి సాయమందించాలని సూచించింది. పరిష్కార ప్రక్రియ సమయంలో ఏ ఒక్క ఉద్యోగినీ తొలగించకూడదని ఆదేశించింది.




ఎన్‌సిఎల్‌టి తీర్పును గోఫస్ట్ సిఇఒ కౌశిక్ కోనా స్వాగతించారు. ఈ ఆదేశాలను ఓ మైలురాయిగా చెప్పారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీ సంస్థ సకాలంలో ఇంజిన్లు సరఫరా చేయకపోవడం వల్ల తమ విమానాలు నిలిచిపోయాయని, తద్వారా ఆర్థికంగా నష్టం తలెత్తిందని గోఫస్ట్ వెల్లడించిన విషయం విదితమే.

## టైర్ల తయారీ కంపెనీలకు భారీ లాభాలు!

**ముంబై, మే 10:** ప్రస్తుత యేడాది జనవరి -మార్చి త్రైమాసికంలో దేశీయ టైర్ల తయారీ సంస్థలు మెరుగైన లాభాలను సాధించాయి. తక్కువ రబ్బరు ఖర్చులు, భారత వాహన మార్కెట్లో అమ్మకాలు ఊపందుకోవడం వంటి అంశాలు కలిసొచ్చాయని కంపెనీలు తెలిపాయి. అంతేకాకుండా కంపెనీ మార్జిన్‌లను పెంచుకునేందుకు ఉత్పత్తుల ధరలు పెంచడం కూడా గణనీయమైన లాభాల వృద్ధికి కారణమని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. సమీక్షించిన మార్చి త్రైమాసికంలో అపోలో టైర్స్ లాభాలు 4 రెట్లు వృద్ధితో రూ.113 కోట్ల నుంచి రూ.427 కోట్లకు పెరిగాయి. 2023 మొదటి మూడు నెలల్లో ఎంఆర్ఎఫ్, సియట్ వంటి



ఇతర దేశీయ టైర్ కంపెనీలకు కూడా లాభాలు తెచ్చి పెట్టాయి. సియట్ టైర్స్ లాభాలు ఐదు రెట్లు పుంజుకోగా, ఎంఆర్ఎఫ్ లాభం రెండింతలు పెరిగింది. గతేదాది మార్చి త్రైమాసికంతో పోలిస్తే టైర్ల తయారీలో వినియోగించే ముడి పదార్థాల ధరలు దాదాపు 11.2 శాతంతగ్గడంతో ఆదాయం 12శాతం పెరిగి రూ.6,247 కోట్లకుచేరుకుందని అపోలో టైర్స్ వెల్లడించింది. ఇటీవల కాలంలో కంపెనీ ఖర్చులు 5.6శాతం పెరిగాయి. ఇక అపోలో టైర్స్ ఒక్కో షేర్‌కు రూ.4 తుది డివిడెండ్‌ను ఇచ్చేందుకు కంపెనీ బోర్డు సిఫార్సు చేసింది.

## ఐపిఒకు జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా

**ముంబై, మే 10:** గతకొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లలో ఐపిఒలు అడపదడప కనిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ కంపెనీ కూడా తన ఐపిఒను మార్కెట్లో ఫ్లోట్ చేయాలని చూస్తోంది. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్‌కు చెందిన జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ ప్రారంభించడానికి కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. ఈ కంపెనీ పోర్టుల వ్యాపారంలో కొనసాగుతోంది. సజ్జల్ జిందాల్ నేతృత్వంలోని ఈ కంపెనీ ఐపిఒ ద్వారా 2,800 కోట్ల రూపాయలనుసమీకరించాలని నిర్ణయించింది. ఒక్కో షేరును రూ.2 ముఖ విలువతో ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థాపిత కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ, హ్యాండిల్ చేయబడిన




కార్గో వాల్యూమ్‌లలో వృద్ధిపరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పోర్ట్ సంబంధిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల్లో ఒకటిగా ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యంపరంగా దేశంలో రెండవ అతిపెద్ద వాణిజ్య పోర్ట్ ఆపరేటర్‌గా కంపెనీ కొనసాగుతోంది.

## చిప్ వ్యాపారంపై వేదాంత ఫోకస్..

**ముంబై, మే 10:** వేదాంత లిమిటెడ్ తన సెమీకండక్టర్ వ్యాపారానికి సలహాదారుగా టెర్రీ డాలీని నియమించినట్లు ప్రకటించింది. దేశంలో అత్యాధునిక సెమీకండక్టర్ ఫ్యాబ్ యూనిట్, సెమీకండక్టర్ అసెంబ్లింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి వ్యూహాత్మక సలహాలు, ఇన్‌పుట్‌లను అందించేందుకు ఈ నియామకం దోహదపడనుంది. టెర్రీ డాలీ నియామకంపై




వేదాంత-ఫాక్స్‌కాన్ సెమీకండక్టర్స్ లిమిటెడ్ సిఇఒ డేవిడ్ రీడ్ సంతోషం వ్యక్తం చేశారు. శాంసంగ్‌తో అధునాతన సాంకేతికతపై వ్యూహాత్మక కూటమిని స్థాపించడంతో, ఐబిఎం మైక్రోఎలక్ట్రానిక్స్ వ్యాపారాన్ని కొనుగోలు చేయడంలో టెర్రీ కీలక పాత్ర పోషించారు. డాలీ ఐబిఎంలో 26 సంవత్సరాల పాటు పనిచేశారు. ఈ క్రమంలో కంపెనీలో అనేక హోదాల్లో సేవలు అందించారు. ఐబిఎం కంపెనీలో చేరడానికి ముందు టెర్రీ అమెరికా ఆర్మీలో అధికారిగా ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించారు. ఆయన వెస్ట్ పాయింట్‌లోని యుఎస్ మిలిటరీ అకాడమీ నుంచి ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీతో గ్రాడ్యుయేట్, ఫ్లెచర్ స్కూల్ ఆఫ్ లా అండ్ డిప్లొమసీ, టఫ్ట్స్ విశ్వవిద్యాలయం నుంచి అంతర్జాతీయ సంబంధాలలో మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేశారు. సెమీ కండక్టర్ పరిశ్రమ నుంచి నాయకులను ఆకర్షించడానికి వేదాంత ప్రపంచ వ్యాప్తంగా దూకుడుగా టాలెంట్ అక్విజిషన్ డ్రైవ్ నిర్వహిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.